
శ్రీః

కల్యాణానంద భారతీ గ్రంథమాల

వేదాన్తమీమాంసాశాస్త్రహృదయము


శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ విద్యాశంకర పదపూ ౨౨ వేశ ప్రతారి:
జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ మాంతాచార్య
మహాస్వాములవారిచే రచింపఁబడినది.



శృంగేరి శ్రీ విరూపాక్ష ప్రతిష్ఠిత సహాయ కార్యదర్శి
కొల్లిపాటి సుబ్బారావుచే ప్రకటింపఁబడినది.
శ్రీసదనము: గుంటూరు

ప్రమాధి సం॥ మాఘ బ ౧౮లు
1940.

వెల్కం ప్రెస్, గుంటూరు.



శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ విద్యాశంకర పదమూలనివేశ ప్రకాశిత

జగద్గురు

శ్రీ [illegible]ానంద భారతీ [illegible] మహాస్వాముల వారు

-రముగఁ దెలియుటకై మీమాంసాన్యాయ సమ్మతముగను, శ్రుతి ప్రమాణ పురస్సరముగను, బ్రహ్మ సూత్రములలోఁ బ్రతిపాదింపబడిన బ్రహ్మము కేవలము ఉపనిషత్తులలోఁ జెప్పబడిన, విజ్ఞానఘనము. సచ్చిదానందస్వరూపము, నిర్వికారము, నిర్గుణమునగు బ్రహ్మయనియు, న్యాయవైశేషికాదులచేఁబ్రతిపాదించబడినజడముగాని, యిటీవలిరామానుజ మధ్వ శ్రీ కంఠాదులచేఁ జెప్పబడిన విష్ణువుకాని, శివుడుగాని కాదనియు, స్పష్టముగ నిరూపించుచు నిజమైన శ్రీవేదవ్యాస హృదయమునుబయల్పరచుచు "వేదాన్తమీమాంసాశాస్త్ర హృదయము"ను నీగ్రంథము రచింపఁబడి శ్రీకళ్యాణానంద భారతీగ్రంథమాలలో 55వ సంఖ్యముగ బ్రకటింపఁబడుచున్నది. ఈ గ్రంథముపలువురు జిజ్ఞాసువులు చదివి వేదాన్తవిజ్ఞాన సునిశ్చితార్థులగుదురని నమ్ముచున్నాను.

ఈ యుద్గ్రంథము నీమహాశివరాత్రి పర్వదినమున శ్రీగురు ప్రసాదముగ వేదాన్త శాస్త్ర విచారణాభిలాషుల కందఁజేయఁగల్గుట భాగ్యవిశేషము. ఈగ్రంథము నతిశ్రద్ధతో చక్కగా ముద్రించిన గుంటూరు "వెల్కం ముద్రాశాలవారికి" నా యభివందనములు.

ఇట్లు,

ప్రమాధి సం॥ మాఘ బ ౧౪
గురువాసరమ్
గుంటూరు.

జగద్గురు శ్రీకళ్యాణానంద భారతీ
స్వామిపాద పద్మారాధకుఁడు
కొత్తపాటి వేంకటసుబ్బారావు

శ్రీ

వేదాన్తమీమాంసాశాస్త్ర హృదయము

విషయసూచిక

విషయము

1 గ్రంథనామము
2 గ్రంథకర్త
3 గ్రంథకారాశయము
4 మూలగ్రంథము
5 రచనావిధానము
6 గ్రంథశైలి
7 ప్రథమాధ్యాయము
8 ప్రథమపాదము
9 చతుస్సూత్రి
10 జిజ్ఞాసాధికరణము
11 జన్మాద్యధి॥
12 భృగువల్లి యందలి విషయము
13 శాస్త్రయోనిత్వాధికరణము
14 సమన్వయాధి॥
15 ధర్మమీమాంసాశాస్త్రము
16 వేదాన్తవాక్యసమన్వయము
17 ఛాన్దోగ్యోపనిషత్తు
18 శ్వేతకేతూద్దాలక సంవాదము
19 ఈక్షత్యధికరణము
20 ఆనన్దమయాధి॥
21 ఉత్తరగ్రంథప్రవృత్తి

22	అంతరధికరణము	44
23	ఆకాశా॥	47
24	ప్రాణా॥	49
25	జ్యోతిర॥	50
26	ఇంద్రప్రతర్దన॥	52
27	గమనింపవలసినవిషయము	55
28	ద్వితీయపాదము	56
29	సర్వత్రప్రసిద్ధ్యాధికరణము	57
30	అత్త్రా॥	60
31	గుహా॥	61
32	అంతరా॥	62
33	అంతర్యామ్య॥	63
34	నిర్దేశింపవలయు విషయము	65
35	అదృశ్యత్వాధికరణము	66
36	వైశ్వానరా॥	68
37	తృతీయపాదం	71
38	ద్యుభ్వాద్యధికరణము	72
39	భూమా॥	73
40	అక్షరా॥	74
41	ఈక్షతికర్మ॥	75
42	దహరా॥	76
43	అనుకృత్య॥	77
44	ప్రమితా॥	78
45	దేవతా॥	79
46	అపశూద్రా॥	81
47	కంపనా॥	82
48	జ్యోతిర॥	[illegible]
49	ఆకాశా॥	83

50	సుషుప్త్యుత్క్రాన్త్యధికరణము	84
51	చతుర్థపాదం	,,
52	ఆనుమానికాధికరణము	85
53	చమసా॥	86
54	సంఖ్యోపసంగ్రహా	88
55	కారణత్వా॥	90
56	జగద్వాచిత్వా॥	91
57	వాక్యాన్వయా॥	92
58	ప్రకృత్య॥	93
59	సర్వవ్యాఖ్యానా॥	95
60	సింహావలోకనం	96
61	వ్యాఖ్యాన విశేషములు	101
62	శారీరకమీమాంసాభాష్యం	103
63	రామానుజవ్యాఖ్యానం	104
64	బ్రహ్మ శబ్దార్థం	116
65	మధ్వసూత్రార్థం	123
66	శ్రీకంఠభాష్యం	127
67	వ్యాఖ్యానాన్తరములు	133

ఓం

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగన సదృశం తత్త్వ మస్యాది లక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుంతం నమామి

శుద్ధస్ఫటిక సంకాశం సచ్చిదానన్ద విగ్రహమ్
దాతారం సర్వకామానాం కామేశ్వర ముపాస్మహే

కామేశ్వరీం పరామీడే కాదిహాది స్వరూపిణీమ్
మాతృకావర్ణలిప్తాఙ్గీం మహా శ్రీచక్రమధ్యగామ్

శ్రీ

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయ
కర్తృభ్యో వంశఋషిభ్యో నమో గురుభ్యః
వ్యాసం వసిష్ఠ నప్తారం శక్తేః పౌత్ర మకల్మషం
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్

వేదాన్త మీమాంసా శాస్త్ర హృదయము

వేదాన్తమీమాంసాశాస్త్రము ప్రకృతపుఁ గలియుగముయొక్క ప్రారంభమునుండియు నీభారతవర్షమున వైదికధర్మానుయాయులగు ద్విజశ్రేష్ఠులచే నపౌరుషేయమగు శ్రుతివలెఁ బరమప్రమాణముగ శిరసావహింపఁబడుచున్న గ్రంథరాజము. ఈగ్రంథరాజముయొక్క ప్రామాణ్య మప్రతిహతముగ విద్వాంసు లెల్లరచే నంగీకరింపఁబడుట వలన నాబాలగోపాల మీగ్రంథరాజమును బరమప్రమాణముగఁ దలంచుచునేయున్నారు. దానంజేసి యీగ్రంథరాజముయొక్క ప్రామాణ్యాతిశయము ప్రత్యేకముగ వివరింపఁ బనిలేదు. ఐహికాముష్మిక నిశ్రేయసఫలముల నభిలషించు ప్రతిమానవునకు స్వాభీష్టసిద్ధికై యీ గ్రంథ రాజాభ్యాసముకంటె వేఱొండు కర్తవ్యాంశము తెలియరాదు. కావున జిజ్ఞాసువుల ప్రయోజనమునకై యీగ్రంథరాజమునందలి విషయ విశేషముల నొకింత దిఙ్మాత్రముగఁ బ్రదర్శించుచున్నాము.

గ్రంథనామము

వేదాన్తమీమాంసాశాస్త్రమన వేదాన్తములయొక్క విచారణను శాసించునది యనియర్థము. వేదాన్తములనఁ బరమేశ్వరముఖము నుండి పురుషనిశ్వాసమ ట్లప్రయత్నముగ వెలువడిన ఋగ్యజుస్సామాథర్వణములనెడి వేదములయొక్క తుదిభాగములు. అవ్వాని యర్థము

గ్రహించుటకై చేయవలయు విచారణవిధానమును శాసించునది కావున నిద్దాని కీపేరు గలిగెను. అనఁగా వేదాన్తముల యర్థమును భ్రమాదము లేకుండ గ్రహించుటకై యవ్వాని నెట్లు పదవాక్యప్రమాణములచే ననఁగా వ్యాకరణ మీమాంసా న్యాయములచే సమంజసముగ విచారింప వలయునో యావిధాన మిందుఁ బ్రదర్శింపఁబడియున్నది.

గ్రంథకర్త

శ్రీకృష్ణ ద్వైపాయనభగవాను లనిప్రసిద్ధిఁగాంచుచున్న భారతీ సంప్రదాయసార్వభౌము లీశాస్త్రప్రణేత. ఈమహనీయు లీభారతవర్షమున "వేదవ్యాసు"లు "బాదరాయణమహర్షి" యున్నగు నామములచేఁ గూడ వ్యవహరింపఁబడుట సుప్రసిద్ధమే. ఈమహనీయులు భారతవ ర్షము నలంకరించినకాలము కలిద్వాపరసంధియని సామాన్యముగ "అపాంతరతమా నామ వేదాచార్యః పురాణఋషి ర్విష్ణునియోగాత్క-లిద్వాపరయోస్సంధౌ కృష్ణద్వైపాయన స్సంబభూ వేతి స్మరంతి"యని శ్రీవిద్యాశంకర భగవత్పాదులు తమ శారీరకమీమాంసాశాస్త్రమున యావదధికారాధికరణభాష్యమున స్మరించియున్నారు. కావున నీగ్రంథ రాజము కలిద్వాపరసంధియందు శ్రీకృష్ణద్వైపాయన మహర్షులచే నుప దేశింపఁబడినట్లు విదితమే. దానంజేసి గ్రంథరాజము నేఁటికి నైదువేల సంవత్సరములకుఁబూర్వమే యుపదేశింపఁబడి పుష్కలయశమును బడసి యుండెనని చెప్పుట కెంతమాత్రము సందియములేదు.

గ్రంథకారాశయము

శ్రీకృష్ణద్వైపాయన భగవాను లీగ్రంథరాజమును బ్రదర్శిం చుటయందలి గొప్పయాశయ మేమనఁగా నాకాలమందుఁ బ్రబలి యున్న వేదవిరుద్ధ దర్శనములచే వేదాన్తములకుఁ బ్రసరింపఁజేయఁబడిన యపార్థములఁ దొలఁగించి సమ్యగర్థము నుపదేశించి జిజ్ఞాసువులను వేదాన్తవిజ్ఞాన సునిశ్చితార్థులుగను గృతకృత్యులుగను జేసి వారు పరమ

పురుషార్థమును పొందునట్లు చేయుటయే యని చెప్పవలయును. ఇట్టి యభిప్రాయముతో నీగ్రంథరాజ ముపదేశింపబడుట వలన నియ్యది యొక స్వతంత్ర గ్రంథముగాక వేదాన్తార్థనిర్ణాయకగ్రంథముగ నలరారుచున్నది.

మూలగ్రంథము

ఈగ్రంథరాజ మొకస్వతంత్ర గ్రంథముగాక వేదాంతముల యర్థనిర్ణయమునకై వెలువడి యుండుటచే నీగ్రంథమున కాధారభూతమగు వేదాన్తము లెవ్వియను విషయమొకింత గమనింపవలయును. వేదశాఖా బాహుళ్యముచే వేదాన్తబాహుళ్యము సుప్రసిద్ధము. వేదాన్తబాహుళ్యముచే నర్థనిర్ణయము దుష్కరము. కావున నయ్యది జిజ్ఞాసువులకు సుకరముగ నలవడునట్లు ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తిత్తిరి, ఐతరేయ, ఛాందోగ్య, కౌషీతకి, శ్వేతాశ్వతర, బృహదారణ్యకములను పండ్రెం డుపనిషత్తులు శ్రీకృష్ణద్వైపాయనులు మున్నగు బ్రహ్మవాదులచేఁ బ్రధానములుగ నిర్దేశింపఁబడి యీవేదాన్తమీమాంసాశాస్త్ర ముపదేశింపఁబడినది. అందు మఱలఁ దైత్తిరీయ బృహదారణ్యకములు, కఠ, ప్రశ్న, ముండక, ఛాందోగ్యములును బ్రధానములుగ గ్రహింపఁబడుచున్నవి. ఈ యాఱింటిలోఁగూడ దైత్తిరీయ బృహదారణ్యకములు రెండును నిర్ణాయక గ్రంథములుగను మిగిలిన నాల్గును నిర్ణేయగ్రంథములుగను గ్రహింపఁబడుచున్నవి. నిర్ణేయ గ్రంథములలో నానావిషయాస్పద మగుటంజేసి ఛాందోగ్య మగ్రగణ్యము. దానంజేసి యీవేదాన్తమీమాంసాశాస్త్రము ఛాందోగ్యమునందలి విషయములను వారించి వేదాన్తవిజ్ఞానమును సునిశ్చితార్థముగఁజేయఁ బ్రసరింపఁ జేయఁబడినట్లు సుస్పష్టముగఁ దెలియవచ్చెడిని. కావున వేదాన్తమీమాంసాశాస్త్రము నభ్యసింపఁ దలఁచినవారీయాఱింటిని దప్పక నభ్యసింపవలయును.

రచనావిధానము

ఈవేదాన్తమీమాంసాశాస్త్రము "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" యను సూత్రము మొదలుగాఁగల్గి "అనావృత్తిః శబ్దాదనావృత్తి శ్శబ్దా" త్తను సూత్రమంతముగాఁగల్గిన యైదువందల యేబదియాఱు (556) సూత్రములతో నొప్పుచున్నది. ఈసూత్రములు మఱల నూటతొంబదిరెం డధికరణములుగ విభజింపఁబడియున్నవి. అధికరణ మనఁగా విషయము, సంశయము, పూర్వపక్షము, ఉత్తరము, సంగతి యనునైదవయవములతోఁగూడిన మీమాంసాన్యాయవిశేషము. సందిగ్ధ వాక్యార్థనిర్ణయవిషయమున నీన్యాయము ననుసరించి పదవాక్యప్రమాణములచే నర్థనిర్ణయము చేయుట బ్రహ్మవాదులయందు నాచారమైయున్నది. అట్టి శిష్టాచారము ననుసరించిన న్యాయవిశేషములతో నొప్పునధికరణములు ప్రధానములుగాఁగల్గి యీశాస్త్రము రచియింపఁబడియె. అధికరణమునకు సూత్రసంఖ్యానియమము లేదు. ఒకచో నొకసూత్రమే యొక యధికరణముగాఁ బరగుచుండును. అధికరణావయవప్రదర్శనమునకు నవసరములఁబట్టి సూత్రసంఖ్య పరగుచుండును. అధికరణమునందు నొకసూత్రముకంటె నధికముగ సూత్రములున్నచో నందొకటి యధికారసూత్రమనియుఁ దదితరములు గుణసూత్రములనియుఁ జెప్పఁబడును. అధికారసూత్రము తరచు నధికరణ ప్రారంభముననే యుండును. ఒకప్పుడు వేఱొకచో నుండుటగూడ గలదు. అధికరణములచే వేదాన్తములందలి సంశయగ్రస్త ప్రకరణములే విమర్శింపఁబడుచుండును. నిస్సందేహవిషయములం దధికరణముల ప్రసక్తి యుండదు. దానంజేసి వేదాన్తములందు ముఖ్యమగు సందిగ్ధవిషయములుగ నూటతొంబదిరెండు విశేషములు పరగుచున్నవని తెల్లమగుచున్నది. ఈనూటతొంబదిరెం డధికరణములును విషయభేదముచే నాలుగధ్యాయములుగ విభజింపఁబడియున్నవి. అందు మొదటియధ్యాయము "ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతా" యను సూత్రముతో ముగియుచు సమన్వయ లక్షణ మనుపేర నొప్పుచున్నది. రెండవ యధ్యాయము

"స్మృత్యనవకాశ దోషప్రసంగ ఇతిచే న్నా న్య స్మృత్యా నవకాశ దోషప్రసంగా" త్తను సూత్రముతోఁ బ్రారంభమయి "వైశేష్యాత్తు తద్వాద స్త ద్వాద" యను సూత్రముతో ముగియుచు నవిరోధ లక్షణ మనుపేర నొప్పుచున్నది. మూఁడవ యధ్యాయము " తదంతర ప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్న నిరూపణాభ్యా మ్మ"ను సూత్రముతోఁ బ్రారంభమయి "ఏవం ముక్తి ఫలానియమ స్తదవస్థా వధృతే స్తదవస్థా వధృతే" యను సూత్రముతో ముగియుచు 'సాధన లక్షణ' మనుపేరఁ బరఁగుచున్నది. నాలవయధ్యాయము "ఆవృత్తి రసకృ దుపదేశా త్తి"ను సూత్రముతోఁ బ్రారంభమయి 'ఫల' లక్షణ మను పేరిటఁ బ్రసిద్ధి గన్నది. మొదటి యధ్యాయమున నలువది యధి కరణములు. రెండవ యధ్యాయమున నలువదియే డధికరణములు. మూఁడవయధ్యాయమున నఱువదియే డధికరణములు. నాలుగవయధ్యా యమున ముప్పదియెనిమి దధికరణములు. మొత్తము నూటతొంబదిరెం డధికరణములు. అధ్యాయములన్నియు నవాంతర భేదములచే నాలుగేసి పాదములుగ మఱల విభజింపబఁడి యున్నవి. అట్టి యవాంతర భేద ములు నందలి యధికరణ సంఖ్యావిశేషములును బ్రకరణ సందర్భమున వివరింపఁబడును.

గ్రంథశైలి

వేదార్థోప బృంహకములగు శిక్షాది గ్రంథములు సూత్రశైలిని రచియించుట శిష్టాచారసరణి. వేదాన్త మీమాంసాశాస్త్రము గూడ వేదార్థోపబృంహక మగుటంజేసి సూత్రశైలితో స్మరింపఁబడియె. సూత్రశైలితో రచించుటచే నర్థ బాహుళ్యముతోఁ గూడిన గ్రంథము సంగ్రహరూపము నొందియుండుటచే ధారణకు సౌకర్యమును గలుగఁజేయుట ముఖ్య ప్రయోజనముగాఁ దలంపఁబడుచున్నను నిం దొక విశేషప్రయోజనము గలదు. అర్థవిశేషమునకు సూత్రము బీజ మువంటి దగుటంజేసి తదర్థము సంప్రదాయాభిజ్ఞునివలననే శ్రుతివాక్

“క్షణా త్క్షణప్రాప్తి” న్యాయమున గ్రహింపవలయునను మర్యాద ననుసరించుటకై యీ సూత్రశైలి శిష్టులచే ననుసరింపఁబడుచున్నది. సూత్రలక్షణము ‘అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్, అస్తోభ మనవద్యంచ సూత్రం సూత్రవిదో విదుః’ అను నభియుక్తోక్తి వలన దెలియవచ్చుచున్నది. సాంఖ్యాది తంత్రములుగూడ సూత్రశైలి తోడనే యొప్పుచున్నను నయ్యవి యొకానొకప్పుడు భాషాపరిజ్ఞానము గలవారలచే గ్రహియింపఁబడుటకుఁ దగునవకాశముతో నొప్పుచున్నవి. అవ్వాని యర్థమును గ్రహించుటకు సంప్రదాయమునే యాశ్రయింప వలయునను నిర్బంధ మెచ్చట నంతగాఁ గానరాదు. ఏలయనఁగా నయ్యవి పురుషమతి కల్పనాకౌశలముతోఁగూడిన విశేషములను బ్రకాశింపఁజేయుటచే నట్టి గ్రంథములయొక్క భాషాపరిజ్ఞానముచే నవ్వాని యర్థము గ్రహించుట యొకవిశేషముగాఁ దోఁపదు. కాని యీ వేదాన్తమీమాంసాశాస్త్రముగాని దీనితో సమానమగు న్యాయములతో సర్వవిధముల నొప్పుచుండు జైమినిమహర్షి ప్రణీతమగు ధర్మమీమాంసాశాస్త్రమునుగాని యెట్టి విద్వాంసుఁడైనను సంప్రదాయోల్లంఘనమునేసి స్వతంత్రముగ నభ్యసించుట కించుకైనను నవకాశములేదు. ఏలయనఁగా నీరెండు శాస్త్రంబులును వేదార్థ విచారమునే ప్రధానముగాఁ గల్గియుండుటంజేసి యీయుభయశాస్త్రంబులయందలి సూత్రములు వేదములయందలి యాయాసందిగ్ధప్రకరణముల యందలి వాక్యములను లింగములచే సూచించుచుఁ దన్మూలముగ నాయాయి ప్రకరణములయందలి యర్థమును బదవాక్యప్రమాణసమ్మతముగఁ బ్రదర్శించుచున్నవి. దానంజేసి యీయుభయ శాస్త్రములయందలి సూత్రములుచితమగు వేదప్రకరణములతోఁ బొందికసేయఁబడనిచో నర్థమునకు మాఱుగా ననర్థమును గల్గించును. అట్టితరుణమునఁ గేవల సూత్రముల నర్థబోధకములనుగాఁ దలఁచుటయు నవ్వాని యర్థమును భాషాపరిజ్ఞానముచే స్వతంత్రముగా సాధింపఁబూనుటయు నవివేక విలసితము. కావున నీయుభయశాస్త్రముల యర్థావిష్కరణమునకు సంప్రదాయో

థమకర్తవ్యము. ఇది యిట్లుండ నీగ్రంథరాజముయొక్క
కడుంగడు ప్రస్తుతనీయము. నానాశాఖాపరివేష్టితంబగు వేదా
టమృతఫలమును జిజ్ఞాసువుల జిహ్వ కొకవట్టున
రకాశముగల్గించిన యీపవిత్రతమంబగు వేదాంతశాస్త్రము
ుగను నతిగంభీరముగను నుపదేశించిన యాకృష్ణద్వైపా
మాతిశయము వర్ణింప నెరికి నలవియగును? ఇట్టి మహాఫ
ము దదమృతముయొక్కయు రసమునొకింత యాస్వాదించి
ాంసాశాస్త్రమును దమమూలధనముగా సంపాదించు
ఒనింపఁజేయ నీహృదయము ప్రవర్తించుచున్నది.

ప్రథమాధ్యాయము

ర్తవిమాంసాశాస్త్రము నాలు గధ్యాయములుగ విభ
న్నదనియు నందుఁ దొలియధ్యాయమునకు సమన్వయా
పేరనియు నయ్యది నాల్గు పాదములతో నొప్పారుచున్న
ఁబడియె. ఈయధ్యాయమునందు సకలవేదాన్తములకును
తీయ స్వగత భేదరహితమును నిరవయవనిర్గుణ నిష్క్రి
ంతమును సచ్చిదానందమును నగుబ్రహ్మమునందే పరమ
యు నయ్యదియే సకలప్రాణులకును స్వస్వరూపమగు
ము నయ్యదియే యీపరిదృశ్యమానమగు జగద్వివర్తన
న మనియు నట్టిబ్రహ్మజ్ఞానముచే జిజ్ఞాసువులు బ్రహ్మ
పమగు మోక్షమును బడయుదు రనియుఁ బ్రదర్శింపఁ
చే నీయధ్యాయమున కీపేరు గల్గెను. ఇట్టి సమన్వయ
టలో వేదాన్తములందలి బ్రహ్మబోధకశ్రుతులు స్పష్టబ్ర
లనియు నస్పష్టబ్రహ్మలింగములనియు విభజింపఁబడియు
స్పష్టబ్రహ్మలింగశ్రుతులు మొదటి పాదమునందును
లింగశ్రుతులు రెండు మూఁడు పాదములందును విచా
న్నవి. నాల్గవ పాదమున సందిగ్ధములగు కొన్ని పదముల

యర్థము ప్రకరణ సందర్భమునుబట్టి నిరూపింపఁబడినది. ఇట్లీ సమన్వయాధ్యాయము నాల్గుపాదములతో నొప్పుచున్నది. అందు మొదటి పాదమునఁ బండ్రెండును రెండవ పాదమున నేడును మూఁడవ పాదమున బదుమూఁడును నాలుగవ పాదమున నెనిమిదియు నధికరణములు దెలియవచ్చెడిని.

ప్రథమ పాదము

తొలిపాదమున నధికరణములు పండ్రెండుగా విభజింపఁబడి యయ్యవి బాహ్యమునకు ముప్పదియొక్క సూత్రములుగఁ గన్పట్టుచున్నవి. వాస్తవముచే నియ్యవి ముప్పదిరెండు. ఈముప్పదియొక్క సూత్రములందును మొదటి నాల్గు సూత్రములును గేవలము ప్రతిజ్ఞాసూత్రములే యగుటంజేసి యొక్కొక్కసూత్రముచేతనే యొక్కొక్క యధికరణము సిద్ధించుచున్నది. ఈనాల్గు సూత్రములును సకలవేదాన్త సిద్ధాన్త రహస్యమును నకలంకముగను నప్రతిహతముగను సింహగర్జనముతోఁ బ్రతిజ్ఞచేయుటచే నీనాల్గు సూత్రములును 'జతుస్సూత్రి' యను పవిత్రనామముచే వన్నెఁగాంచినవి. ఈపవిత్రసూత్రము లెవ్వి యనఁగా ౧ అథాఽతో బ్రహ్మజిజ్ఞాసా, ౨ జన్మా ద్యస్యయతః, ౩ శాస్త్రయోనిత్వాత్ ౪ తత్తు సమన్వయాత్' అనునవి. అందు 'శాస్త్రయోనిత్వా'త్తను సూత్రము స్వరూపముచే నొక్కటిగఁ దెలియవచ్చుచున్నను వ్యుత్పత్తి భేదముచే నర్థభేదమును బ్రదర్శించుచు ద్వైవిధ్యము నొందుచున్నది. సూత్రము లిట్టి భావమును జెందినప్పుడు తంత్రోచ్చరితములని శిష్టవ్యవహారమునఁ బ్రసిద్ధిఁగాంచుచున్నవి. "శాస్త్రయోనిత్వా త్త"ను సూత్రముయొక్క ద్వైవిధ్యముచే నీ చతుస్సూత్రియైదు సూత్రములుగను నైదధికరణములుగను వ్యవహరింపఁబడుచున్నది.

వేదాన్తమీమాంసాశాస్త్రమున నీ చతుస్సూత్రి ప్రతిజ్ఞాగ్రంథముగను దదితరమగు శాస్త్రమంతయు నీప్రతిజ్ఞాసూత్రముల వ్యాఖ్యాన

రూపముగను నలరారుచున్నది. అందు సమన్వయాధ్యాయము 'ఈక్షతే ర్నా శబ్దమ్మను నైదవ సూత్రముతో, ప్రారంభమయి "ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతా" యను నంతిమ సూత్రముతో నలరారు చున్నది. దానంజేసి సమన్వయాధ్యాయమునందలి మొదటి పాదము వాస్తవముచే "ఈక్షతే ర్నా శబ్ద మ్మ"ను దానితోఁ బ్రారంభమయి "జీవముఖ్య ప్రాణలింగా న్నేతి చే న్నోపాసా త్రైవిధ్యా దాశ్రిత త్వా దిహ తద్యోగా త్త"ను సూత్రముతో ముగియుచున్నది. ఈపాదము కూడ నుదాహృత విషయవాక్య వైచిత్ర్యముచే ద్వివిధముగఁ బరగు చున్నది. ఇయ్యది యే డధికరణములతో నొప్పుచున్నది. అందు "ఈక్షతే ర్నా శబ్ద మ్మ"ను సూత్రము మొదలుగాఁగల్గి "అస్మి న్నస్య చ తద్యోగం శాస్తి" యను సూత్ర మంతముగాఁగల్గిన పదునైదు సూత్ర ములతో నొప్పు నధికరణద్వయము నొకభాగము. "అన్త స్తద్ధ ర్మోపదేశా త్త"ను సూత్రము మొదలుగాఁగల్గిన పండ్రెండు సూత్ర ములతో నొప్పు నైదధికరణములును వేఱొకభాగము. ఇట్లు స్పష్ట బ్రహ్మలింగాధికారమను మొదటి పాదము మూఁడు భాగములుగ విష యవైచిత్ర్యముచే విభజింపఁబడుచున్నది. అవ్వాని విశేషము క్రమ ముగ నుదాహరింపఁబడుచున్నది.

చతు స్సూత్రి

జిజ్ఞాసాధికరణము. సూ. ౧. చతుస్సూత్రియందు
సూత్రము "అథాఽతో బ్రహ్మజిజ్ఞాసా" యని నిర్ణ
ఇయ్యది వేదాన్త మీమాంసాశాస్త్రమునకు మొదటి
యతిసంగ్రహముగానున్నట్లు గన్పట్టుచున్నను సకల
స్యమును, వేయేల, సకలవేదరహస్యమును నతిసంగ్ర
గను నప్రతిహతముగను "బ్రహ్మవి దాప్నోతి
శిరోఽవతంసమగు బ్రహ్మసూత్రమట్లు

సేయుచున్నది. ఈసూత్రముచే ప్రదర్శింపఁబడు నధికరణము "జిజ్ఞాసాధికరణ మ"నుపేర వ్యవహరింపఁబడుచున్నది. ఈ యధికరణము నందుఁ జర్చనీయాంశములు పెక్కులు గలవు. అందు నీమీమాంసాశాస్త్రమునకు నుచితములగు నధికారివిషయప్రయోజనము లగ్రగణ్యములు. అవ్వానిని బ్రదర్శించుటకుముందు సూత్రార్థ మొకింత ప్రదర్శింపఁబడును.

ఈసూత్రమున మూఁడు పదములు 'అథ, అతః, బ్రహ్మజిజ్ఞాసా' యని గానవచ్చుచున్నను, "బ్రహ్మజిజ్ఞాసా" యను పదము సమస్తపదమగుటచే నిందు వాస్తవముగ నాల్గు పదము లొప్పుచున్నవని చెప్పవలయును. ఈనాల్గు పదములచే సూచింపఁబడు వేదాన్తప్రకరణముల వలన సకలవేదాన్తసిద్ధాన్తరహస్యము సువ్యక్త మగుచున్నది. అందు 'అథ' యను పదమునకు నానంతర్యమను నర్థము గ్రహింపఁబడుచున్నది. అత శ్శబ్దము హేతుబోధకము. బ్రహ్మశబ్దార్థము 'జన్మాద్యస్య యత' యను నుత్తరసూత్రముచే బ్రదర్శింపఁబడుచున్నది. జిజ్ఞాస యనఁగా జ్ఞానేచ్ఛ. సూత్రమునందు క్రియాపద మధ్యాహార్యము. అర్థసందర్భమును బట్టి "భవతి" యను పదమున కధ్యాహారము చేయవలయును. 'భవతి' యనగాఁ గలుగునని యర్థము. ఆనంతర్యము హేతు వుండుటవలన బ్రహ్మజ్ఞానేచ్ఛ గల్గునని సూత్రార్థము. లోకమున వైదికు లెల్లరును "బ్రహ్మవి దాప్నోతి పర మ్మ"ను శ్రుతిశిరోఽవతంసమును దెలిసికొనినప్పటికిని బ్రహ్మమును దెలిసికొనుట యందు నిచ్ఛ యేరికిని జనింపకుండుటంజేసి బ్రహ్మమును బోధించు వేదాన్తములు నిరర్థకములు నిష్ప్రయోజకములు నను సంశయము గలుగ నట్టి సంశయమును వారించుటకై "అథ" యను శబ్దము సూత్రమున స్మరింపఁబడియె. దీనివలనఁ దెలియవచ్చెడి నిర్ణయ మేమనఁగా "బ్రహ్మవిదాప్నోతి పర మ్మ"ను శ్రుతిని దదర్థమును గ్రహించినంతమాత్రమున బ్రహ్మజ్ఞానేచ్ఛ జనింప కపోయిన జనింపకపోవచ్చును. కాని

బ్రహ్మజ్ఞానేచ్ఛ జనించుటకు దగు పుష్కలమగు కారణము గల్గినచో నట్టికారణానంతరము బ్రహ్మజ్ఞానేచ్ఛ తప్పక కల్గునని "అథ భవతి" యని ప్రతిజ్ఞ సేయఁబడుచున్నది. బ్రహ్మజిజ్ఞాస జనించుటకుఁదగు పుష్కలమగు కారణము సాధనచతుష్టయసంపత్తి యని వేదాంతముల యందలి యధికార శ్రుతులవలన సిద్ధించుచున్నది. సాధన చతుష్టయసంపత్తి యనఁగా 1 నిత్యానిత్య వస్తు వివేకము 2 ఇహాముత్రార్థ భోగ విరాగము 3 శమాది సాధనసంపత్తు 4 ముముక్షుత్వ మను విశేషములు. ఈనాల్గింటితో నొప్పుపురుషునకు బ్రహ్మజ్ఞానేచ్ఛ తప్పక జనించునని యభిప్రాయము. సాధనచతుష్టయ సంపద గల్గినచో బ్రహ్మజ్ఞానేచ్ఛయే యేల కలుగవలయును ? వేఱొక యిచ్ఛయే తద్భిన్నముగ నేల జనింపఁగూడ దను సంశయము గలుగ నట్టి సంశయమును వారించుటకై "అత శ్శబ్దము" స్మరింపబడుచున్నది. అనఁగా "బ్రహ్మవిదాప్నోతి పరమ్" "బ్రహ్మవి ద్బ్రహ్మైవ భవతి" "తరతిశోక మాత్మవి త్తి"ను శ్రుతులచే బ్రహ్మజ్ఞానమే పరమపురుషార్థసాధన మని తెలియ వచ్చుటవలన బ్రహ్మజ్ఞానేచ్ఛయే జనించు నని "అతః భవతి" యని ప్రతిజ్ఞ చేయంబడుచున్నది. బ్రహ్మజ్ఞానమాత్రముచేతనే పరమపురుషార్థము లభించునా, జ్ఞానము కంటె వేఱొకండు సాధనము నన్వేషింపవలయునా యను సందేహము గలుగఁ బ్రయోజన రహితమగు విషయమునం దిచ్ఛగలుగుట యప్రసిద్ధము గావున నిచ్ఛలో విషయమగు జ్ఞానమే పరమపురుషార్థసాధన మని "జిజ్ఞాసా భవతి" యని ప్రతిన చేయఁబడుచున్నది. నిస్సందేహమును నిష్ప్రయోజనమును నగు విషయమును గూర్చి జిజ్ఞాస గలుగనేరదు కావున బ్రహ్మము సందేహాస్పదమును సప్రయోజనమును నగుచున్న దని 'బ్రహ్మజిజ్ఞాసా భవతి' యని ప్రతిజ్ఞ చేయఁబడుచున్నది. ఇంతియగాదు, లోకమున సుప్రసిద్ధమయ్యును విప్రతిపత్తుల కాస్పదమైనచో నెయ్యదియైనను జిజ్ఞాస్యమగును. బ్రహ్మము సుప్రసిద్ధమా యనినచో నేరికిని బ్రహ్మము దెలియఁబడుటలేదు, కావున నప్రసిద్ధము. అప్రసిద్ధమగు వస్తువు

నందు విప్రతిపత్తులకుఁ గారణము లేదు గదా! కావున బ్రహ్మము జిజ్ఞాస్యము కాదను సంశయము గలుగ నందులకు బ్రహ్మము ప్రసిద్ధమే యని సమాధానము చెప్పఁబడుచున్నది. ఏలయన, లోకమునను వేదమునను గూడ బ్రహ్మశబ్దము సుప్రసిద్ధమగు ప్రయోగమును గనుచున్నది. అర్థరహితమగు శబ్దమున కంత ప్రసిద్ధి గలుగుట కవకాశములేదు గదా! కావున బ్రహ్మశబ్దముచేఁ దెలియఁబడు నర్థవిశేష మొకటి లోకవేదప్రసిద్ధమై యుండవలయును. అట్టిలోకవేదప్రసిద్ధమగు బ్రహ్మశబ్దముచేఁ దెలియవచ్చెడి బ్రహ్మశబ్దము సర్వప్రాణులకు స్వరూపమగు నాత్మస్వరూపమే. ఆత్మస్వరూపము లేదని యెట్టిపిచ్చివాడైనఁ బలుకఁడుగదా! ప్రతిపురుషుఁడును దా నున్నానని యే చెప్పుచున్నాఁడు. కావునఁ దనయొక్క యునికియే బ్రహ్మశబ్దార్థప్రసిద్ధికి మూలకారణము. తనయొక్క యునికిని ప్రతిపురుషుఁడు నకలంకముగఁ బ్రదర్శించుకొనుచున్నను దన స్వరూపమునుగూర్చి యెవ్వరేని ప్రశ్నించినను దాను విచారించుకొన్నను బలువిధములగు విప్రతిపత్తులకుఁ బాల్పడి నిశ్చయమును గనలేకుండుట సర్వలోక సామాన్యవిషయమే. కావున సుప్రసిద్ధముగ, దెలియవచ్చెడి బ్రహ్మాత్మ పలువిధములగు విప్రతిపత్తుల కాస్పదమై నిశ్శ్రేయసకాములకు జిజ్ఞాస్య మగుచున్నది. ఇట్లు జిజ్ఞాస్యమగు బ్రహ్మాత్మను విచారింపక యెద్దియేని యొకయర్థమునకుఁ బాల్పడినచో ననర్థముల పాలయి నిశ్శ్రేయసమునకు దూరుఁడగును. నిశ్శ్రేయసమును బడయవలయునన్నచో వేదాన్తవిజ్ఞాన సునిశ్చితార్థుఁడు కావలయును. కావున వేదాన్తముల నవశ్యము శ్రోత్రియుఁడగు బ్రహ్మనిష్ఠునివలన శ్రవణముచేసి తదర్థమును మననిదిధ్యాసములచే రూఢిచేసికొని బ్రహ్మాత్మభావము పొందుటచేఁ బరమపురుషార్థము లభించునని యీయధికరణముయొక్క సంగతి. ఇదియే సర్వవేదాన్తములయొక్క పరమతాత్పర్యము. ఈసూత్రముచే బోధింపఁబడునట్టి పరమపవిత్రమగు వేదాన్త ప్రకరణ మెద్దియన బ్రహ్మజిజ్ఞాసా, యను సూత్రలింగముచే గ్రాహ్యమును దైత్తిరీయోపనిషదన్తర్గతమునగు

భృగు వరుణ సంవాదము. భృగు వరుణ సంవాదమునందలి "తపసా బ్రహ్మవి జిజ్ఞాసస్వ" యను మొదలగు ననువాదములతోఁ గూడిన "తద్వి జిజ్ఞాసస్వ, తద్బ్రహ్మ" యను శ్రుతి యీసూత్రము నందలి "బ్రహ్మజిజ్ఞాసా" యను దాని కాధారము. కావున నీయధికరణ మూ భృగు వరుణ సంవాదమే ప్రధానముగా గల్గి స్మరింపఁబడినట్లు సర్వవిధముల సిద్ధమగుచున్నది.

2. జన్మాద్యధికరణము. సూ ౨

పూర్వ సూత్రార్థ నిరూపణమున బ్రహ్మశబ్దార్థ ముత్తరసూత్రార్థముచే నిరూపింపబడుచున్న దని సూచింపఁబడియె. బ్రహ్మజిజ్ఞాసను బడసిన వాఁడు బ్రహ్మమునుగూర్చి యన్వేషింప వలయు నను విశేషమును బోధించిన సూత్రకారు డెట్టి బ్రహ్మము నన్వేషింప వలయు నను విషయమును గూడ నిర్వచింపవలయునుగదా! అట్లు బ్రహ్మస్వరూపమును నిర్వచింప "జన్మాద్యస్య యతః" యను సూత్రమును స్మరించెను.

ఈ యొక్క సూత్రమే బ్రహ్మము యొక్క లక్షణమును బ్రదర్శించు నధికరణముగాఁ బరగుచున్నది. లక్షణమును బ్రదర్శింపక శబ్దమాత్రము నుచ్చరించుటచే యథార్థమును బడయుట దుశ్శకము. అందుఁ బారిభాషిక పదములఁ గూర్చిన లక్షణ నిర్వచనావసరము వర్ణింప నవసరములేదు. ప్రకృతమున సూత్రకారులచే స్మరింపఁబడిన బ్రహ్మశబ్దమన్ననో యాపాతదృష్టిచే లోకవేదములయందుఁ బ్రకరణ సందర్భమును బట్టి యనేకార్థములు గలదిగాఁ దెలియఁబడుట శబ్దకోవిదుల కొకవింతగాదు. "జాతౌ జీవే, కమలాసనే లోకే వేదేచ బ్రహ్మశబ్దః ప్రయుజ్యతే" యను లోకోక్తి సువిదితమే గదా! సూత్రకారులిచట నీ బ్రహ్మశబ్దము నొక పారిభాషికపదముగఁ బ్రయోగించి శాస్త్రము నారంభించినట్లు నిశ్చయమే గదా! పారిభాషికపదము

యొక్క స్వరూపస్వభావములు ప్రయోక్తృముఖముననే గ్రహింపఁబడవ లయుఁ గాని వేఱొకవిధమున గ్రహింపవీలులేదను విషయము వేఱ జెప్పనక్కరలేదు. అట్టిలోకన్యాయముననుసరించియే సూత్రకారులు తనచే శాస్త్రారంభమున స్మరింపఁబడిన బ్రహ్మశబ్దార్థలక్షణమును "జన్మాద్యస్య యత" యని నిర్వచించియున్నారు. దానంజేసి యీ సూత్రముచే సువ్యక్తమగు నర్థమునే ప్రకృతశాస్త్రమున బ్రహ్మలక్ష ముగా గ్రహింపవలయును గాని జాత్యాదులలో వేఱొక యర్థమును గ్రహింపఁ గూడదు. కావునఁ బ్రకృత బ్రహ్మశబ్దార్థనిర్వచనావసరమున నీ సూత్రార్థము విచారణీయము.

ఈ సూత్రమునందు 'జన్మాది, అస్య, యత" యనుమూఁడు శబ్దములు స్మరింపఁబడినవి. సూత్రమునందు 'యతః' యను యచ్ఛబ్దప్ర యోగముచేఁ దదాకాంక్షితమగు తచ్ఛబ్దముగూడనిచటఁ బొందిక చేయఁబడవలయును. పూర్వార్థ పరామర్శకమగు తచ్ఛబ్దము యొక్క పొందికవలఁన బూర్వసూత్రమునందలి బ్రహ్మశబ్దమునకు నీసూత్రమున నుపస్థితి గల్గుచున్నది. దానంజేసి 'జన్మాది అస్య యతః, తద్ బ్రహ్మ" యని సూత్రార్థము పుష్కలభావము నొందుచున్నది. ఇందలి 'జన్మాది యను పదము సమస్తపదము, జన్మము మొదలుగాఁ గల్గినది (జన్మ ఆది యస్య తత్) యని తద్గుణసంవిజ్ఞాన బహువ్రీహిచే జన్మస్థితిలయము లను నర్థము సిద్ధించుచున్నది. 'అస్య' యను 'శబ్దమునకు బ్రాతిపదిక మగు నిదం శబ్దముచేఁ బ్రత్యక్షాదిప్రమాణములవలన విషయముగాఁ దెలియవచ్చెడి పూర్ణమగు జగము సూచింపఁబడుచున్నది. తద్గతమగు షష్ఠీవిభక్తికి సంబంధమర్థమగుటచే నీ జన్మస్థితిలయములు జగద్ధర్మము లని సువ్యక్తమగుచున్నది. 'యతః' అనఁగా, నేకారణమువలన నని యర్థము, 'తత్తన'ఁగా నాకారణమని యర్థము. బ్రహ్మశబ్దార్థమన్ననో సూ త్రకారాభిప్రేతమగు శాస్త్రవిషయము. సూత్రకారాభిప్రేతమగు బ్రహ్మ మునామరూపములచే వికారముచెందినట్టియు ననేకులగు కర్తలతోడను

భోక్తలతోడను గూడినట్టియుఁ బ్రతికర్మమును గూర్చి నియతములగు నట్టి దేశము, కాలము, నిమిత్తము, క్రియ, ఫలము గల్గినట్టియు, మనసుచేఁగూడఁ జింతించుటకు శక్యముగాని రచనావిశేషముతోఁ గూడినట్టియు నీ పరిదృశ్యమానమగు జగముయొక్క కారణమని సూత్రార్థము. అనఁగా జగదుత్పత్తిస్థితిలయకారణము బ్రహ్మమని తాత్పర్యము. జగదుత్పత్తిస్థితిలయకారణము బ్రహ్మమని నంతనే యీ బ్రహ్మము సాంఖ్యులచే జగత్కారణముగాఁ దలంపఁబడు జడమగు ప్రధానమా లేక యసంగచిద్రూపుఁడుగాఁ దలంపఁబడు జీవుఁడా లేక వైశేషికాదులు తలఁచు పరమాణువులా బౌద్ధులు తలంచు శూన్యమా లేక పాంచరాత్రులు తలంచు నారాయణుఁడా, లేక విష్ణువా, లేక పాశుపతులు తలంచు శివుఁడా యని యిట్లు పలువిధములగు వాదములఁ జొప్పించుటకవకాశముగలుగుచున్నది. వేయేల, పలువురు పలువిధముల బ్రహ్మశబ్దమునకు నారాయణుఁడనియు విష్ణువనియు శివుఁడనియు నిట్లు తమతమ యభిమానముచే నీసూత్రార్థకల్పనము చేసి యుండుట సువిదితము. ఇట్టి వాదవైచిత్ర్యమునకునవకాశముగల్గించు తలంపుతో "జన్మాద్యస్యయత" యను సూత్రము స్మరింపఁబడెనా లేక స్వాభీష్టమగు స్వరూపమును బ్రహ్మమునకుఁ బ్రదర్శింప స్మరింపఁబడెనా యనినచో, స్వాభీష్టమును నిస్సందేహముగఁ బ్రకటింప నీసూత్రము స్మరించెననవలయును గాని వేఱొండు దోషము మహనీయుల కాపాదింపఁ గూడదు.

సూత్రకారులకభిప్రేతమగు బ్రహ్మస్వరూపమెద్దియన నీ సూత్రలింగమునకాధారమగు వేదాంతప్రకరణమునఁ దెలియవచ్చెడి బ్రహ్మస్వరూపమని యప్రతిహతముగఁ జెప్పితీరవలయును. అట్టి వేదాన్తప్రకరణమెద్దియనఁగా తైత్తిరీయోపనిషత్తునందలి భృగువరుణసంవాదమే యని సుకరముగ గ్రహింపవచ్చును. ఈ భృగువరుణసంవాదమందలి "భృగుర్వై వారుణిః, వరుణం పితరముపససార" యను వాక్యములతో ప్రారంభమయినట్టియు "ఆనందం ప్రయన్త్యభిసంవిశన్తి" యను

వాక్యమంతముగాఁ గల్గినట్టిగ్రంథమంతయు నిట విషయవాక్యమనియు నద్దానివలనఁ దెలియవచ్చెడియర్థమే సకలశ్రుతిశిరోవతంసమగు నిర్ణయము నియునీయధికరణముచేఁ బ్రతిజ్ఞ చేయఁబడుచున్నది.

ఈ భృగువల్లియందలి విషయము— వరుణపుత్రుఁడగు భృగువను నాతఁడు బ్రహ్మవేత్త యుత్కృష్టతను బొందునను లౌకికప్రసిద్ధిని బుష్కలముగాఁ దెలిసికొనినవాఁడై యట్టి పరమపురుషార్థసాధనమగు బ్రహ్మమును దెలియవలయునను తీవ్రేచ్ఛతో "పరీక్ష్యలోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన, తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్ శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్" "తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా" యను శ్రుతిస్మృతులచే విధింపబడిన విధమునఁ దండ్రియగు వరుణునికడకుఁ జని "అధీహి భగవో బ్రహ్మ" యను మంత్రపురస్సరముగాఁ దనకు బ్రహ్మమునుపదేశింపుమని ప్రార్థింప నావరుణుఁడు "అన్నం ప్రాణం చక్షుః శ్రోత్రం మనో వాచ"మ్మని బ్రహ్మోపలబ్ధిద్వారములను బ్రదర్శించి పిమ్మట "యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ" యని బ్రహ్మలక్షణమును దటస్థముగనుపదేశించి యట్టి బ్రహ్మమునుగూర్చి విశేషవిచారంబును జేయుమని యానతిచ్చెను. పిమ్మట నా భృగువు దీర్ఘతపంబొనర్చి యన్నప్రాణమనోవిజ్ఞానానందపములఁ బుష్కలముగ విచారించి యన్నప్రాణమనోవిజ్ఞానము లెంతేమాత్రమును బ్రహ్మరూపములు గావనియు నానందమొక్కటియే బ్రహ్మమనియుఁ దెలిసికొనెనని నిరూపింపఁబడెను. కావున భృగువుచేఁ దెలిసికొనఁబడిన యానందమొక్కటియే బ్రహ్మమనియుఁ దద్భిన్నపదార్థములెవ్వియు బ్రహ్మమెంతమాత్రముగావనియు నట్టి యానందరూపమగు బ్రహ్మమును దెలిసికొనుటచేమాత్రము పరమపురుషార్థమగు ముక్తి యలవడుననియు భృగువల్లివలనఁ దెల్లమగుచున్నది. ఈ భృగువల్లియందు నన్నప్రాణమనోవిజ్ఞానానందములకంటె భిన్నములగుపదార్థ

ము వినఁబడకపోవుటవలనను నేతద్భిన్నములగుపదార్థముల
యు బ్రహ్మముగా విచారణకోటియందు స్వీకరింపకపోవుట
నేతద్భిన్నపదార్థములు సంశయకోటియందుఁగూడ నెక్కుటకు
ట్లు దెలియవచ్చుచున్నది. ఇంతియకాదు దీనివలన బ్రహ్మ
మాత్రమేగాని వేఱొండు గాదనియుఁ గూడఁ దెలియవచ్చు
దానంజేసి వేదవ్యాసభగవానులు జగజ్జన్మాదికారణంబగు
మానందమేగాని వేఱొండుగాదని యుపదేశింప నీచతుస్సూత్రిని
చినట్లు సువ్యక్తమగుచున్నది. ఇట్టి పరిస్థితులయందుఁ జతుస్సూ
బ్రతిజ్ఞచేయఁబడిన బ్రహ్మమును, నారాయణుఁడు, విష్ణువు,
అని యిట్లు పలువిధముల వ్యక్తీకరించుచు గ్రంథాడంబరములఁ
న లోకవంచకుల నేమనవలయునో ప్రాజ్ఞులూహింత్రుగాక!
భృగువల్లియందు "భృగుర్వై వారుణిః, వరుణం పితరముపస
ధీహి భగవో బ్రహ్మేతి" యను వాక్యము "అథాతో బ్రహ్మ
" యను సూత్రమునందలి "అథ" యను శబ్దార్థమును వ్యక్తీ
మన్నది. "తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మ" యను వాక్యార్థమును
హ్మజిజ్ఞాసా" యను పదము సూచించుచున్నది. "యతో వా
భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్యభి
న్తి, తద్బ్రహ్మ" యను వాక్యములను "జన్మాద్యస్య యతః"
సూత్రము సూచించుచు బ్రహ్మముయొక్క యుపలక్షణమును
సూచించుచున్నది. "ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే,
న జాతాని జీవన్తి, ఆనందంప్రయన్త్యభిసంవిశన్తీతి" యను నిర్ణ
క్యమునందానందము బ్రహ్మముగా వినఁబడుటచే నింకఁ బ్రధా
ల శంకించుటకెంతమాత్రము వీలులేదని సుస్పష్టము. శాస్త్రాది
మఁ బరమప్రమాణములుగ స్మరింపఁబడిన "అథాతో బ్రహ్మజి
, జన్మాద్యస్య యతః" యనెడి సూత్రద్వయము తైత్తిరీయోప
త్తునందలి భృగువరుణ సంవాదము యొక్క స్వతఃప్రామాణ్యము
బనముగాఁ జేసికొని శ్రీకృష్ణద్వైపాయనవేదవ్యాసమహామును

లచే స్మరింపఁబడుటంజేసి యా లోకపావనునిచేఁ దైత్తిరీయోపనిషత్తు సకలవేదాంత శిరోఽవతంసముగ శిరసావహింపఁబడినట్లు ప్రాజ్ఞులు గ్రహింపఁగలరు. కావున సకలవేదాంతసమన్వయము నీతైత్తిరీయోపనిషత్తుననుసరించియే చేయఁబడవలయునని యా లోకపూజ్యుని యాశయము.

3. శాస్త్రయోనిత్వాధికరణము

“శాస్త్రయోనిత్వాత్త”ను సూత్రము వ్యుత్పత్తిభేదముచే నర్థద్వైవిధ్యమును బ్రతిపాదించుచు రెండధికరణములను బ్రదర్శించుచున్నదని యింతకుమున్ను నిర్వచింపఁబడియె. ‘శాస్త్రయోనిత్వాత్త’ను నది హేతుబోధకపదము సమస్తపదముగూడ నగుచున్నది. ఈసమస్తపదము విగ్రహభేదముచే షష్ఠీసమాసవ్యుత్పత్తిచేతను బహువ్రీహిసమాసవ్యుత్పత్తిచేతను ద్వివిధములగునర్థమును బ్రతిపాదించుచున్నది. అందు షష్ఠీసమాసవ్యుత్పత్తిచే బ్రహ్మముయొక్క లక్షణాంతరము ప్రదర్శింపఁబడుచున్నది. బహువ్రీహివ్యుత్పత్తిచే బ్రహ్మప్రమాణము సూచింపఁబడుచున్నది. అందు దొలుత లక్షణపరముగ సూత్రార్థము వివరింపఁబడుచున్నది. బ్రహ్మమునకు జగజ్జన్మాది కారణత్వ ముపలక్షణముగను నానందము స్వరూపలక్షణముగను, నిర్వచింపఁబడియెనే, మరల లక్షణాన్తరకథనప్రసంగ మేల యనఁగా జగజ్జన్మాది కారణమగు బ్రహ్మ మానంద మని నిర్వచింపఁబడినను నానందమన దుఃఖాభావమే యనియు మృదాదులవలె నుపాదాన కారణ మచేతనమే కావలయుననియుఁ గావున బ్రహ్మమచేతనమని పలుకనవకాశముండునేమోయని, అద్దానినివారించి యానందమగు బ్రహ్మము చేతనస్వరూపమే యని యీయధికరణము ప్రదర్శింపఁబడుచున్నది. ఈసూత్రమునందు బ్రహ్మశబ్దమునకనువృత్తి చేయవలయును. అట్లు చేసినచో బహము పక్షముగను “శాస్త్రయోనిత్వాత్త”ను నది హేతువుగను

సిద్ధమగుచున్నది. ఇచట సాధ్యమును బొందికచేయనిచో వాక్యార్థము పూర్ణముగాదు. కావున నిచటనుచితమగు సాధ్యమును పొందికచేయవలయును. ఉచితమగుసాధ్యమిచట సూత్రకారులచే నుపరమింపఁబడుటవలన నద్దానిని సుప్రసిద్ధవేదాన్త ప్రకరణమునుండి గ్రహింపవలయునని సూత్రకారాశయము. అట్టి ప్రకరణము హేత్వర్థమునుండి గ్రహింపవలయును. కావున హేత్వర్థము ప్రదర్శింపఁబడుచున్నది. హేత్వర్థమేమనఁగా- శాస్త్రమునకు గారణమగుటవలన ననియర్థము. శాస్త్రమనఁగా- "అస్యమహతో భూతస్య నిశ్వసిత మేతద్యదృగ్వేదో యజుర్వేదస్సామవేదోఽథర్వాంగిరస ఇతిహాసఃపురాణం విద్యాఉపనిషదః శ్లోకాసూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానాన్యస్యైవైతాని నిశ్వసితాని" యను బృహదారణ్యకాంతర్గత మైత్రేయీ బ్రాహ్మణము నందలి శ్రుతియందు వినవచ్చెడి ఋగ్వేదాది గ్రంథజాలము. ఇట్టిగ్రంథజాలము 'మహతో భూతస్య నిశ్వసితమ్మ'ని చెప్పఁబడుటవలన మహాభూతమే శాస్త్రజాలమునకుఁ గారణమని వినవచ్చుచున్నది. ఇచటి మహాభూతమన బ్రహ్మమే యని 'బ్రహ్మ' శబ్దవ్యుత్పత్తిచే గ్రహింపవలయును. శాస్త్రకారణము బ్రహ్మమని వినఁబడినను శాస్త్రమునకు బ్రహ్మము కారణమగుటవలన నను హేతువును సూత్రకారులు స్మరించి బ్రహ్మము బక్షముగా స్వీకరించుటచేఁ బక్షమగు బ్రహ్మమునందు నొక యపూర్వమగు సాధ్యవిశేషము సూత్రకారాభిమతమైనట్లు గ్రాహ్యమగుచున్నది. అట్టి సాధ్యవిశేషమే బ్రహ్మముయొక్క స్వరూపలక్షణాంతరము. ఇట్టి స్వరూపలక్షణాంతరము పై మైత్రేయీబ్రాహ్మణ వాక్యశేషమగు "ఇదంమహద్భూత మనంత మపారం విజ్ఞానఘనఏవ" యను వాక్యముచే వినఁబడుచున్నది. అనఁగా నీ మహాభూతముయొక్క స్వరూపము విజ్ఞానఘనమని తెల్లము. దానంజేసి బ్రహ్మముయొక్క స్వరూపము విజ్ఞానఘనమని సూత్రకారుని యాశయము. దీనినిబట్టి సూత్రమునందు "ప్రజ్ఞానఘన" యనునది యధ్యాహార్యము. కాఁగా "బ్రహ్మ ప్రజ్ఞానఘనం శాస్త్రయోనిత్వాత్త్"ను పుష్కలమగు సూత్ర స్వరూపము

సిద్ధించుచున్నది. దీని యర్థ మేమనఁగా "శాస్త్రమునకుఁ గారణమగు బ్రహ్మము విజ్ఞానస్వరూపమే" యని సిద్ధించుచున్నది.

ఇఁకఁ బూర్వాధికరణమున జగజ్జన్మాది కారణత్వ ముపలక్షణము గాను నానందము స్వరూపలక్షణముగాను నెట్లభిప్రేతము లగుచున్నవో యాకీరుగనే యీయధికరణమునందు శాస్త్రకారణత్వ ముపలక్షణము గాను విజ్ఞానఘనము స్వరూపలక్షణముగాను నభిప్రేతమగుచున్నది. ఇంకొక విశేష మిందుఁ గలదు. మైత్రేయీబ్రాహ్మణమున శాస్త్రకారణమగు విజ్ఞానఘన మాత్మయని వినఁబడుచున్నది. అట్టి శాస్త్రకారణమగు విజ్ఞానఘనము బ్రహ్మమే యని యిచట సూత్రకారులచే స్పష్టీకరింపఁబడుచున్నది. కావున బ్రహ్మాత్మల రెండింటికి నభేదము సూత్రకారుల కిది నభిమతముగ నంగీకరింపఁబడుచున్నట్లు సుస్పష్టమేగదా!

ఇఁక నీ యధికరణమునందలి యర్థమును బూర్వాధికరణార్థముతోఁ బొందుపఱచి గ్రహించిన బ్రహ్మము విజ్ఞానమును నానందమును స్వరూపముగాఁ గలదని తెలియుచున్నది. ఇయ్యది "శాస్త్రయోనిత్వాత్"ను సూత్రమునకు లక్షణపరసమన్వయము.

బ్రహ్మము విజ్ఞానము నానందమని యధికరణద్వయమునను "శాస్త్రయోనిః యస్యతత్"ని ప్రతిజ్ఞ చేయఁబడుటవలన నచేతనమగు మాత్రము గాదని పరమ తాత్పర్యము.

ఇఁకఁ బ్రమాణపరముగ బహువ్రీహిసమాసము గ్రహించినచో శాస్త్రం- ఋగ్వేదాదిశాస్త్రము, యోనిః- కారణముగాఁ గలది బ్రహ్మమని యర్థము. ఇట యోనిశబ్దము ప్రమాణపరము. అనఁగా బ్రహ్మస్వరూపము దెలిసికొనుటకు ఋగ్వేదాదిశాస్త్రమే పరమప్రమాణము. బృహదారణ్యకమునందలి శాకల్యబ్రాహ్మణమునందు 'తంత్వౌపనిషదం పురుషంపృచ్ఛామి'- ఆ యుపనిషత్తులయందు విశేషముగ,

చేర్కొనఁబడిన పురుషునిగూర్చి నిన్నడుగుచున్నాననియాజ్ఞవల్క్యునిచేఁ బ్రశ్నింపఁ బడినట్లు వినవచ్చుచున్నది. ఇచట "ఔపనిషదం పురుష మ్మ"ని పురుషునికి నౌపనిషదత్వ విశేషముచేఁ బురుషుఁడు వేదాన్తైక సమధిగమ్యుఁడని యభిప్రాయము స్పష్టమగుచున్నది. కావున బ్రహ్మ జిజ్ఞాసువులు వేదాంత విచారణా పురస్సరముగనే బ్రహ్మము నన్వేషింప వలయునని గ్రహింపవలయును. ఇయ్యది 'శాస్త్రయోనిత్వాత్'ను సూత్రమునకుఁ బ్రమాణపరమగు నర్థవిశేషము. ఇట్లీసూత్రము రెండధి కరణములఁ బ్రదర్శించు నతిశయమును గనుచున్నది. కావున నీసూత్రము తంత్రముచే నుచ్చరింపఁదగిన దని సూత్రసంప్రదాయ విదులు నిర్వ చించుచున్నారు. ఈ సూత్రమునకుఁ దెలియవచ్చెడి రెండు వ్యుత్పత్తుల యందును షష్ఠీతత్పురుషవ్యుత్పత్తియే యపూర్వబోధక మగుటంజేసి గొప్ప యతిశయముతో నొప్పుచున్నది. బహువ్రీహి వ్యుత్పత్తిచే లభించు నర్థము సామాన్యము సువిదితపూర్వము నగుచున్నది.

4. సమన్వయాధికరణము

అధికరణ చతుష్టయోపేతమగు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా, జన్మాద్యస్యయతః, శాస్త్రయోనిత్వాత్"ను త్రిసూత్రిచేతను సర్వవే దాన్తసిద్ధాన్తము శ్రీకృష్ణ ద్వైపాయనులచేఁ బ్రతిజ్ఞ చేయఁబడినది. ఈ మూఁడు సూత్రములచేఁ బ్రధానముగాఁ బ్రదర్శింపఁబడిన వేదాంత ప్రకరణములు మూఁడుమాత్రమే. అవెవ్వి యనఁగా 1. తైత్తిరీయోప నిషత్తునందలి భృగువరుణ సంవాదము. 2. బృహదారణ్యకమునం దలి మైత్రేయీ యాజ్ఞవల్క్య సంవాదము. 3. శాకల్య బ్రాహ్మణము ననునవి. అందు మొదటి రెండును బ్రమేయ నిర్ణాయకములు, మూఁడవది ప్రమాణనిర్ణాయకమును. వీనివలనఁ దెలియవచ్చెడి సిద్ధాన్త మేమన సాధనచతుష్టయసంపత్తి గల్గిన వానికిఁ దప్పక బ్రహ్మజిజ్ఞాస గల్గుననియు నట్టివాఁడు శ్రోత్రియుఁడగు బ్రహ్మనిష్ఠునికడ నుపసదనవిధి ననుసరించి వేదాంతశ్రవణము చేయవలయుననియును తన్మూలముగనే

బ్రహ్మజ్ఞాన మలవఱచుకొనవలయు ననియు నట్టి బ్రహ్మజ్ఞానమే ఫల దాయక మనియును. జిజ్ఞాస్యమగు బ్రహ్మము జగదుత్పత్తి స్థితిలయకా రణమును ఋగ్వేదాది శాస్త్రకారణమును విజ్ఞానానందఘనము ననియు ను. అట్టి విజ్ఞానానందఘనమగు బ్రహ్మమే సర్వప్రాణుల స్వస్వరూప మగు పరమాత్మయే గాని వేఱొండు గాదని. ఇయ్యదియే సర్వవేదాంత సిద్ధాంత తాత్పర్యమని శ్రీకృష్ణద్వైపాయన భగవానులచేఁ బ్రతిజ్ఞచే యఁబడఁగా వేదాన్తప్రకరణము లనంతములు భిన్నశాఖాశేషములును. అన్వేషింపఁబడఁగా నాయాయిప్రకరణములు భిన్నార్థములను బ్రతిపాదిం చుచున్నట్లు ప్రతిపాదించుచుండఁ బైనుదాహరింపఁబడిన మూఁడుప్రకరణ ములందుఁ బ్రతిపాదితమైన విషయమే పరమ తాత్పర్యమని నిర్వచించుట సాహసమాత్రమని ప్రతిపక్షులు బయలుదేర నట్టి ప్రతిపక్షుల వాద ములను నిరసించుచుఁ బ్రతిజ్ఞ చేయఁబడిన సిద్ధాన్తమే పరమ తాత్పర్య మని యఖండ ప్రతిజ్ఞను సింహగర్జనముతో శ్రీకృష్ణ ద్వైపాయన భగవానులు "తత్తు సమన్వయాత్తు"ని చేయుచున్నారు.

ఇందలి తచ్ఛబ్దము బ్రహ్మబోధకము. 'తు' శబ్ద మనధారణార్థ కము నిరాసార్థకమునుగూడ. సమన్వయాత్తనునది హేతుబోధకము. తచ్ఛబ్దము పక్షము. సమన్వయాత్తనునది హేతువు, సాధ్యవిశేషములు పూర్వాధికరణసిద్ధాన్తములు. ఈసిద్ధాన్తములు ప్రమాణప్రమేయములను నవి రెండును. ప్రమాణవిషయము "శాస్త్రప్రమాణకము బ్రహ్మ" యని, ప్రమాణము సాధ్యమగునపుడు "తత్ శాస్త్రప్రమాణకం సమ న్వయాత్త"ని సూత్రస్వరూపము ఘటించుచున్నది. అనఁగా బ్రహ్మ "సమన్వయాత్" అనఁగా- ఉపక్రమోపసంహారా వభ్యాసోఽపూర్వ తా ఫలంఅర్థవాదోపపత్తీశ్చ లింగంతాత్పర్యనిర్ణయే" యనునభియు క్తోక్తి ననుసరించి వేదాంతములయొక్క యర్థమును సమన్వయము చేయుటవలనని యర్థము. ఇంక సూత్రార్థమన్ననో- షడ్విధలింగము లచే సర్వవేదాంతములయొక్క తాత్పర్యమును సమన్వయించుటవలన

బ్రహ్మము శాస్త్రప్రమాణకమేయని యొకప్రతిజ్ఞ. ఇకసాధ్యవిశేషము ప్రమేయవిషయము. విజ్ఞానానందమగు బ్రహ్మము జగదుత్పత్తిస్థితిలయ కారణమును ఋగ్వేదాదిశాస్త్రకారణమునని. ప్రమేయమును సాధ్యముగా సూత్రమునఁజొప్పించినపుడు,తత్ విజ్ఞానానందఘనం,జగదుత్పత్తిఁ స్థితిలయకారణం ఋగ్వేదాదిశాస్త్రకారణంచ, సమన్వయాత్తని సూత్ర స్వరూపము ఘటించుచున్నది. అనఁగా సకలవేదాన్తములును షడ్విధ లింగములచే సమన్వయించినపుడు బ్రహ్మము విజ్ఞానానందఘనము, జగదుత్పత్తిస్థితిలయకారణము, ఋగ్వేదాదిశాస్త్రకారణమనియే సిద్ధమగునని రెండవప్రతిజ్ఞ. ఈరెండుప్రతిజ్ఞలయొక్క యప్రతిహతత్వము 'తు' శబ్దముయొక్క యవధారణార్థకముచే వ్యక్తీకరింపఁబడుచున్నది. 'తు' శబ్దముయొక్క నిరాసరూపార్థముచే సిద్ధాన్తేతర కువాదములు నిరసింపఁబడుచున్నవి, ఇట్టి యఖండప్రజ్ఞానిర్వహణమునకై యీమీమాంసా శాస్త్రమునందలి సమన్వయావిరోధరూపములగు తొలిరెండధ్యాయములును బ్రవర్తించుచున్నవి. అందుఁ బ్రతిజ్ఞయందలి 'సమన్వయాత్తను హేతువుయొక్క సిద్ధికై "ఈక్షతేర్నాశబ్దమ్మ"ను సూత్ర మాదిగాఁగల్గి"ఏతేనసర్వేవ్యాఖ్యాతావ్యాఖ్యాతా"యనుసూత్ర మంతముగాఁగల్గిన మొదటియధ్యాయము ప్రవర్తించుచున్నది, నిరాసార్థకమగు 'తు' శబ్దముచే సూచింపఁబడిన కుమతముల నిరసనము పుష్కలముగ "స్మృత్యనవకాశ దోషప్రసంగ ఇతిచేన్నాన్య స్మృత్య నవకాశ దోష ప్రసంగాత్త"నుసూత్ర మాదిగాఁగల్గి "వైశేష్యాత్తద్వాదస్తద్వాద" యనుసూత్ర మంతముగాఁగల్గిన రెండవ యధ్యాయముచే శాస్త్రయుక్త్యనుభవ పురస్సరముగ నిరసింపఁబడుచున్నవి. 'తు' శబ్దముచే నిరసింపఁబడు కువాదములు బహుముఖములయ్యును వానిని నన్నింటి నుద్దేశించి యెనిమిదిమతము లీమీమాంసాశాస్త్రమునందు రెండవ యధ్యాయమునందలి రెండవపాదమున నాదర్శకములుగ సర్వవిధముల విమర్శింపఁబడి నిరసింపఁబడి యున్నవి. అట్టి నిరాసచేఁబ్రధానమల్లనిబర్హణన్యాయమున వైదికేతర మతములన్నియు

ను నిరసింపఁబడిన వగుటంజేసి శ్రీకృష్ణద్వైపాయన భగవానుల కసభిమతము లని ప్రాజ్ఞులు గ్రహింపఁగలరు. ఇఁక శ్రీకృష్ణద్వైపాయన భగవానులచేఁ గంఠోక్తిగ నిరసింపఁబడిన మతములు మొదటి రెండవ పాదములందుఁ బ్రత్యక్షముగఁ గనవచ్చుచున్నవి.

అవి యెట్లనిన "స్మృత్యనవకాశదోష ప్రసంగ ఇతిచేన్నాన్య స్మృత్యనవకాశ దోషప్రసంగాత్" (2-1-1) "ఏతేనయోగః ప్రత్యుక్తః" (2-1-3) "రచనానుపపత్తేశ్చ నానుమా"నమ్మను నధికారసూత్రములచే సాంఖ్యయోగతంత్రములు నిరసింపఁబడుచున్నవి. "మహద్దీర్ఘవద్వా హ్రస్వ పరిమండలాభ్యాం" (2-2-11) అనుసూత్రము మొదలుగాఁ గల్గి "అపరిగ్రహాచ్చాత్యన్త మనపేక్షా" (2-2-17) అను సూత్రమంతముగాఁ గల్గిన యేడుసూత్రములచే న్యాయవైశేషికతంత్రములు నిరసింపబడుచున్నవి. ఇందు "అపరిగ్రహాచ్చాత్యన్తమనపేక్షా" యను సూత్రము న్యాయవైశేషికతంత్ర నిరాససూత్రములలో నంత్యసూత్రముగా బరగుచున్నను రెండవపాదము పరిసమాప్తమగువఱకు నధికార సూత్రముగఁ బరగుచు ప్రత్యధికరణముతోడను సమన్వయించుచున్నది. దానంజేసి న్యాయవైశేషిక తంత్రములతోపాటు తదుత్తరప్రతిపాదిత తంత్రములు గూడ నత్యంతానపేక్షణీయములే యని సువ్యక్తమగుచున్నది. అదెట్లనిన "సముదాయఉభయహేతుకేఽపితదప్రాప్తిః" (2-2-18) యనునది మొదలుగాఁ గల్గి "సర్వథా నుపపత్తేశ్చ" (2-2-32) అనుసూత్రమంతముగాఁ గల్గిన పదునైదు సూత్రములచేతను బౌద్ధవాదములు నిరాకృతము లగుచున్నవి. "నైకస్మిన్నసంభవాత్" (2-2-33) అను సూత్రము మొదలు "అంత్యావస్థితేశ్చోభయనిత్యత్వా దవిశేషః" (2-2-36) అను సూత్రమువఱకుండు నాల్గుసూత్రములచేత జైనమతము నిరసింపఁబడుచున్నది. "పత్యురసామంజస్యాత్" (2-2-37) యనుసూత్రము మొదలు "అంతవత్త్వమ సర్వజ్ఞతా వా" (2-2-41) యనుసూత్రమువఱకుండు నైదుసూత్రములచేతను పాశుపతాది శైవాగమములు

నిరసింపఁబడుచున్నవి. "ఉత్పత్త్యసంభవాత్" (2-2-42)ను సూత్రమాదిగాఁ గల్గి విప్రతిషేధాచ్చ (2-2-45) యను సూత్రమంతముగాఁగల్గిన నాల్గుసూత్రముల చేతను పాంచరాత్ర తంత్రము నిరసింపఁబడుచున్నది.

ఇట్లు సాంఖ్య, యోగ, వైశేషిక, న్యాయ, బౌద్ధ, జైన, పాశుపత, పాంచరాత్ర తంత్రము లెనిమిదియును ననపేక్షణీయములని నిరసింపఁబడినను నందు వైశేషికన్యాయ బౌద్ధ జైన పాశుపత పాంచరాత్ర తంత్రములు "అపరిగ్రహాచ్చాత్యంతమనపేక్షా" యను నధికారసూత్రముచే సర్వవిధముల వేదబాహ్యము లగుటంజేసి నిశ్శ్రేయసకాములచే హేయములుగా నత్యంతము దలంపఁబడవలయునని బహిష్కరింపఁబడుచున్నవి. అనపేక్షణీయత్వక్రమమును విచారించినచోఁ బాశుపతపాంచరాత్ర తంత్రములు రెండును బౌద్ధజైనాది తంత్రములకంటెఁగూడ నికృష్టములనియు హేయము లనియు శ్రీకృష్ణద్వైపాయన భగవానులు నిశ్చయించినట్లు ప్రాజ్ఞులు గ్రహింపఁగలరు. అందుఁ బాంచరాత్రతంత్రము గడుంగడు హేయమును నికృష్టమును నగుటంజేసియే యయ్యది యపేక్షణీయకోటిలో నంత్యముగఁ దోసినట్లును వ్యక్తమగుచున్నది.

సాంఖ్యయోగములన్ననో జిజ్ఞాసువులకు ననపేక్షణీయములేయైనను వైశేషికాదితంత్రములవలె నత్యంత మనపేక్షణీయములు గావు. వేదాన్తవాక్యవిచారణావసరముసఁ బూర్వపక్షకక్ష్యయందు గ్రహించుటకుఁ దగుయుక్త్యతిశయముతో నొప్పుచు నయ్యవి వేదాంతములయందాదరాతిశయముతో నొప్పుచున్నవి. అంతియేగాక తమవాదములు వేదాంత సమ్మతములే యని వేదాంతములందుఁ బ్రామాణ్యమును వెల్లడిచేయుచున్నవి. వేదాన్తసిద్ధాంతమున కొంకింత సన్నిహితముగఁ దమవాదములఁ బ్రకటించుచున్నవి. తమవాదములను న్యాయవైశేషికాదులకంటె నెక్కుడు మంచియుక్తులతోఁ బోషించుకొనుచున్నవి. పురుషబుద్ధివైశద్యముతో నాలోచించిన సాంఖ్యబుద్ధివైశద్య మగ్రగణ్యమని

చెప్పవలయును. అయ్యది వేదాన్తములకు జోడించి విచారించినచో వేదాంతజ్ఞానముయొక్క యతిశయాప్రతిహతత్వములు సువ్యక్తమయ్యెడిని. దానంజేసి వేదాంతములయందలి ప్రామాణ్యమతిశయించును. కావున వేదాంతవాక్యవిచారణయందు సాంఖ్యయోగ వాదములు పూర్వ పక్షకక్ష్యోప యుక్తములుగ శిష్టులచే గ్రహింపఁబడుటంజేసి యయ్యవి వైశేషికాది తంత్రముల ట్లత్యంత మనపేక్షణీయములు గావు.

ధర్మమీమాంసాశాస్త్రము.

ధర్మ మీమాంసాశాస్త్రమునకుఁ 'బూర్వమీమాంస' యనెడి సుప్రసిద్ధ వ్యవహారము గలదు. ఈశాస్త్రప్రణేత జైమినిమహర్షి. ఈ మీమాంసాశాస్త్రముగూడ సాంఖ్యాదిదర్శనములవలె నొకదర్శనముగా గూడ నాపాతవ్యవహారమును గనుచున్నది. వేదాంతమీమాంసాశాస్త్రమునందుఁ గంఠోక్తిగ న్యాయ వైశేషిక సాంఖ్యయోగ దర్శనములును బౌద్ధ జైన పాశుపత పాంచరాత్ర తంత్రములును నిరసింపఁబడియున్నవి. నిరసింపఁబడిన దర్శనములు నిరసింపఁబడనిదర్శనములచే, దత్సజాతీయవాదములఁ బ్రదర్శించు మతాంతరములు గూడ నిరాకృతములే యగుచున్నవని నిర్వచింపఁబడియె. వేదాన్త దర్శనముయొక్క ప్రమాణభావమన్ననో సర్వవిధముల నంగీకరింపఁబడుచునే యున్నది. సాంఖ్య యోగదర్శనములన్ననో యప్రమాణములయ్యుఁ బూర్వపక్షకక్ష్యోప యుక్తములుగ మాత్రము గ్రాహ్యములుగ నిర్వచింపఁబడియె. దీని వలని ఫలితార్థమేమన—వేదాన్తము లత్యంత గ్రాహ్యములును నపేక్షణీయములును సాంఖ్యయోగము లన్ననో గ్రాహ్యములును ననపేక్షణీయములును వైశేషికాదితంత్రములన్ననో యత్యంతాగ్రాహ్యములును ననపేక్షణీయములును నగుచున్నవి. ఇఁక జైమినీయ దర్శనమనెడి ధర్మమీమాంసాశాస్త్రమన్ననో యీపై మూఁడు కక్ష్యలయందు నేకక్ష్యయం దంతర్భవించుననను విషయ మిచట నప్రస్తుత ప్రశంస యెంతమాత్రము కాదుగావున నద్దాని విషయ మొకింత విచారింతము.

సాంఖ్యయోగ దర్శనములును న్యాయవైశేషికములును నొకింత వేద ప్రామాణ్యము నంగీకరించుచున్నను వేదమునందలి పూర్వభాగ మునుగాని యుత్తరభాగమునుగాని ప్రధానముగాఁజేసికొని తమవాదము లను బ్రవర్తింపఁజేయలేదు. బుద్ధివైశద్యముచే లౌకిక న్యాయములను ననుసరించి యుక్త్యతిశయముతోఁ దమతమ వాదములను నెలకొల్పియు న్నారు. వేదములయందలి పూర్వకాండవాక్యములనుగాని యుత్తరకాం డమనెడి వేదాంతములయొక్క వాక్యములనుగాని విచారించి తదర్థమును స్పష్టమముగఁ బ్రబోధింప నించుకేనియు యత్నింపలేదు. దానంజేసి వేదా ర్థాభిలాషులకును వేదప్రామాణ్యబద్ధులకును నాతంత్రములతో నించు కేనియుఁ బ్రయోజనము లేకపోవుటచే నయ్యవి యనపేక్షణీయము లగు చున్నవి. వేదార్థాభిలాషులకును వేదప్రామాణ్యబద్ధులకును వేదాన్తమీ మాంసాశాస్త్రముచే వేదైకదేశమగు నుపనిషద్వాక్యార్థము మాత్రి ముపలబ్ధమగుచున్నది. పూర్వకాండార్థము నభిలషించువారలకు నుత్తర కాండార్థప్రతిపాదకమగు వేదాన్తమీమాంసాశాస్త్రి మెట్లు ప్రయోజన కారియో యాతీరుననే యియ్యది ప్రయోజనకారి యగుచున్నది. వేదా న్తమీమాంసాశాస్త్రిమును స్మరించినకృష్ణద్వైపాయనులు వేదమునందలి పూర్వకాండమునుగాని తదర్థమునుగాని యప్రమాణమనిగాని యగ్రా హ్యమనిగాని సాంఖ్యాది తంత్రముల్లు నిరసించినచో నట్టి నిరాసముచే జైమినీయదర్శనమునకుఁ గూడ నిరాసము గలుగవచ్చును. అట్లు నిరసిం పకపోవుట యట్లుండ వేదాన్తవాక్యార్థ నిర్ణయమునందు జైమినీయదర్శ నమునందలి న్యాయములను బ్రమాణములుగ సర్వత్ర దృష్టాంతీకరిం చి యుండుటచే శ్రీకృష్ణద్వైపాయనులకుఁ దమ వేదాన్తమీమాంసా శాస్త్రిమునందు నెట్టి ప్రామాణ్యము నాదరమున్నదో యట్టిప్రామా ణ్యభావము నాదరము ధర్మమీమాంసాశాస్త్రిమునందుఁ దప్పకయున్న దనియే సువ్యక్తమగుచున్నది. వేయేల! వేదాంతమీమాంసాశాస్త్రిము నందు జైమినిమహర్షి గూడ నొక మీమాంసకశ్రేష్ఠుఁడుగ బరిగణింపఁ బడి యాతని యభిప్రాయములుగూడ సుస్పష్టముగ నిర్వచింపఁబడియే

యున్నవి. దానంజేసి జైమినియందును జైమినికర్తృకంబగు ధర్మమీమాంసాశాస్త్రమునందును శ్రీకృష్ణద్వైపాయన భగవానులు పరిపూర్ణతాత్పర్యమును గల్గియున్నట్లు సువ్యక్తమగుచున్నది. కావుననే కల్యాదినుండి నేటివఱకు నీరెండు మీమాంసాశాస్త్రంబులును వైదిక ధర్మానుయాయులచేఁ బుష్కలమగు ప్రమాణభావముతో శిరసావహింపఁబడుచున్నవి. కావున జైమినికర్తృకమగు ధర్మమీమాంసాశాస్త్రము వేదాన్తమీమాంసాశాస్త్రమువలె వైదికధర్మానుయాయులకు నత్యంతము గ్రాహ్యమును నపేక్షణీయము నగుచున్నది— ఇయ్యదియే 'తత్తు సమన్వయాత్తే'ను నఖండ ప్రతిజ్ఞచేఁ దెలియవచ్చెడి విశేషము—

వేదాన్తవాక్య సమన్వయము.

స్పష్టబ్రహ్మలింగాధికారమనెడి యీ మొదటి పాదము విషయవైచిత్ర్యముచే మూఁడుభాగములుగాఁ బరగుచున్నదనియు నందుఁ జతుస్సూత్రి సర్వవేదాన్తసిద్ధాన్తమును బుష్కలముగను సప్రతిహతముగను దెలియఁజేయుచున్నదని చెప్పఁబడియె. ఇంతియకాదు ఈచతుస్సూత్రియన్ననో భృగువరుణసంవాదము, మైత్రేయీయాజ్ఞవల్క్యసంవాదము, శాకల్యయాజ్ఞవల్క్యసంవాద మనెడి మూడువేదాన్త ప్రకరణముల నాధారముగాఁ జేసికొని ప్రవర్తించుచున్నదని నిర్వచింపఁబడియె. ఇందు బ్రహ్మముజగద్యోని శాస్త్రయోని యానందము విజ్ఞానఘనమనియుఁ బ్రదర్శింపఁబడియె. ఏతద్విషయమే సర్వవేదాన్తతాత్పర్యమై నట్లు ప్రతిహతముగఁ బ్రతిజ్ఞ చేయఁబడియె. ఇఁక సర్వవేదాన్తము లేతద్విషయమునే బోధించుచున్నవని నిర్వహింపవలసిన బాధ్యత ప్రతిజ్ఞాత యందు న్నదిగదా! అట్టి ప్రతిజ్ఞానిర్వహణమునకై "ఈక్షతేర్నాశబ్ద" మ్మను సూత్రము మొదలు "అస్మిన్నస్యచతద్యోగంశాస్తి" యను సూత్రమువఱకుండు పదునైదుసూత్రములు సూత్రకారులచే స్మరింపఁబడినవి. ఈపదునైదు సూత్రములు "ఈక్షతేర్నాశబ్దం" 'ఆనందమయోఽభ్యాసాత్తే" ను రెండు సూత్రముల నధికారసూత్ర

ములుగాఁగల్గి రెండధికరణములుగా విభజింపఁబడినవి. అందు మొదటిది యీాక్షత్యధికరణము. ఈయధికరణము ఛాందోగ్యోపనిషత్తునందలి షష్ఠ ప్రపాఠకమగు శ్వేతకేతూద్దాలక సంవాదము జగత్కారణము విజ్ఞానస్వ రూపమని యుపదేశించుచున్నదనుటకుఁ బ్రవర్తించుచున్నది. ఏలయన నీసంవాదము జడమగుప్రధానము జగత్కారణముగా సూచించుచున్న దనిసాంఖ్యులు నిర్వచించుచున్నారు. ఈసంవాదమునందు బ్రహ్మశబ్దము గాని ప్రధానముగాని యెట్టి సందర్భమునను వినరాదు. కాని జగత్కా రణము సచ్ఛబ్దముచేఁ బ్రతిపాదింపఁబడి యున్నది. అట్టి సచ్ఛబ్దవా చ్యము విజ్ఞానమనిగాని యానందమనిగాని వివరింపఁబడి యుండలేదు. ఇంతియగాదు ఇంతకంటె మఱియెట్టి విశేషముతోఁగూడి వివరింపఁబడి యుండలేదు. ఆపాతదృష్టిచే జగత్కారణముగ మాత్రము దెలియు చున్నది. దానంజేసి జగత్కారణమును దమ యభీష్ట స్వరూపస్వభా వములతో, జిత్రింపఁదలంచు వారలెల్లరుఁ దమ యభీష్టసిద్ధికై యీ సంవాదము నాధారముగఁ జేసికొనుట సాంఖ్యుల కాలము మొదలు నేఁటివరకును సుప్రసిద్ధమగు నాచారముగఁ బరగుచున్నది. కావున బ్రహ్మవాదు లీప్రకరణమును దమ పూర్వపక్షులబారినుండి సంరక్షించు కొనవలయు బాధ్యత నీషష్ఠప్రపాఠకార్థనిర్వహణమునకై సమన్వయ సమయమునఁ దొలుతనే మీమాంసకాగ్రేసరులగు శ్రీకృష్ణద్వైపా యనులచేఁ జేకొనఁబడియె. ఇయ్యదియే యీాయధికరణ సందర్భము.

ఛాందోగ్యోపనిషత్తు

ఈయధికరణము ఛాందోగ్యోపనిషత్తుయొక్క షష్ఠప్రపాఠకపు టర్థనిర్ణ యమునకై స్మరియింపఁబడియెనని చెప్పఁబడియె. కావున నీప్రకరణము నుగూర్చి యొకింత వివరింప నవసరము గల్గుచున్నది.

ఛాందోగ్యోపనిషత్తు బ్రహ్మవాదులచేఁ బవిత్రతమంబుగ నెన్నఁ బడుచున్న పంద్రెండుపనిషత్తులలో నొకటియనియు నందు నీవేదాంత దర్శనమున సంశయకోటియందుఁ బ్రాముఖ్యమువహించిన యుపనిషత్తు

లబో నగ్రిగణ్యామనియు నిదినలలోఁ జెప్పఁబడియె. ఈఛాందోగ్యము సామవేదోపనిషత్తు. సామవేదమన్ననో శ్రీకృష్ణద్వైపాయనభగవానుల చేఁ దమ శిష్యవర్యుఁడగు జైమినిమహర్షికి ధర్మసంగ్రహమునకై యొప్ప గింపఁబడిన వేదము. జైమిని యీసామవేదసంగ్రహమునకై యద్దానిని వేయిశాఖలుగా విభజించి వేయిశాఖలతోనొప్పు బ్రాహ్మణసమూహ ముచే నధ్యయనము చేయించినట్లు సుప్రసిద్ధము. సామవేదమన్ననో వేద ములందు సర్వవిధముల నుపయోగమగనుటచే నయ్యది యయ్యాయి శాఖలవారిచే నధ్యయనము చేయఁబడి పుష్కలముగఁ బ్రచారము గని యున్నది. సామగాతలకు 'ఛందోగు' లను వ్యవహారము గలదు. అట్టి ఛందోగులచే నధ్యయనము చేయఁబడిన యుపనిషత్తు గావున నిద్దానికి 'ఛాందోగ్యమ'నుపేరు గల్గె. ఈయుపనిషత్తునందుఁ గ్రతువులయందు సామగానముచేయు విధానమంతయు సరహస్యముగ నుపదేశింపఁబడుటం జేసి సామగులందఱచే సర్వవిధముల నధ్యయనముచేయఁబడి పూర్ణత్వ ము నొందినది. ఈయుపనిషత్తెనిమిదధ్యాయములతో నొప్పుచున్నది. అందుఁ దొలియైదధ్యాయములయందును సామగానరహస్యము లుపదే శింపఁబడియున్నవి. మిగిలిన మూఁడధ్యాయములయందుఁ బుష్కలముగ బ్రహ్మవిద్య యుపదేశింపఁబడి యున్నది. బ్రహ్మవిద్యా ప్రకరణమున మొదటిది యయిీషష్ఠప్రపాఠకమునందలి శ్వేతకేతూద్దాలకసంవాదము. సామవేదము విపులప్రచారము గనియుండుటచేతను, దానితోపాటీయుప నిషత్తు ప్రచారమునుగల్గి యుండుటచేతను నితరోపనిషత్తులకంటె నీయు పనిషత్తునకు విపుల ప్రచారముగల్గి సర్వజనదృష్టుల నాకర్షించుటచే తను నిందలి విశేషము లెక్కుడు ప్రచారమునుగల్గి విశేష విశయముల కాల వాలమై వేదాంత మీమాంసయం దగ్రస్థానము నొందియున్నది.

శ్వేతకేతూద్దాలక సంవాదము.

అరుణపుత్రుండగు నుద్దాలకుండను బ్రహ్మర్షి తనపుత్రుండగు శ్వేతకేతువు పండ్రెండువత్సరముల వయస్సును బొందువఱకు గురుకుల

మునకు వెళ్ళకపోవుటచే నాతని బిలిచి "మనవంశమునందు వేదాధ్యాయనము గావింపని బ్రహ్మబంధువు లెవ్వరు నిదివఱలో లేరు. కావున నీవు నీబ్రహ్మచర్యము నాచరింపవలయు నని శాసింప 'వల్లె' యని గురుకులమునకుఁబోయి పండ్రెండువత్సరములు బ్రహ్మచర్యమునలిపి వేదాధ్యాయనము గావించి యిలుసేరెను. ఇల్లుసేరునప్పటికిఁ దనకంటె విద్వాంసులెవ్వరును లోకమున లేరనునంతటి గర్వముతోఁ జేరినట్లు గుర్తెఱింగిన తండ్రి వినయములేని విద్వాంసుఁ డభ్యుదయము నొందఁజాలడను నాశయముతోఁ బుత్రుండగు శ్వేతకేతువుతో నిట్లనియె "నీవు గొప్ప విద్వాంసునివలె విఱ్ఱవీగు చున్నావు. ఏవస్తుజ్ఞానముచే నిదివఱకు వినఁబడనిది వినబడునో చింతింపఁబడనిది చింతింపఁబడునో తెలియుఁబడనిది తెలియఁబడునో యట్టివస్తువునుగూర్చి ప్రశ్నించితివా యనియడుగ నట్టి వస్తువుండుట యప్రసిద్ధమని తలంచుచు నట్టి యాదేశమెట్లుండునని తండ్రిని మఱలఁ బ్రశ్నించెను. అపుడు తండ్రి యొకమట్టిముద్దయొక్క జ్ఞానముచే నామట్టియొక్క వికారములగు కుండ, మూకుడు, కూజా లోనుగాఁగల వికారముల జ్ఞాన మెట్లు గల్గునో, యొకలోహమణియొక్క జ్ఞానముచే లోహవికారములన్నియు నెట్లు దెలియఁబడునో యొక గోరుగల్లుచే సకలమగు నల్లని యినుముయొక్క జ్ఞానమెట్లుగల్గునో యాతీరుననే యాజ్ఞానము గల్గునని బోధించెను. అంత శ్వేతకేతు వావస్తువుయొక్క జ్ఞానము మా గురువులకు సరిగాఁ దెలిసియుండదు. తెలిసియుండిన వారు నాకుఁ దప్పక బోధించియే యుందురు. కావున నో మహానుభావా, నీవే యాయాదేశము ననుగ్రహింపుమని సవినయముగఁ దండ్రిని బ్రార్థించెను. అపుడు తండ్రి పుత్రుని యోగ్యతకు సంతసించి "సదేవ సోమ్యేద మగ్ర ఆసీదేకమే వాద్వితీయమ్"ను వాక్యమాదిగాఁగల గ్రంథముఁ జెప్పుటకు నుపక్రమించెను. ఈగ్రంథము "తద్ధాస్య విజిజ్ఞా వితి విజిజ్ఞావితి" యను వాక్యముతో ముగియుచున్నది. ఇయ్యది పదునైదు ఖండము లలోఁ నలరారుచున్నది. ఉపోద్ఘాతమొకఖండము. మొత్తముఛాందోగ్యముపష్ఠప్రపాఠకమంతయుఁబదునాఱుఖండములు. ఈపదునారు ఖండములు

తోనొప్పు శ్వేతకేతూద్దాలక సంవాదమను ప్రకరణము ప్రకృతమునను ఈక్ష త్యధికరణమునకు విషయము. ఇందు గమనింపదగు విషయమేమనగా ఈ ప్రకరణమునందలి "సదేవసోమ్యేద మగ్ర ఆసీదేకమే వాద్వితీయమ్" అను వాక్యమునందలి సచ్ఛబ్దముచేఁ దెలియవచ్చెడి జగత్కారణము పూర్వోక్తమగు బ్రహ్మమా లేక వేరొక వస్తువాయని. ఇటఁ గాపిలులగు సాంఖ్యులీసచ్ఛబ్దముచేఁ దమతంత్రమునఁ బ్రదర్శింపఁబడిన జగత్కారణమగు ప్రధానము వర్ణింపబడుచున్నదని పలుక నయ్యది యెంతమాత్రము సమంజసముగాదనియుఁ బూర్వోక్తమగు బ్రహ్మమే సచ్ఛబ్దముచే నుపదేశింపఁ బడుచున్నదనియు సహేతుకముగ నిరూపింప వేదవ్యాస భగవాను లీయేడు సూత్రములతో నొప్పునధికరణమును బ్రదర్శించు చున్నారు.

5. ఈక్షత్యధికరణము

ఈయధికరణము "ఈక్షతే ర్నా శబ్ద మ్మ"ను నధికార సూత్ర మాదిగాఁగల్గిన యేడుసూత్రములతో నొప్పుచున్నది. ఈయధికరణము నందుఁ దెలియవచ్చెడి యేడుసూత్రములందును "ఈక్షతే ర్నా శబ్దమ్" 'గౌణ శ్చే న్నాత్మశబ్దాత్' 'తన్నిష్ఠస్య చ మోక్షోపదేశాత్' స్వాప్యయాత్" అను నాల్గుసూత్రములును బ్రత్యక్షముగా ఛాందోగ్యషష్ఠప్రపాఠకమగు శ్వేతకేతూద్దాలకసంవాదముయొక్క యర్థనిర్ణయమునే సూచించుచున్నవి. "హేయత్వా వచనాచ్చ" యను సూత్రము వ్యతిరేకముఖముగఁ బ్రధానాదుల నిరసనమును సూచించుచున్నది. 'గతి సామాన్యాత్తు'ను సూత్రము ప్రకృతషష్ఠప్రపాఠకేతర సకలశ్రుతులయొక్క పరమ తాత్పర్యము జగత్తునకు చేతనకారణత్వమును బోధించుటయందే యను విషయమును సూచించుచున్నది. "శ్రుతత్వాచ్చ" యనుసూత్రము "విజ్ఞాన మానందం బ్రహ్మ" యని ప్రత్యక్షముగా బ్రహ్మమునకు స్వరూపమునుబోధించు సకలశ్రుతులను సూచించుచున్నది. దానినిబట్టి యీయధికరణముచే ఛాందోగ్యషష్ఠప్రకరణమునకేమి, తద్భిన్నములగు

ప్రకరణాంతరములం దన్ననేమి, "జన్మాద్యస్యయతః, శాస్త్రయోనిత్వా త్త్"ను సూత్రములచే సూచితములగు భృగువరుణసంవాదము మైత్రేయీయాజ్ఞవల్క్యసంవాదమను రెండుప్రకరణములచే నుపదేశింపఁబడిన విజ్ఞానానందరూపమగు బ్రహ్మాత్మయే సకలవేదాన్తములచే బోధింపఁబడి నదని ప్రదర్శింపఁబడుచున్నది.

ఏతదర్థము సూత్రార్థసందర్భముచే నొకింత ప్రదర్శింపఁబడుచున్నది. ప్రకరణసందర్భమునుబట్టియు వాదసందర్భమునుబట్టియు నీయధికరణమునం దధికారసూత్రమగు "ఈక్షతే ర్నా శబ్దమ్మ్"ను దానియందు సచ్ఛబ్దమును ప్రధానశబ్దము నధ్యాహార్యములు గావలయును. దానం జేసి సూత్రస్వరూపము, ఈక్షతేః నసత్ అశబ్దం ప్రధానం" అనిపరగు చున్నది. ఇచట 'సచ్ఛ'బ్దముచే శ్వేతకేతూద్దాలక సంవాదమునందు వినవచ్చెడి జగత్కారణమును గ్రహింపవలయును. ప్రధానశబ్దముచే సాంఖ్య పరికల్పితమగు జగత్కారణమును గ్రహింపవలయును. 'అశబ్ద'మనఁగా శబ్దముచేఁ బ్రతిపాదింపఁబడనిది యనియర్థము. "ఈక్షతే"యన నీక్షితృత్వము వినవచ్చుటవల నని యర్థము. నఞ్ పదముచే నిషేధార్థము గ్రహింపవలయును. కావున సూత్రార్థము, అశబ్దమగు ప్రధానము సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణ మెంతమాత్రము గాదు. ఏలయన, సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణమునకు నీక్షితృత్వము వినవచ్చుటవలనని. ఇట ప్రధాన మనునది యశబ్దమని సూత్రకారులచేఁ బ్రతిజ్ఞ సేయబడుచున్నది. అశబ్దమనఁగా వేదముచేఁ బ్రతిపాదింపఁబడనిది. వేదమునందు వినఁబడనిదని యర్థము. వేదమునందుఁ బ్రధాన మనెడిశబ్దమే వినఁబడుట లేదా! వినఁబడిన నాశబ్దము నశబ్దమనుట యెట్లనినచోఁ జెప్పఁబడుచున్నది. వేదమునందుఁ బ్రధానమను శబ్దము వినఁబడ లేదనికాదు. ఇక నేమనిన జగత్తుయొక్క కారణము వినఁబడు స్థలములందు జగత్కారణముగా బోధించునట్లు వినఁబడలేదని సకలవేదకోవిదులగు శ్రీకృష్ణద్వైపాయనుల యాశయమని మనము గ్రహింపవలయును. ఇంతియకాదు.

జగత్కారణత్వము బోధించుస్థలములందు జగత్కారణము
ప్రధానము వినఁబడుచున్నట్టుల నొకశ్రుతియందును గపిలుఁడు
నేఁటివఱకుఁ బ్రబలిన సాంఖ్యులలో నెవ్వఁడును బ్రధాన
సూత్రకారప్రతిజ్ఞాతిశయమును గ్రహించుటకు సంశయించు
కారణ మొక్కటియును లేదు. కావునఁ బ్రధానము సర్వదా
శబ్దమే యగుచున్నది. పోనిమ్ము ప్రకృతమునందలి సచ్ఛబ్దమునకు
జగత్కారణము ప్రధానమునకు సమానములగు లక్షణములుగా
యుండినచో నీసచ్ఛబ్దమును బ్రధానమునకుఁ బర్యాయనామముగా
ప్రధానము జగత్కారణమేయని సిద్ధించునట్లు [illegible]
గల్గునేమో యనిన సూత్రకారుండు గ్రహించి [illegible]
కారులు "ఈక్షతేః" యను సూత్రమును [illegible]
అనఁగా జగత్కారణముగ వినవచ్చు సచ్ఛబ్దవాచ్యమునకు [illegible]
వినవచ్చుటచే నయ్యది సర్వవిధములఁ జేతనము [illegible]
తనము స్వరూపముగాఁ గలిగినదియు గుణసామ్యావస్థ [illegible]
గల్పింపఁబడినట్టియుఁ బ్రధానమును [illegible]
మెంతమాత్రము గాదు. ఏలయన [illegible]
వము. అయ్యది యచేతనమునందుఁ దలఁపఁబడదు. కావున
మగు ప్రధాన మెంతమాత్రము సచ్ఛబ్దవాచ్యము గాదు.
సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణమునకీక్షితృత్వము [illegible]
యన నందులకు సందేహమేమి? శ్రుతి "సదేవ సోమ్య [illegible]
దేకమే వాద్వితీయమ్"ని (6-2-7) [illegible] "[illegible]
బహుస్యాం ప్రజాయేయేతి, తత్తేజోఽసృజత" ([illegible]
అనునది వినవచ్చుచున్నదిగదా? ఈ శ్రుతియందు [illegible]
మగు నామరూపవ్యాకృతమగు జగత్తుత్పత్తికి [illegible]
రూపముగానుండి పిమ్మట సదనది—'అహం బహుస్యాం'—
బహుభంగుల నయ్యెదనని సంకల్పించి [illegible]
దేజము మొదలుగాఁ గల జగత్తు నంతయు సృజించినట్లు [illegible]

వినవచ్చుచున్నది. ఇంతియకాదు. ఈప్రకరణవిశేషమున "సయఏషోఽణి మైతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో" యని బహుదృష్టాన్తపురస్సరముగఁ దొమ్మిది పర్యాయము లుపదేశింపఁ బడినట్లు దెలియబడుచున్నదిగదా! ఇట్టి యుపదేశవిశేషముచే సచ్ఛబ్దవాచ్యము జగత్కారణము మైత్రేయీబ్రాహ్మణమున వినవచ్చెడి యాత్మశబ్దముచేఁ బరామర్శింపఁబడి జిజ్ఞాసువైనచేతనుఁడగు శ్వేతకేతువునకు స్వరూపముగ నుపదేశింపఁబడుటచే నీసచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణము విజ్ఞానానందము స్వరూపముగాఁగల బ్రహ్మాత్మయేయని తెలియనగును. దానంజేసి ఛాందోగ్యషష్ఠ ప్రపాఠకము ప్రదర్శించు విశేషము చతుస్సూత్రియందుఁ బ్రదర్శింపఁబడిన విశేషముతో నైక్యమే పొందుచుండుటంజేసి సమన్వయసూత్రముచేఁ బ్రతిజ్ఞచేయఁబడిన వేదాన్తసమన్వయము సిద్ధించుచున్నదని స్పష్టముగఁ దెలియుచున్నది. ఇయ్యదియే యీక్షత్యధికరణతాత్పర్యవిశేషము.

6. ఆనందమయాధికరణము

"జన్మాద్యస్యయత" యను సూత్రము మొదలుగాఁగల్గి "శ్రుతత్వాచ్చ" యను సూత్రమంతముగాఁగల్గిన సూత్రనిచయముచే నుదాహరింపఁబడిన వేదాన్తవాక్యములవలన జగద్యోని శాస్త్రయోనియునగు సద్బ్రహ్మాత్మ విజ్ఞానానందఘనమని న్యాయపూర్వకముగఁ బ్రతిపాదింపఁబడియె. ఆబ్రహ్మమే సర్వప్రాణులకు స్వరూపమగు నాత్మయనియు నిర్వచింపఁబడియె. ఇట్టి నిర్ణయమే వేదాన్తశాస్త్రముచేఁ బ్రతిపాదింపఁబడుచున్నదని సమన్వయసూత్రముచేఁ బ్రతిజ్ఞచేయఁబడియెను. ఇది యిట్లుండఁ దైత్తిరీయోపనిషత్తునందలి బ్రహ్మవల్లియందు "సవాఏషపురుషోన్నరసమయ" యను వాక్యముమొదలు "తస్మాద్వా ఏతస్మా ద్విజ్ఞానమయాత్, అన్యోఽన్తరఆత్మా విజ్ఞానమయ" యనువాక్యమువఱకుఁగల గ్రంథముచే నన్నమయము ప్రాణమయము మనోమయము విజ్ఞానమయ మని నాలుగాత్మలు క్రమముగా నుపదేశింపఁబడి పిమ్మట నాయీవిజ్ఞాన

మయమగు నాత్మకంటె వేఱగునట్టియు నాంతరమగునట్టి యాత్మ యా
దమయమని చెప్పఁబడుచున్నది. ఎట్లనిన "తస్మాద్వా ఏతస్మా ద్విజ్ఞా
మయా దన్యోఽన్తర ఆత్మాఽఽ నందమయః। తే నైషపూర్ణః। సవా
ఏషపురుష విధఏవ। తస్య పురుషవిధతాం। అన్వయం పురుషవిధః। తస్య
ప్రియమేవ శిరః। మోదో దక్షిణః పక్షః ప్రమోదఉత్తరః పక్షః। ఆనం
ద ఆత్మా । బ్రహ్మపుచ్ఛంప్రతిష్ఠా। తద ప్యేషశ్లోకో భవతి" యని
ఈవాక్యమునందు "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యని బ్రహ్మమానందమ
యునికి పుచ్ఛరూపమగు నొకయవయవముగ వినఁబడుచున్నది. ఇట్లు
వినవచ్చెడి బ్రహ్మము సర్వవేదాన్తములచే నుద్ఘోషింపఁబడు బ్రహ్మమా
లేక వేఱొకటియా యను విచికిత్సగలుగ నీబ్రహ్మ మీబ్రహ్మవల్లియం
దు "బ్రహ్మ విదాప్నోతి పరమ్మ"ను బ్రహ్మసూత్రముచేఁ బ్రక్రమింప
బడినట్టియు "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" యను మంత్రముచే
వ్యాఖ్యాతమగునట్టి బ్రహ్మమే గాని వేఱొండుగాదని బ్రదర్శింప నీయ
ధికరణము స్మరింపఁబడుచున్నది. ఈ యధికరణమునందు "ఆనందమ
యోఽ భ్యాసాత్ 1. వికారశబ్దా న్నేతి చే న్నప్రాచుర్యాత్ 2. తద్ధేతు
వ్యపదేశాచ్చ 3. మాంత్రవర్ణిక మేవచ గీయతే 4. నేతరోఽ నుపప
త్తేః 5. భేద వ్యపదేశాచ్చ 6. కామాచ్చ నానుమానాపేక్షా 7. అస్మి
న్నస్యచ తద్యోగంశాస్తి 8" యను నెనిమిది సూత్రములతో నొప్పు
చున్నది. అందు మొదటిసూత్ర మధికారసూత్రము. మిగిలిన యేడు
సూత్రములును గుణసూత్రములు. అందుఁ దొలిమూఁడు సూత్రములు
నధికారసూత్రముచేఁ బ్రతిపాదింపఁబడు సిద్ధాంతమునకుఁ బరిపోషకము
లగు న్యాయవిశేషమును బ్రదర్శించునవి. మిగిలిన నాల్గుసూత్రములన్ని
నో మతాంతరులచే నిందుఁజొప్పింపఁబడిన కువాదమును నిరసింప స్మరిం
పఁబడినవి.

ఇక నధికారసూత్రార్థ మొకింత ప్రదర్శింపఁబడుచున్నది. ఈసూ
త్రమునందు బ్రహ్మశబ్ద మనువృత్తము గావలయును. దానంజేసి సూత్ర

స్వరూపము "ఆనందమయః బ్రహ్మఅభ్యాసాత్" ని తేలుచున్నది. ఆనందమయ శబ్దముచే, "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యను నది యుప లక్షిత మగుచున్నది. "అభ్యాసాత్" బ్రహ్మశబ్దమే తఱచుగా వినఁ బడుటవలన నని యర్థము. అనఁగా బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యను వాక్యముచే వేదాంతములందు వినవచ్చెడి బ్రహ్మమే దెలియవచ్చు చున్నది. ఏలయన బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా యను వాక్యమునకుఁ బిమ్మట వినవచ్చెడి శ్లోకమునందు బ్రహ్మశబ్దము రెండుపర్యాయములు వినఁ బడుచున్నది. ఇక "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యన నానందమయునకుఁ బుచ్ఛమువలెఁ బ్రతిష్ఠాభూతమగు బ్రహ్మమని యర్థమును గ్రహింపవల యును. అనఁగా నానందమయునితోఁ గూడిన సకల వికారరూపమగు జగమున కాధారమగు బ్రహ్మమని యర్థము. బ్రహ్మము సకలజగము నకుఁ గారణమై యాధారమగునట్లు సకలవేదాంతములకుఁ దాత్పర్యము గదా! అట్టి బ్రహ్మమే యీ "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యని యుప దేశింపఁబడుటచే నీబ్రహ్మవల్లియందు సూత్రముచేఁ బ్రక్రాంతముచేయఁ బడినట్టియు మంత్రముచే వ్యాఖ్యానము చేయఁబడినట్టి సత్యము జ్ఞాన మనంతమునగు బ్రహ్మమే యీ "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యను వాక్యముచే ననువదింపఁ బడుచున్నదని యధికారసూత్రతాత్పర్యము. ఇచట సూత్రకారులచే "ఆనందమయ" యని యానందమయుఁడే నిర్వ చింపఁబడుచుండ నిర్వచింపఁబడిన యానందమయుని బ్రహ్మముగా గ్రహించుటకు మాఱుగ నానందమయ శబ్దముచే "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యను వాక్యమునందలి బ్రహ్మమును గ్రహించుట యెట్లు? అట్లైనచో సూత్రవిరోధము గలుగదా? యనినచో నీయానందవల్లియొక్క తత్త్వము నొకింత విచారించినచో నియ్యదియే సువ్యక్త మయ్యెడిని- అదెద్దియన-

ఆనందవల్లియందుఁ దొలుత సకలవేదాంతసార సంగ్రహభూత మగు "బ్రహ్మవి దాప్నోతి పరమ్మ"ను బ్రహ్మసూత్రముపదేశింపఁబడి

యున్నది. పిమ్మట నాసూత్రవ్యాఖ్యాన రూపమగు "సత్యం జ్ఞా
మనంతం బ్రహ్మ, యోవేదనిహితం గుహాయాం పరమే వ్యోమన్
సోఽశ్నుతే సర్వాన్ కామాన్, సః బ్రహ్మణా విపశ్చితేతి" యను
మంత్రము ప్రదర్శింపఁబడుచున్నది. సూత్రమునందలి బ్రహ్మశబ్ద వి
మంత్రమునందు "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ"యని వ్యాఖ్యానమ
గావింపఁబడుటచే "సత్యం జ్ఞానం అనంత"మ్మను పదములు బ్రహ్మ
మునొక్క స్వరూపలక్షణములని సుస్పష్టము. మంత్రముచే నట్టిబ్రహ్మ
మునకు నుపలబ్ధిస్థానముగ గుహాయందలి యుత్కృష్టమగు నాకా
మనఁగా దహరాకాశము పరిదర్శింపఁ బడుచున్నది. అట్లు బ్రహ్మము
గుహాయందున్నట్లు దెలిసికొనినవాఁ డుత్కృష్టపురుషార్థము నొందు
నని "సోఽశ్నుతే" యను మంత్రముచేతను సూత్రముచేతనుగూడ
జెప్పఁబడియున్నది. ఇట్లు శ్రుతిసూత్రములచే దెలిసికొనఁ బడవలయు
నని బోధింపఁబడిన బ్రహ్మమును బోధింప "తస్మాద్వా ఏతస్మా దాత్మ
న" యను వాక్యమాదిగాఁగల బ్రాహ్మణము పరగుచున్నది. ఈబ్రా
బ్రాహ్మణమునం దన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమ యానం
దమయములను నైదాత్మలు వివరింపఁబడి యున్నవి. అందానందమ
యాత్మ "తస్య ప్రియమేవ శిరః, మోదో దక్షిణః పక్షః, ప్రమోద
ఉత్తరః పక్షః, ఆనంద ఆత్మా, బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యని వర్ణిం
పఁబడియున్నది. ఇట్టిస్థితియందు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ని
యుపక్రమింపఁబడినట్టియు "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" యను
మంత్రముచే వ్యాఖ్యానముగావింపఁబడినట్టి బ్రహ్మమే యానందమయుని
పుచ్ఛముగను బ్రతిష్ఠగను జెప్పఁబడుచున్నదా లేక యీ బ్రహ్మశబ్ద
ముచే వేఱొక విషయముద్దేశింపఁబడుచున్నదా యను విశయమునకు
సర్వవిధముల నవకాశము గలుగును గాని యానందమయుఁడు బ్రహ్మ
మా లేక వేఱొకటియా యను సందేహము గలుగుట కెంతమాత్ర
మవకాశములేదు. ఏలయన నానందమయుఁ డన్నమయాది ప్రవాహాస
తితుఁ డగుటంజేసి తత్తుల్యుఁడే యని సుకరముగ గ్రహింపనగును. అనఁగ

దమయుఁడు బ్రహ్మమా కాఁడా యను విచికిత్స గల్గినచో నన్నమయా దులకుఁగూడ నిట్టి విచికిత్సగల్గుటకు నవకాశముగల్గును. కావున నట్లు దలంప వీలులేదు. ఆపాతదృష్టిచే నానందమయుని కవయవముగాఁ దెలియవచ్చెడి బ్రహ్మమునుగూర్చి సందియము గలుగుట యుక్తమే యగును.

ఇఁక నిది యిట్లుండ నిగమనశ్లోకమున ననఁగా "అసన్నేవ సభవతి"యను మంత్రమున బ్రహ్మము సామాన్యముగ రెండు పర్యాయములుచ్చరింపఁబడి యున్నది. ఇఁక నానందమీమాంసయందు "సపకో బ్రహ్మణ ఆనంద" యని మఱియొక బ్రహ్మము వినవచ్చుచున్నది. "యతో వాచో నివర్తన్తే "యను నుపసంహారశ్లోకమున "ఆనందం బ్రహ్మణో విద్వాన్న"ని వేఱొక శబ్దము వినవచ్చుచున్నది. ఇంతియ గాదు. విజ్ఞానమయ వివక్షయందలి నిగమన శ్లోకమగు "యతో వాచో నివర్తన్తే," యను దానియందుఁ గూడ నొక బ్రహ్మశబ్దము వినవచ్చుచున్నది. ఇట్లీ వల్లియందు వినవచ్చెడి యెనిమిది బ్రహ్మశబ్దములు నొకే యర్థమున వినియోగింపఁబడినవా లేక "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యను నధిమాత్రము వేఱొక యర్థమున వినియోగింపఁబడినదా యను సంశయము గల్గుట కవకాశము గలదు. అట్టి సందేహమునందీ బ్రహ్మశబ్దము స్వప్రధానముగ నుపదేశింపఁబడుచున్న దను నర్థమును బోధింపఁ దలంచిన సూత్రకారులు సూత్రము నెట్లు రచియింపవలయును? సంశయాస్పదమగు బ్రహ్మశబ్దముగావున "బ్రహ్మభ్యాసాత్త"ని సూత్రమును రచియింపవలయును గదా! అట్లు సూత్రమును రచియించినచో నీబ్రహ్మశబ్దముపనిషత్తులయందుఁ బలుతావుల వినంబడుటంజేసి [illegible]ను నుద్దేశించి యీ సూత్రమురచింపఁబడినను ననివార్యమగు [illegible]గల్గును. అట్టి విప్రతిపత్తి నివారించి విషయమును సుబోధముచేయ నభిమతమగు బ్రహ్మశబ్దమునకు నతిశయమగు సన్నిధియందుండుటంజేసి యానందమయశబ్దము నుపలక్షణముగా గ్రహించి "ఆనందమయోఽభ్యాసాత్త" ను సూత్రరచనమును గావించియున్నారు. ఇంతియగాదు

"అభ్యాసాత్" ను హేతువాదక పదముచేఁగూడ నానందమయశబ్దముపలక్షకమే యని గ్రహింపవలయును. ఏలయన నానందమయశబ్దమునకుత్తరగ్రంథమున నెచ్చటను నభ్యాసము వినఁబడక బ్రహ్మశబ్దమునకే యభ్యాసము వినవచ్చుచున్నది. ఇట్టివిశేషమును గ్రహింపఁజాలక యుత్తరాధికరణములయందు స్మరింపఁబడిన యంతరాకాశప్రాణశబ్దములట్లానందమయశబ్దముగూడ స్వార్థమునందే ప్రయోగింపఁబడినదను భ్రమచే నీసూత్రమునందు బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసి వృత్తికారాదులానందమయుడే బ్రహ్మమను నర్థమునకుఁ బాల్పడిరి. కావున నీసూత్రమునకు "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యనునదియే విషయవాక్యమని గ్రహింపవలయును.

ఇక "నేతరోఽనుపపత్తేః" యను సూత్రమాదిగాఁగల నాల్గుసూత్రములును బరపక్షనిరాకరణమునకు స్మరింపఁబడినవని చెప్పఁబడియె. ఇచట నుద్దిష్టమగుపరపక్ష మీక్షత్యధికరణసాన్నిధ్యముచే సాంఖ్యమతమే గ్రహింపఁబడుచున్నది. ఇచట నుద్దిష్టమగు బ్రహ్మము విజ్ఞానస్వరూపమేయని ప్రదర్శింప సాంఖ్యుఁడు తనతంత్రమునందు గల్పింపఁబడిన యసంగచిద్రూపుఁడగు పురుషుఁడే యీబ్రహ్మముచే నభిప్రేతుఁ డగుచున్నాఁడని తలంప నట్టి పురుషు డెంతమాత్ర మీబ్రహ్మవల్లిచే నభిప్రేతుఁడుగాఁడని యీసూత్రములు స్మరింపఁబడుచున్నవి. అందుముఖ్యసూత్రము "నేతరోఽనుపపత్తేః" యనునది. ఈసూత్రమున బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసిన, "నేతరోబ్రహ్మఅనుపపత్తేః" యని సూత్రరూపము సిద్ధించును. ఇతరః సాంఖ్యతంత్రమునఁ గల్పితుఁడగు నసంగచిద్రూపుఁడగు పురుషుఁడు, నబ్రహ్మ వేదాంతములందు వినవచ్చెడి బ్రహ్మ మెంతమాత్రము గాఁడు. ఏల యనఁగా, అనుపపత్తేః వేదాంతములయందు బ్రహ్మమునకు వినవచ్చెడి జగద్యోనిత్వశాస్త్రయోనిత్వములు సాంఖ్యతంత్ర ప్రకల్పిత పురుషున కెంతమాత్రము సరిపోవని సూత్రార్థము. సాంఖ్యతంత్రకల్పితుఁడగు నసంగచిద్రూపపురుషుఁడు

జగద్యోని యనిగాని శాస్త్రయోని యనిగాని సాంఖ్యునిచే నెంతమా
త్రము ప్రతిపాదింపఁబడలేదు. కావున నట్టి పురుషుఁడే బ్రహ్మ మెంత
మాత్రము గాఁడని యభిప్రాయము. ఇంతియకాదు. "భేద వ్యపదే
శాచ్చ" సాంఖ్యతంత్రమున బురుషులకు భేదవ్యపదేశము చేయఁబడి
నానాత్వ మంగీకరింపఁబడుటచే సజాతీయ విజాతీయ స్వగత భేదశూ
న్యమగు బ్రహ్మము పురుషుఁ డెంతమాత్రముగాఁదని యభిప్రాయము
ప్రసంగాను ప్రసక్తి వశమున నీప్రకరణమున నభీష్టమగు జగత్కారణము
ప్రధాన మెంతమాత్రము గాదని— "కామాచ్చ నానుమా నాపేక్షా"
యను సూత్రముచే వారింపబఁడుచున్నది. ఎట్లన— బ్రహ్మపుచ్ఛాధి
కారమున "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ" యను శ్రుతి
యందు, కామాత్- కామయితృత్వమువినఁబడుటవలన, న-అనుమానా
పేక్షా-ఆనుమానికమగు ప్రధానమున కవకాశ మెంతమాత్రము లేదని
సూత్రార్థము. ఈసూత్రమునం దనుమానశబ్దముచే సాధింపఁబడినయనఁగా
నానుమానికమగు ప్రధానమును గ్రహింపవలయును. సూత్రకారులు
"అశబ్దమ్మ" ని తమచేఁ బ్రతిజ్ఞ సేయఁబడిన ప్రధానముయొక్క వస్తు
గతి సువ్యక్తముగాఁగ నద్దానిని దమశాస్త్రమునందు ననుమానమనియు
నానుమానికమనియుఁ బేర్కొనియున్నారు. ఇట్లు ప్రధానమును నా
మాంతరములచే స్మరించుటచే శ్రీకృష్ణద్వైపాయన భగవానులకుఁ
బ్రధానశబ్దము స్మరణీయముగూడఁ గాదనునభిప్రాయ మున్న ట్లర్థాక్షిప్త
మగుచున్నది. దానిఁబట్టి స్మరణీయముగాని ప్రధానమును బ్రదర్శించు
తంత్రమునుగూర్చి సూత్రకారుల యభిప్రాయ మెట్లుండునో చెప్పఁబని
లేదు. ఈబ్రహ్మవల్లియందు బ్రహ్మముకంటె వేఱగు జీవుఁడు వినఁబ
డుటలేదా అట్టి జీవుఁడే యేల పురుషుఁడు కాఁగూడదా ? యన నా
పురుషుఁ డెంతమాత్రము గాఁడనియు బ్రహ్మము గూడఁ బ్రధానము
గాదనియు సాంఖ్యతంత్రోక్తమగు వస్తుద్వయము నొక్కపెట్టున "అస్మి
న్నస్యచ తద్యోగం శాస్తి" యని వారించుచున్నారు. అస్మిన్-ఈ
బ్రహ్మమునందు, అస్య- ప్రతిబుద్ధుఁడగుజీవునకు తద్యోగం — బ్రహ్మ

భావాపత్తిరూపమగు ముక్తిని, శాస్త్ర— (ఈప్రకరణము) శాసించుచున్నది. కావున నీప్రకరణమున సాంఖ్యతంత్రోక్తములగు ప్రధానముగాని పురుషుఁడుగాని వినఁబడలేదని యభిప్రాయము. ఏలయన సాంఖ్యతంత్రమున బ్రహ్మభావాపత్తిరూపమగు ముక్తి యెంతమాత్రము నిరూపింపఁబడలేదు.

ఉత్తర గ్రంథ ప్రవృత్తి

పైదానియందు బ్రహ్మస్వరూపము నిర్విశేషమగు నానందమని నిర్ధారణచేయఁబడి యున్నది. బ్రహ్మవల్లియందుఁగూడ బ్రహ్మస్వరూపమానందమేయని నిర్వచింపఁబడుచున్నది. ఇట్లు తైత్తిరీయోపనిషత్తునందలి భృగువల్లి యానందవల్లి యను రెండుప్రకరణములుగూడ బ్రహ్మమానందమే యనియు నట్టి యానందస్వరూపమే సత్యజ్ఞానానంత శబ్దములచేఁగూడ వ్యక్తీకరింపబడుచున్నదనియుఁ దెలియవచ్చెడిని. ఇంతియగాదు. అట్టి బ్రహ్మము దానేయని తెలిసికొనుటయే బ్రహ్మభావాపత్తిరూపమగు మోక్షమని సువ్యక్తమయ్యెడిని. మైత్రేయీబ్రాహ్మణమున వినవచ్చెడి యాత్మశబ్దమును శ్వేతకేతూద్దాలకసంవాదమున వినవచ్చెడి సచ్ఛబ్దమును బ్రహ్మశబ్దమునకుఁ బర్యాయపదములే యని శాస్త్రయోనిత్వాధికరణముచేత నీక్షత్యధికరణముచేతను సిద్ధాంతముచేయఁబడియె. దానంజేసి యిదియే సకలవేదాంతసారసంగ్రహమగు రహస్యమని సూత్రకారులు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" యను సూత్రము మొదలు "అస్మిన్నస్యచ తద్యోగంశాస్తి" యనునాసూత్రమువఱకుండు పందొమ్మిది సూత్రములచేఁ బూర్వపక్షనిరసనపూర్వకముగఁ బ్రబోధము గావించియున్నారు. ఇట్టి విషయమునఁ బ్రదర్శింపఁబడిన ప్రకరణములకంటె వేఱగు వేదాంతప్రకరణములందు జగత్కారణ మీయానందశబ్దములచేతనే నిర్వచింపఁబడియున్నదా, లేక శబ్దాంతరములచేగూడ నిర్వచింపఁబడియున్నదా? జగత్కారణము సత్యము జ్ఞాన మానందమను నిర్విశేషస్వరూపముచేతనే బోధింపఁబడి యున్నదా? లేక మఱియెద్దియేని సవిశేషరూపముచే నుపదేశింపఁబడుచు

న్నదా? అట్లయిన సర్వవేదాన్తసమన్వయ మెట్లు? అనఁగాఁ జెప్పఁబడు
చున్నది. విద్యావిద్యా విషయభేదముచే బ్రహ్మము నామరూపభేదో
పాధివిశిష్టము, తద్విపరీతముగ సర్వోపాధివివర్జితమనియు ద్వివిధముగ
వినవచ్చుచున్నది. అందు నవిద్యావస్థయందు బ్రహ్మమున కుపాస్యోపా
సకాదిలక్షణమగు సర్వవ్యవహారము ఘటించుచున్నది. స్థావరజంగమ
భేదముచేఁ బరిదృశ్యమానమగు సర్వభూతములందు నొక్కటియే యగు
సద్బ్రహ్మాత్మ గూఢముగనుండినను జిత్తోపాధివిశేషతారతమ్యమువలనఁ
గూటస్థమును నిత్యము నేకరూపమునగు నాత్మకు దారతమ్యముచే
నైశ్వర్యశక్తివిశేషములు వినవచ్చుచున్నవి. ఎచ్చటెచ్చట విభూత్యాద్య
తిశయము దెలియవచ్చుచున్నదో యయ్యది బ్రహ్మముగ నుపాసింపఁ
బడవలయునని యుపదేశింపఁబడుచున్నది. ఈతీరున వినవచ్చెడి ద్వైరూ
ప్యమునందు నిర్విశేషమగు నాత్మజ్ఞానము సద్యోముక్తికారణమయ్యును
నుపాధివిశేషసంబంధముచే నుపదేశింపఁబడియు నుపాధిసంబంధవిశేషము
లేని పరాపరవిషయభావముచే సందేహింపఁబడి, యనఁగా విశయవిష
యత్వమొందింపఁబడి వేదాంతవాక్యములయొక్క తాత్పర్యపర్యాలో
చనముచే నిర్ణయింపఁబడును. ఇట్లు బ్రహ్మ ముపాధిసంబంధము నపే
క్షించుటచే నుపాస్యముగను నుపాధిసంబంధనిరసనముచే జ్ఞేయముగను
వేదాన్తములం దుపదేశింపఁబడినదని యుత్తరగ్రంథము ప్రవర్తించుచు
న్నది. ఉత్తరగ్రంథ మనఁగా "అంతస్తద్ధర్మోపదేశాత్"ను సూత్రము
మొదలు "ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతాః" యను సంతవఱ
కుండు గ్రంథము అనఁగా నధ్యాయపరిసమాప్తివఱకుఁగల గ్రంథ
మని యాశయము. అందు "అంతస్తద్ధర్మోపదేశాత్" నుసూత్ర
మాదిగాఁగల్గి జీవముఖ్యప్రాణలింగాన్నేతి చేన్నోపాసా త్రైవిధ్యా
దాశ్రితత్వాది హతద్యోగాత్" ను సూత్రమంతముగాఁగల పండ్రెండు
సూత్రములతో నొప్పెడి యైదధికరణములును స్పష్టబ్రహ్మలింగాధికార
ములతో సంబంధించియుంటచే నీపాదమునందలి మూఁడవభాగముగా
నియ్యది యలరారుచున్నది.

7. అంతరధికరణము

ఈయధికరణము "అన్తస్త ద్ధర్మోపదేశాత్, భేద వ్యపదేశా చ్చాన్యః" యను రెండుసూత్రములతో నొప్పుచున్నది. అందు మొదటిదియగు నధికారసూత్రమునందు బ్రహ్మశబ్దమున కనువృత్తి చేయఁగా నయ్యది, "అంతః బ్రహ్మ తద్ధర్మోపదేశాత్"ను స్వరూపముగలదిగా నగును. అనఁగా నంతశ్శబ్దవాచ్యుఁడగు పురుషుఁడు బ్రహ్మమే, ఏలయన నీయంతశ్శబ్దవాచ్యునకు బ్రహ్మధర్మము లుపదేశింపఁబడి యుండుటవలననని సూత్రార్థము. ఇక సంశయాస్పదుఁడై సూత్రకారునిచే బ్రహ్మముగా నిర్దేశింపఁబడిన యన్తశ్శబ్దవాచ్యుఁ డేవేదాంతప్రకరణమున వినఁబడుచున్నాఁడో యాప్రకరణ మీయధికరణమునకు విషయమగుచున్నది. ఛాందోగ్యోపనిషత్తునందలి మొదటిప్రపాఠకమునందలి యుద్గీథోపాసనాప్రకరణమందు నాఱేడుఖండములలో వినవచ్చెడి యన్తశ్శబ్దవాచ్యుని స్వరూపబోధకవాక్యము లిచట విషయవాక్యములు. అవియెవి? "అథయ ఏషో ఽన్తరాదిత్యే హిరణ్మయఃపురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రు ర్హిరణ్యకేశ ఆప్రణఖా త్సర్వఏవసువర్ణః" 'తస్య యథాకప్యాసం పుండరీకమే వాక్షిణీ తస్యోదితినామ సఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదిత ఉదేతిహ వై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవంవేద' 'ఇత్యధిదైవతం' (ఛాం. 1,6,7,8) 'అథా ధ్యాత్మమ్' 'అథ య ఏషోఽన్తరక్షిణి పురుషో దృశ్యతే (ఛాం 1-7-1-5) యనునవి. ఈవాక్యముల తాత్పర్యమేమనఁగా— ఆదిత్యమండలమునందునే యీపురుషుఁడన్తశ్శబ్దవాచ్యుఁడును జ్యోతిర్మయుఁడును తేజోమయములగు మీసములుగలవాఁడును జ్యోతిర్మయకేశుఁడును నఖాగ్రపర్యంతము జ్యోతిర్మయమగు దేహముగలవాఁడు నగుపురుషుఁడు కనఁబడుచున్నాఁడో యాతనికిఁ గపిపృష్ఠముతోఁ దుల్యమగు నెఱుపుతోఁ గూడిన పద్మములవంటి నేత్రములుగలవు. ఈయన్తశ్శబ్దవాచ్యుఁడు సకలకర్మలనుండి మీఁదుగాఁ బోయినవాఁడు గావున నీతనికి "ఉత్"ని పేరుగలదు. ఎవ్వఁ డేరీతిఁ దెలిసికొనుచున్నాఁడో,

వాఁడుగూడ సమస్తపాపములనుండి దాఁటిపోవుచున్నాఁడు. ఇట్లే నేత్రమునందుఁగూడ నేయనశ్శబ్దవాచ్యుఁడగు పురుషుఁడు వినవచ్చుచున్నాఁడో వానికిఁగూడ నిట్టిరూపమే వినవచ్చుచున్నది యని. ఈప్రకరణమునం దంతశ్శబ్దవాచ్యుఁడగు పురుషుఁ డుద్గీథోపాసనమునం దుపాస్యదేవతగా నుపదేశింపఁ బడుచున్నాఁడు. ఈయుపాస్యదేవత విద్యాకర్మాతిశయమువలన నుత్కర్షనుజెందినట్టియు సాంఖ్యాభీష్టుఁడగు యొకానొక పురుషవిశేషుడా లేక బ్రహ్మమా యను విశయము. ఇట్టివిశయమునసీపురుషునకు రూప మాధార మైశ్వర్య మర్యాదయు వినవచ్చుటచే నీయనశ్శబ్దవాచ్యుఁడు పురుషవిశేషమేయని పూర్వపక్షము. 'ఉచ్ఛ' బ్దాదికముచే నపహతపాప్మత్వాది స్వభావము వినవచ్చుటవలన నీపురుషుఁడు బ్రహ్మమేయని సిద్ధాన్తము— బ్రహ్మము నిర్విశేషమగు విజ్ఞానానందఘనమని పూర్వగ్రంథముచే నిరూపింపఁబడియెఁగదా! హిరణ్యశ్మశ్రుత్వాదిరూపవిశేషముతోనొప్పు పురుషుఁడు బ్రహ్మమెట్లగునన నందులకు సమాధానము సాధకుల సౌకర్యముకొఱకు ననఁగా లెస్సగా నుపాసనముచేయుటకు నుచితమగు మాయామయరూపము వేదాంతములందలి యాయాప్రకరణములందుఁ బలువిధములఁ గల్పింపఁబడి యుపదేశింపఁబడి యుండుట తెలియవచ్చుచునే యున్నది. ఇట్టి రూపవిశేషాదివర్ణనముచే శాస్త్రముచేఁ బ్రధానముగ నుపదేశింపఁబడుచున్న బ్రహ్మభావమున కొకింతయైన బాధలేదు. అంతియకాదు, ఈ కల్పనము బ్రహ్మముయొక్క జ్ఞేయభావమును దెలిసికొనుటకు సాధనమగుటచే నుత్తమప్రయోజనమునుగూడఁ గల్గియున్నది. ఇట్టి రూపవిశేషాదికము బ్రహ్మముచేఁ దాత్కాలికముగఁ దనమాయచే ధరింపఁబడుచుండుటవలన నట్టిరూపము తాత్కాలికమై వాస్తవ మెంతమాత్రముగాదు. కావున నట్టి వర్ణనావిశేష మాప్రకరణమునుండి వాస్తవమగు బ్రహ్మభావమును దెలిసికొనుట కొక ప్రతిబంధకము గాదు. ఏలయన నుపనిషత్ప్రకరణములయందు నెట్టి యుత్కృష్ట విశేషముతోఁగూడిన నామరూపము లుపదేశింపఁబడి యున్నను నయ్యవి దృష్ట నష్ట స్వరూపములగ

టంజేసి మాయాకార్యములేయగుచుఁ దుచ్ఛములే యగుచున్నవి. ఇయ్యా విధే యిచటఁగాని వేఱొకచోఁగాని వినవచ్చెడి బ్రహ్మము నామరూప వర్ణనావిశేషముయొక్క యుపపత్తి. ఇయ్యధికరణమున నుపదేశింపఁబడిన నామరూపవిశేషవర్ణనము మందబుద్ధులఁగూర్చి యుపదేశింపఁబడిన కర చరణాద్యవయవవిశేషముతో నొప్పియుండు సామాన్యమగు స్థూలరూపము. ప్రకరణాంతరగములయందు నింతకంటె నెక్కుడు విశేషములతోఁ గూడిన విరాడ్రూపములను భావనావిశేషములతో నొప్పు సూక్ష్మరూపములు నవాఙ్మనసగోచరములగు నవ్యాకృతరూపములుఁగూడ నుపాసనములయం దుపదేశింపఁబడి యున్నవి. అవియన్నియుఁగూడ వాస్తవముచే మాయామయరూపములేయని గ్రహింపఁజేయుముందు సీహిరణ్యశ్మశ్రుత్వాదిసామాన్యరూపముతో నొప్పియుండెడి పురుషాకృతి విశేషముగాఁ గల్గిన ప్రకరణవిశేష మీయధికరణవిశేషమునఁ బ్రదర్శింపఁబడి సిద్ధాన్తము నిర్వచింపఁబడియె. కావున బ్రహ్మమున నుపాసనాప్రకరణమునఁ దెలియవచ్చెడి నామరూపగుణవిశేషములు మాయామాత్రములగుటచేఁ దుచ్ఛములగుచు బ్రహ్మస్వరూప మెంతమాత్రముగానేరవు. కావున బ్రహ్మము సర్వవిధముల విజ్ఞానానందఘనమే.

ఇఁక నీశ్వరునియొక్క స్వరూపము స్థూలమగు కరచరణాద్యవయవరూపవిశేషముకంటె విలక్షణమని దలంచు ప్రత్యుపాసకుఁడుగూడ నీశ్వరునకు వినవచ్చెడి కరచరణాద్యవయవవిశేషరూపము వాస్తవముగాదనియు నయ్యది తాత్కాలికముగ ధరింపఁబడినదనియు నొప్పితీరవలయును. వేయేల, చిదచిద్విశిష్టరూపము భగవద్రూపమని చెప్పెడి తాంత్రికులుగూడ భగవంతునికి స్మరింపఁబడెడి కరచరణాద్యవయవములన్నియుఁ దాత్కాలికముగా ధరింపఁబడిన స్వేచ్ఛారూపమే యనియు నయ్యవి వాస్తవములేయనియుఁ జెప్పుచున్నారు. అట్లు చెప్పకపోయినచో వారికి నభిప్రేతమగు చిదచిత్స్వరూపవిశేషము నిరర్థకమగును గదా! ఈశ్వరరూపము కాలుసేతులు తలతోకలు మొదలైన యవయవ

విశేషములతో నొప్పియుండు రూపవిశేషమే యని యభిమానగ్రస్తుల విషయ మిచటఁ బ్రసక్తిగాదు. ఉపనిషత్తులయందు బ్రహ్మస్వరూపము జ్ఞేయమగు విజ్ఞానానందరూపమని నిర్వచించు బ్రహ్మవాదులు బ్రహ్మము నకు వినవచ్చెడి నామరూపము లెట్లు మాయామయములని నిర్వచించు చున్నారో యావిధముగనే యుపాస్యమని వాదించెడి తంత్రవాదులుకూడ నామరూపవిశేషములు మాయామయములని పల్కుచునేయున్నారు. బ్రహ్మవాదులదృష్టియందుఁ జిదచిద్విశేషరూప ముపాస్యమే యగుటం జేసియుఁ జిదచిత్తులను నామరూపములచేఁ బరిచ్ఛిన్నభావము నొందు టవలన దృష్టనష్టస్వరూపకోటిలోఁ బడుటంజేసి మాయాకార్యమేయని వారి పరమతాత్పర్యము. పురాణములందు నితిహాసములందుఁ దంత్రము లందు బలువిధములుగ వర్ణింపఁబడిన విశ్వరూపవిశేషములకు నవతార స్వరూపములకును నుపాస్యదేవతా స్వరూప విశేషములకును బ్రహ్మ వాదులచేఁ జెప్పఁబడు నుపపత్తి విశేషమునకు నీయధికరణ సిద్ధాన్తమే మూలము. అనఁగా నాయాయిరూపములన్నియు భగవంతునిచే స్వేచ్ఛా విశేషణము ననుసరించి ధరింపఁబడిన మాయాకార్యవిశేషములే. కావున నవ్వానికిఁ బ్రహ్మస్వరూపనిర్ణయమునందుఁ దాత్పర్య మెంతమాత్రము లేదు.

8. ఆకాశాధికరణము

ఈ యధికరణము "ఆకాశ స్తల్లింగాత్తి"ను నొకసూత్రముతో నొప్పుచున్నది. పూర్వమునందువలెనే యిందుఁగూడ బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసి సూతార్థయోజన చేయవలయు. దానంజేసి, యాకా శము బ్రహ్మము. ఏలయన బ్రహ్మలింగములు దెలియవచ్చుట యను సూత్రార్థము సిద్ధించును. ఇట్టి సూత్రార్థమునుబట్టి యేప్రకరణమున నాకాశశబ్దము వినఁబడుచు బ్రహ్మలింగములు గూడబడునో యాప్రక రణ మిచటవిషయమని గ్రహింపవలయును. అట్టిప్రకరణము ఛాందోగ్య ప్రథమప్రపాఠకమున నెనిమిదితొమ్మిది ఖండములలోఁ గథాసందర్భమున వినవచ్చెడి యాకాశపదఘటితవాక్యము. అది "అస్య లోకస్య కాగతి

రిత్యాకాశ ఇతిహోవాచ, సర్వాణిహవా ఇమాని భూతాన్యాకాశా దేవసముత్పద్యన్తే, ఆకాశం ప్రత్యస్తం యన్త్యాకాశో హ్యేవైభ్యో జ్యాయానాకాశః పరాయణమ్" (ఛాం. 1-9-1.) అని పఠగుచున్నది. ఈ వాక్యమున కర్థ మేమన ఈపరిదృశ్యమానములగు స్థావర జంగమాత్మకములగు భూతములన్నియు నాకాశమువలననే పుట్టుచున్నవి. ఆకాశమును గూర్చియే లయమునొందుచున్నవి. ఆకాశమే యీసకలభూతములకంటె మహత్తరమైనది. ఆకాశము మహత్తరమగు నాధారమని. ఈవాక్యము చే నాకాశము పరిదృశ్యమానములగు నీసకలభూతములయొక్క యుత్పత్తిలయములకు మూలకారణమని వినవచ్చుచున్నది. రెండవయధికరణమగు జన్మాద్యధికరణమునందు సకలభూతములయొక్క యుత్పత్తిస్థితిలయకారణము బ్రహ్మమని నిర్ణయింపఁబడెనుగదా! ఆకాశము భూతోత్పత్త్యాదులకుఁ గారణమని వినవచ్చుచుండ బ్రహ్మము భూతోత్పత్త్యాదులకుఁ గారణమగునని సిద్ధించుట యెట్లు? దానంజేసి బ్రహ్మమునందే వేదాన్తములకు సమన్వయ మెట్లను నాక్షేపముగలుగ సూత్రకారులు "ఆకాశస్తల్లింగాత్" ను నధికారసూత్రమును స్మరించుచున్నారు. దీని భావ మేమనఁగా నాకాశశబ్దమునకు భూతాకాశమున సుప్రసిద్ధప్రయోగమున్నను నీప్రకరణమునందు లక్షణకథనపురస్సరముగ నాకాశశబ్దము ప్రయోగింపఁబడియున్నది. లక్షణము భూతోత్పత్తిలయకారణమని వినవచ్చుచున్నది. భూతోత్పత్తిలయకారణము బ్రహ్మమేయని వేదాన్తసిద్ధాన్తముకాఁగా లక్షణసమన్వయముచే నీయాకాశశబ్ద మీప్రకరణమున బ్రహ్మవాచకముగనే గ్రహింపఁబడవలయునని సూత్రకారాభిప్రాయము. కావున నీయాకాశశబ్దము భూతాకాశపర మెంతమాత్రముగాక బ్రహ్మపరమే యగుచున్నది. ఇంతియగాదు. ఈప్రకరణమునందు బ్రహ్మలక్షణకథనపురస్సరముగ వినవచ్చుచున్న యాకాశశబ్దము బ్రహ్మపరమని నిర్ణయించఁబడుటచే నిట్లె బ్రహ్మలక్షణకథనపురస్సరముగ వేదాన్తప్రకరణములందు వినవచ్చెడి శబ్దాన్తరములుగూడ బ్రహ్మవాచకములుగనే గ్రహింపఁబడవలయునను న్యాయ మీయధికరణమువలన సువ్యక్తమగుచున్నది.

ఇట్టిన్యాయము ననుసరించియే యీసమన్వయాధ్యాయమునందలి యుత్తరగ్రంథ మంతయు బరగుచున్నది. అందు నీపాదమునఁ దెలియవచ్చెడి యుత్తరాధికరణములు మూడింటిచే నీస్పష్టబ్రహ్మలింగాధికారము ముగియుచున్నది.

9. ప్రాణాధికరణము

ఈయధికరణము "అత ఏవ ప్రాణ" యను నొక్కే సూత్రముతో నొప్పుచున్నది. పూర్వసూత్రమందు వలెనే యీసూత్రమునందుఁగూడ బ్రహ్మశబ్దమున కనువృత్తి చేయవలయును. కావున సూత్రార్థము, "ఆకారణమువలనఁ బ్రాణముబ్రహ్మమే" యని సిద్ధమగును.

ఇచట నత శ్శబ్దముచే "తల్లింగాత్" ను పూర్వసూత్రమందలి హేతువాచకపదము గ్రహింపఁబడుచున్నది. దానంజేసి బ్రహ్మలింగము దెలియవచ్చుటవలనఁ బ్రాణము బ్రహ్మమే యనునర్థము సిద్ధించును, పూర్వసూత్రమునఁ దెలియవచ్చెడి బ్రహ్మలింగములలో సకలభూతోత్పత్తిలయకారణత్వము ప్రధానలింగముగాఁ దెలియ వచ్చుచున్నది. కావున నట్టి బ్రహ్మలింగములతోఁ గూడినప్రాణశబ్ద మేప్రకరణమున వినవచ్చునో యాప్రకరణమిచట విషయవాక్యముగాఁబరగును. అయ్యది ఛాందోగ్యోపనిషత్తునందలి యుద్గీథోపాసనప్రకరణమునందలి యుషస్తిచాక్రాయణోపాఖ్యానమునందలి వాక్యవిశేషము. అయ్యది "కతమాసా దేవతేతి, ప్రాణ ఇతి హోవాచ, సర్వాణిహవా ఇమాని భూతాని ప్రాణమే వాభిసంవిశన్తి, ప్రాణమభ్యుజ్జిహతే, సైషాదేవతా ప్రస్తావమన్వాయత్తా" (ఛాం. 1—11—5) అని పరఁగుచున్నది. ఇద్దాని యర్థము- ఏ దేవతాజ్ఞానము లేకుండ ప్రస్తావముచేసిన తలప్రక్కలగునని మహానుభావులు సెలవిచ్చిరో యాదేవత యెద్దియో యుపదేశింపవలయునని ప్రస్తోత ప్రార్థింప నుషస్తిచాక్రాయణుఁ డిట్లుపలికెను. సకలభూతము

లీ ప్రాణమునందే లయము నొందుచున్నవి. ప్రాణమునుండియే పుట్టుచున్నవి. కావున ప్రాణమే ప్రస్తావదేవతయని. ఇచటఁ బ్రస్తావదేవతయగు ప్రాణ మీపరిదృశ్యమానములగు సకలభూతముల యుత్పత్తిలయములకుఁ గారణమని వినఁబడుచున్నది. కావునఁ బ్రాణము జగదుత్పత్త్యాదులకుఁ గారణమా లేక బ్రహ్మమా యని పూర్వమువలెనే విశయము. ఇచట బ్రహ్మలింగములగు భూతోత్పత్తిలయములు వినవచ్చుటంజేసి పూర్వము బ్రహ్మవాచకముగా నిర్ణీతమగు నాకాశశబ్దము వలెనే యీప్రకరణమున శ్రుతమగుచున్న ప్రాణశబ్దముగూడ బ్రహ్మవాచకమే యని సిద్ధాన్తము.

10. జ్యోతిరధికరణము

ఈయధికరణము "జ్యోతిశ్చరణా భిధానాత్" ను సూత్ర మధికారసూత్రముగాఁగల్గిన నాల్గుసూత్రములతో నొప్పుచున్నది. ఈయధికారసూత్రమునందుఁ బూర్వసూత్రమునుండి బ్రహ్మశబ్ద మనువృత్తమగుచున్నది. దానంజేసి, జ్యోతిశ్శబ్దము బ్రహ్మబోధకము, పాదములు చెప్పఁబడుటవలన నను నర్థము సిద్ధించుచున్నది. ఇట్టి జ్యోతిశ్శబ్దము వినవచ్చెడు శ్రుతి, వాక్యము ఛాందోగ్యమునందలి మూఁడవప్రపాఠకమున బదుమూఁడవ ఖండమునందలి యేడవవాక్యమని వినవచ్చెడి. అట్టి వాక్యము "అథ యదతః పరోదివో జ్యోతిర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠే ష్వనుత్త మేషూత్త మేషు లోకేష్విదంవా వతద్యదిదమస్మిన్నంతః పురుషే. జ్యోతి" యని పరగుచున్నది. దీనియర్థము—అథ శబ్దము ప్రకరణాంతరసూచకము— అతః= ఈ, దివః= ద్యులోకముకంటె, పరః = పరమందలి, విశ్వతః = సమస్తములైన, పృష్ఠేషు స్థానములయందును, 'సర్వతః పృష్ఠేషు'యనునది 'విశ్వతః పృష్ఠేషు' యనుదాని వివరణము. అనుత్త మేషూత్త మేషు= సర్వోత్కృష్టములగు, లోకేషు= లోకములయందు, పరః = ఉత్కృష్టమగు, జ్యోతిః = తేజస్సు, దీప్యతే = ప్రకాశించుచున్నదో, తత్ =ఆతేజము, అస్మిన్

పురుషే= ఈశరీరమునందు, యత్ ఇదం = ఏయీజఠరాగ్నిరూపమగు జ్యోతిఃజ్యోతిగలదో, ఇదం వావ=ఇదియే యని.

ఈవాక్యమునందు వినవచ్చెడి జ్యోతిశ్శబ్దముచేఁ బ్రాకృతమగు తేజోవిశేషము లెవ్వియైన బోధింపఁబడుచున్నవా లేక బ్రహ్మము బోధింపఁబడుచున్నదా యను విశయము గలుగ నీజ్యోతిశ్శబ్దము బ్రహ్మపరమే, ఏలయన నీప్రకరణమునందుఁ బాదములు వర్ణింపఁబడుటవలన నని చెప్పఁబడుచున్నది. చరణాభిధానము వినవచ్చెడి మంత్రమెద్దియన 'తావానస్యమహిమా తతో జ్యాయాంశ్చ పూరుషః, పాదోఽస్య సర్వాభూతాని, త్రిపాదస్యామృతం దివి" (ఛాం. 3-12-6) యనునది. ఈవాక్యార్థ మేమనఁగా అస్య= ఈగాయత్రితో ననుగతమైన బ్రహ్మముయొక్క, మహిమా =విభూతి, తావాన్ = అంతపరిమాణము గలది. పూరుషశ్చ =పురుషుఁ డన్ననో, తతః =ఆజగముకంటె, జ్యాయాన్ =గొప్పవాఁడు. అస్య =ఈపూరుషుఁడగు బ్రహ్మముయొక్క, పాదః =నాల్గవభాగము, సర్వా =సమస్తములగు, భూతాని =భూతములు, అస్య =ఈబ్రహ్మముయొక్క, త్రిపాత్ =మూఁడుపాదములు, దివి= ద్యులోకమునందు అమృతం =అమృతమని చెప్పఁబడుచున్నదని పరఁగుచున్నది.

ఇందు "త్రిపాదస్యామృతం దివి"యను వాక్యముచే నాల్గుపాదములతోఁగూడిన బ్రహ్మముయొక్క ద్యులోకముతో సంబంధించిన రూపమగు నమృతమనెడి మూఁడుపాదము లే ప్రకృతజ్యోతిర్వాక్యమున వినఁబడు నీజ్యోతిశ్శబ్దవాచ్యముగాఁ దెలియవచ్చుచున్నది. కావున నీజ్యోతిశ్శబ్దము బ్రహ్మపరమే యని యధికారసూత్రాభిప్రాయము. ఇట్టి యభిప్రాయమునందలి సంశయములను హరించి సిద్ధాన్తమును బలపరచుటయే ప్రధానముగాఁగల్గి పైమూఁడు గుణసూత్రములు నొప్పుచున్నవి. కావున నీప్రకరణమునందలి జ్యోతిశ్శబ్దము బ్రహ్మవాచ్యకమే యని సిద్ధాన్తము.

11. ఇంద్రప్రతర్దనాధికరణము

ఈయధికరణము "ప్రాణ స్త థానుగమాత్, నవక్తురాత్మోప దేశా దితిచేదధ్యాత్మసంబంధ భూమ్యాహ్యస్మిన్, శాస్త్రదృష్ట్యాతూప దేశో వామదేవవత్, జీవముఖ్యప్రాణలింగా న్నేతి చే న్నోపాసాత్రై విధ్యాదాశ్రితత్వాది హతద్యోగాత్" ను నాల్గుసూత్రములతో నొప్పు చున్నది. అందు "ప్రాణ స్త థాఽనుగమాత్" నునది యధికార సూత్రము.

ఈసూత్రమునందు బ్రహ్మశబ్దమున కనువృత్తి చేయవలయును. కాఁగా "ప్రాణో బ్రహ్మ, తథానుగమాత్" ని సూత్రరూపము గల్గు చున్నది. అనఁగాఁ బూర్వాపరసందర్భమును విచారించుటవలనఁ బ్రాణ శబ్దము బ్రహ్మపరమేయనునర్థము లభించుచున్నది. ఇంతవఱకు "అత ఏవప్రాణ" యను సూత్రముచేఁ జాక్రాయణవాక్య ముదాహరింపఁబడి ప్రాణశబ్దము బ్రహ్మపరమని నిర్వచింపఁబడుటచేఁ దిరుగఁ బ్రాణశబ్ద మునుగూర్చి సంశయము గలుగుటయు నద్దానింగూర్చి విచారణయుఁ గలగఁగూడదు. అట్టివిషయమున మఱల "ప్రాణస్తథానుగమాత్" ని వేఱొక యధికరణమును జేసెనుటకుఁగల కారణమేమన— "అత ఏవ ప్రాణ" యను చో "అతఏవ" యనుపదములచే నద్దానికిఁ బూర్వసూ త్రమగు "ఆకాశ స్తల్లింగాత్" ను సూత్రమునందలి "తల్లింగాత్"ను హేతువు గ్రహింపఁబడుచున్నది.ఇచటనో"తథానుగమాత్"ని హేత్వం తరము గ్రహింపఁబడుచున్నది. ఇంతియకాదు. ఉత్తరసూత్రములచే "నవక్తు రాత్మోపదేశాత్, జీవముఖ్యప్రాణలింగాన్న" యను రెండు పూర్వపక్షములచే వక్తయొక్క యాత్మోపదేశము, జీవలింగము, ముఖ్య ప్రాణలింగ మనుమూఁడు పూర్వపక్షహేతువులు దెలియవచ్చుటచే నేప్రకరణమునఁ బ్రాణశబ్దము వినవచ్చుచు నటవక్తయొక్కయాత్మయే ప్రాణముగ నుపదేశింపఁబడుటయేగాక జీవబోధకవాక్యములుముఖ్యప్రా ణబోధకవాక్యములు నేప్రకరణమునఁదెలియవచ్చునో యట్టి ప్రకరణము

నందలి ప్రాణశబ్దమిచట జిజ్ఞాస్యముగాని వేఱొక ప్రాణశబ్దమెంతమాత్రము గాదు. కావునఁ గౌషీతకి బ్రాహ్మణోపనిషత్తునందు నింద్రప్రతర్దనాఖ్యాయికయందలి వాక్యములు విషయములని తెలియవచ్చుచున్నది. ఈయాఖ్యాయికసందర్భ మిచట దిఙ్మాత్రము దెలియఁజెప్పఁబడుచున్నది.

దివోదాసునికుమారుఁడగు ప్రతర్దనుఁడనురాజు యుద్ధమున రక్కసుల జయించి యశ్వమేధాది మహాక్రతువుల నొనర్చుటచే నింద్రసన్నిధిఁ జేరెను. ఇంద్రుఁడు నాతని యోగ్యతకు మెచ్చి "ప్రతర్దనా, నీవొక వరమును వేఁడుకొనుమ"ని యానతీయఁ బ్రతర్దనుఁడు "మనుష్యునికి నెయ్యది హితతమమో యట్టివరమును మీరే యనుగ్రహింపుఁ"డని ప్రార్థింప నాయింద్రుఁడు ప్రతర్దనునికొఱకు జ్ఞానము నుపదేశించిన ప్రకరణము కౌషీతకిబ్రాహ్మణమునందు మూఁడవయధ్యాయముగ నొప్పుచున్నది. అందు సంశయాస్పదములగు ప్రధానవాక్యములు "సహోవాచ ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మాతం మామాయు రమృత మిత్యుపాస్స్వ" "అథ ఖలు ప్రాణఏవ ప్రజ్ఞాత్మేదంశరీరం పరిగృహ్యోత్థాపయతి" "నవాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాత్" "సఏష ప్రాణఏవ ప్రజ్ఞాత్మానందోఽజరోఽమృతః" (కౌ 3-1-2-3, 3-8.) అనునవి.

ఈవాక్యమునందలి సంశయమేమనఁగా- ఇచటఁ బ్రాణశబ్దముచే ఇంద్రదేవతాస్వరూపమా, జీవుఁడా, లేక ముఖ్యప్రాణమా, లేక పరబ్రహ్మమా యుద్దిష్టమైనది యను సంశయముగలుగ నిటఁ బ్రాణశబ్దముచే బ్రహ్మమే గ్రహింపఁబడవలయునని యధికారసూత్రము 'ప్రాణస్తథానుగమాత్' ని స్మరించుచున్నారు. అనఁగా నిచట ప్రాణశబ్దము బ్రహ్మపరముగనే గ్రహింపఁబడవలయును. ఏలయన తథానుగమాత్ = పూర్వాపరసందర్భముచే వాక్యములను యోజింప నందలి పదములయొక్క యర్థసమన్వయము బ్రహ్మమందే పర్యవసానము నొందుటవలన నని యర్థము. ఇఁక నుత్తరమునఁ బరఁగు రెండు గుణసూత్రములచేత నీప్రాణ మింద్రదేవతాస్వరూపముగాక బ్రహ్మమేయని ప్రదర్శింపబడు

[illegible]న్నది. ఈగుణసూత్రములందలి పూర్వపక్షము "నవక్తు [illegible]త్మోపదే
శా దితిచేత్" నునది. ఈపూర్వపక్షమునందుఁ బ్రాణబ్రిహ్మలింగ[illegible]లు అను
[illegible]ములు కావలయు. దానంజేసి పూర్వపక్షము "న[illegible]
[illegible]బ్రహ్మ" యని సిద్ధించుచున్నది. నవక్తు[illegible]
=[illegible] విశ్వమిత్రునియొక్క స్వరూప మిచట నుపదేశింపఁ [illegible]
[illegible] ప్రాణశబ్ద మింద్రిదేవతాబోధకము. బ్రిహ్మబోధకము[illegible]
[illegible]క్షేపమునకుఁ దాత్పర్యము. ఇట్టి యాక్షేపముగలుగ "[illegible]
[illegible]మాహ్యస్మిన్" శాస్త్రదృష్ట్యా తూపదేశో [illegible]"
[illegible] హేతువులచే నీప్రాణశబ్దము బ్రిహ్మపరమే యని [illegible]
[illegible]. ఈరెండు హేతువులందును "శాస్త్రదృష్ట్యాతూపదేశో" [illegible]
హేతు[illegible]పము. ఏలయన నీహేతుప్రదర్శనముచే సకల[illegible]
[illegible]త్రముతో నుద్ఘోషింపఁబడు సిద్ధాన్తరహస్యము [illegible]
[illegible]న్నది. అయ్యదెద్దియనఁగా- "వక్తురాత్మోపదేశః, [illegible]
[illegible]తూపదేశః" యని. అనఁగా బ్రిహ్మాత్మల కైక్యమును [illegible]
[illegible] వనసిన యింద్రుడు దనయాత్మను బ్రహ్మ[illegible]గా
[illegible]రించుకొని యట్టి సాక్షాత్కార పురస్సరముగ "మా[illegible]
[illegible], మామేవ విజానీహి" యని యుపదేశించెనని సూత్ర[illegible]
హేతువు ప్రదర్శింపఁబడుటచే శాస్త్రదృష్టి యన సకలవేదాన్తరహస్య
[illegible] బ్రహ్మాత్మైక్యమని సూత్రకారులచేఁ బ్రదర్శింపఁబడినట్లు [illegible]
[illegible]న్నది. ఇట్టి యార్షదృష్టిచే నుపదేశములు శాస్త్రమునందుఁ [illegible]
[illegible]చున్నవనుటకు "వామదేవవత్తు"ని వామదేవమహర్షి [illegible]
[illegible]ము స్మరింపఁబడుచున్నది. ఇచటఁ బ్రాణశబ్దముచే జీవుఁడుగాని
[illegible]ప్రాణముగాని యొతమాత్రము శంకింపఁబడఁగూడదని యుప[illegible]
సూత్రముచే వారించుచు స్పష్టబ్రహ్మలింగాధికారమును బ్రిహ్మ[illegible]
[illegible] సకలవేదాన్తతాత్పర్యమని ప్రతిజ్ఞచేయుచు ముగించుచున్నారు.

గమనింపవలసిన విషయము

ఇట్లీపాదముచే స్పష్టబ్రహ్మలింగశ్రుతులుగా శ్రీకృష్ణద్వైపాయన భగవానులచేఁ బ్రదర్శింపఁబడిన వేదాంతము లెవ్వియనఁ దైత్తిరీయోపనిషత్తునందలి భృగువల్లి, బ్రహ్మవల్లి, ఛాందోగ్యషష్ఠప్రపాఠకము ఉద్గీథప్రకరణమునఁ శాలావత్యజైవలిసంవాదము, చాక్రాయణప్రస్తోతృసంవాదము, మూఁడవయధ్యాయమందలి జ్యోతిర్వాక్యము, బృహదారణ్యకమునందలి మైత్రేయీయాజ్ఞవల్క్యసంవాదము కౌషీతకిబ్రాహ్మణమునందలి యిం[illegible]ప్రతర్దనసంవాదమునని తెలియ వచ్చుచున్నది.

దీనిఁబట్టి బ్రహ్మజిజ్ఞాసువు ప్రథమమున నీప్రకరణములనవశ్యము విమర్శించి యనంతరమున నితరప్రకరణములను విమర్శింపఁజేకొనవలయును, గాని వేఱొకవిధమునఁ బ్రవర్తింపఁగూడదని శ్రీకృష్ణద్వైపాయన భగవానుల మంగళాశయమని సువ్యక్తమగుచున్నది. ఇందుదాహరింపఁబడిన ప్రకరణములందు సూత్రకారులచే విషయములుగాఁ బ్రదర్శింపఁబడిన పదములును వాక్యములను బ్రహ్మబోధకములని నిర్వచించుటకుఁ దగువాక్యవిశేషములను దక్క [illegible]గమమానులచే నభినివేశముతోఁ దలంపఁబడు విష్ణ్వాది శబ్దములుమాత్ర మీప్రకరణములందు నించుకేనియు వినరాకుండుటం జేసి యుత్తరములుగ నీవేదాంతములనుగాని సూత్రములనుగాని సమన్వయము చేయుట శ్రుతిసూత్రవ్యాకోపమునకుఁ గారణమని నిశ్చయింపనోపును.

ఇంక నీస్పష్టబ్రహ్మలింగసమన్వయాధికారమునందు స్మరింపఁబడిన పండ్రెండధికరణములందు జిజ్ఞాసాధికరణము జన్మాద్యధికరణము నానందమయాధికరణము ననుమూఁడును తైత్తిరీయోపనిషత్తునందలి రెండుప్రకరణముల ననుసరించుచున్నవి. శాస్త్రయోనిత్వాధికరణము బృహదారణ్యకమునందలి మైత్రేయీబ్రాహ్మణము ననువదించుచున్నది. ఈక్షత్యంతరాకాశప్రాణజ్యోతిరధికరణములైదును ఛాందోగ్యోపనిషత్తు ననుసరించుచున్నవి. బదునొకండవయధికరణమగు నింద్రప్రతర్ద

నాధికరణము కౌషీతకమునందలి యింద్రప్రతర్దనాఖ్యాయిక ననుసరించుచున్నది.

ఇందు మొదటి మూఁడధికరణములు ననఁగా జిజ్ఞాసాధికరణము జన్మాద్యధికరణము శాస్త్రయోనిత్వాధికరణమును నిర్గ్రంథ మనఁబడుచున్నది. ఈక్షత్యధికరణ మాదిగాఁగల గ్రంథమంతయు సంగ్రహ వ్యాఖ్యగా నలరారుచున్నది. ఈరెండు గ్రంథములకును సంబంధము బోధించుచు సర్వవేదాంతసమన్వయమును నిర్గ్రంథ తాత్పర్యమే యని నాల్గవదియగు సమన్వయాధికరణము బోధించుచున్నది. దీనిఁబట్టి ఛాందోగ్యమునందలి వాక్యములెక్కుడుగ సందేహగ్రస్తములగుటవలన నవ్వాని నిర్ణయము తైత్తిరీయశ్రుతిచే వ్యవస్థచేయఁబడవలయునను న్యాయమును శ్రీకృష్ణద్వైపాయనభగవాను లనుసరించిరని తెలియవచ్చుచున్నది. ఇంతియకాదు. ఉత్తరగ్రంథస్వరూపముగూడ నీన్యాయమునే యనుసరించుచున్నట్లు తెలియవచ్చుచున్నది. కావున సర్వవేదాంతములకు నర్థనిర్ణయమునందు తైత్తిరీయశ్రుతినిర్ణాయకమగుచు సకలశ్రుతిశిరోఽవతంసముగ నలరారుచున్నది. కావున వేదాంతవిజ్ఞానసునిశ్చితార్థులకుఁ దైత్తిరీయశ్రుతి యగ్రగణ్యము.

ద్వితీయ పాదము

మొదటిపాదమునందు నాకాశము మొదలుగాఁగల సర్వప్రపంచమునకు సృష్టిస్థితిలయకారణము సద్బ్రహ్మాత్మయని ప్రదర్శింపఁబడెను. ఇట్టి సద్బ్రహ్మాత్మ విజ్ఞానానందఘనము స్వరూపముగాఁ గల్గియున్నదని నూక నిర్వచింపఁబడియె. అర్థాంతరప్రయుక్తములగు నంతరాకాశప్రాణజ్యోతిశ్శబ్దములతో నొప్పు వేదాంతప్రకరణములు స్పష్టబ్రహ్మలింగములతో నొప్పియుండుటచే నాయాయిప్రకరణములు బ్రహ్మప్రకరణములుగ నిర్ణయింపఁబడి యాయాయిచోటులవినవచ్చెడి యంతరాకాశప్రాణజ్యోతిశ్శబ్దములు బ్రహ్మవాచకములని నిర్ణయింపఁబడినవి. ఇంతి

యుకాదు. భోక్తయొక్క యాత్మయే బ్రహ్మమని . ప్రతిజ్ఞచేయఁబడి బ్రహ్మాత్మల కభేదము సిద్ధాన్తీకరింపఁబడియె.

ఇఁక నస్పష్టబ్రహ్మలింగములతోఁగూడిన ప్రకరణములయందు వినవచ్చెడి యర్థాన్తరబోధకశబ్దములు బ్రహ్మవాచకములా లేక యర్థాన్తరబోధకములా యని విచారింపవలయు. అట్టిపదములయర్థము నిర్ణయించుటకు ద్వితీయతృతీయపాదములు ప్రవర్తించుచున్నవి.

రెండుమూఁడుపాదములయం దస్పష్టబ్రహ్మలింగవాక్యము లేవిషయస్థానము నలంకరించుచున్నను వాక్యములయం దీషద్భేదముండుటచేఁ బాదవిభాగమున కవకాశముగల్గుచున్నది. అందు రెండవపాదము ముప్పదిరెండు సూత్రములతోఁగూడిన యేడధికరణములుగా నొప్పుచున్నది. అందు 1, 4, 7 అధికరణములు ఛాందోగ్యప్రకరణముల విషయవాక్యములుగాఁగలవి. 2, 3 అధికరణములు కఠోపనిషత్తు నాధారముగాఁగైకొనినవి. 5 వదియఁన్ననో బృహదారణ్యకమునందలి యంతర్యామి బ్రాహ్మణము ననుసరించుచున్నది. ఇక నాఱవయధికరణమన్ననో ముండకము ప్రధానముగాఁ గల్గియున్నది.

ఇట్లీ రెండవపాదము ఛాందోగ్యము కఠము, బృహదారణ్యకములను నాల్గుపనిషత్తులే ప్రధానముగాఁగల్గి పరఁగుచున్నది.

1 సర్వత్రప్రసిద్ధాధికరణము

ఈరెండవపాదమునందలి మొదటి యధికరణము "సర్వత్రప్రసిద్ధాధికరణ"మని వ్యవహరింపఁబడుచున్నది. ఇందెనిమిదిసూత్రములు గలవు. అందు 'సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్'' "వివక్షిత గుణోపపత్తేశ్చ" యను రెండుసూత్రములును విషయప్రకరణమున వేదాంతప్రసిద్ధమగు బ్రహ్మమే యుపదేశింపఁబడినదని ప్రతిజ్ఞచేయుచున్నవి. "అనుపపత్తేశ్చ నశారీరః"యను సూత్ర మాదిగాఁగల యైదుసూత్రములు సాంఖ్యులచే

నీప్రకరణమున సాధింపఁబడు పురుషుని కిచట నెంతమాత్రము ప్రసక్తి లేదని వారించుటకై పరఁగుచున్నవి. "సంభోగప్రాప్తి రితిచేన్నవైశేష్యాత్" ను నెనిమిదవ సూత్రము సాంఖ్యులచే బ్రహ్మాత్మైక్యసిద్ధాంతమునఁ జేయఁబడు నాక్షేపవిశేషములను వారించుటకు స్మరింపఁబడుచున్నది. ఈయధికరణమునందు విషయముగాఁబరఁగు ప్రకరణము ఛాందోగ్యమునందలి మూఁడవప్రపాఠకమునఁ బదునాల్గవఖండము. ఈఖండమునందు "సర్వం ఖల్విదం బ్రహ్మ" "తజ్జలా నితి శాంతఉపాసీత" యను వాక్యమాదిగాఁగల్గి "ఇతి హస్మాహ శాండిల్య శ్శాండిల్య" యను వాక్యమంతముగాఁగల్గిన నాలుగు మంత్రములు విషయవాక్యములుగా నొప్పుచున్నవి. ఇందలి విశయ మేమనఁగా మనోమయత్వాది గుణములచే బ్రహ్మము నుపాసింపవలయునా లేక పురుషు నుపాసింపవలయునా యని. ఇందుఁ బురుషశబ్దము వినఁబడుటచే సాంఖ్యుడేవాక్యములు తనకభీష్టమగు పురుషుఁ డుపాస్యముగా నుపదేశించుచున్నవని నిర్వచింప నిచటఁ బురుషుఁ డెంతమాత్రముపాస్యముగా వినఁబడలేదనియు సర్వవేదాంతములయందు సుప్రసిద్ధముగ నుపదేశింపఁబడిన బ్రహ్మమే "సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి" యని ప్రదర్శింపఁబడి యట్టి బ్రహ్మమే "ఉపాసీత" యను విధిచే నుపాస్యముగా బోధింపఁబడుచున్నదని సిద్ధాంతము. ఇచటఁ బురుషుఁ డుపాస్యుఁడుగాఁడను నిరసనములోఁ బ్రధానసూత్రము "అను పపత్తేస్తు నశారీర" యనునది. అనఁగా నీవాక్యములయందు వినఁబడుధర్మములు పురుషున కెంతమాత్రము సంబంధింపకపోవుటచేఁ బురుషుఁ డెంతమాత్ర ముపాస్యుఁడుగా నుపదేశింపఁబడలేదని తాత్పర్యము. ఇట్టి యభిప్రాయమును దృఢీకరించుటకే యుత్తరసూత్రములునాలుగు ప్రవర్తించుచున్నవి. ఇంతియగాదు ఈవాక్యములయందు "ఏష మఆత్మా ఽన్తర్హృదయే ఏతద్బ్రహ్మ" యని వినవచ్చుటచే బ్రహ్మాత్మల కైక్యముగూడ సుస్పష్టముగ వినవచ్చుచున్నది. ఇట్టి సిద్ధాంతము సాంఖ్యున కనిష్టముగదా యని గూడ హేతువును బ్రదర్శింప నద్దానిని సహింపలేని సాంఖ్యుఁడు బ్రహ్మాత్మల

నైక్యమే సిద్ధమైనచో నాత్మయొక్క సుఖదుఃఖానుభవముచే బ్రహ్మమునకుఁగూడ సుఖదుఃఖానుభవము గల్గునని "సంభోగప్రాప్తి రితి చేత్" ని శంకింప నట్టియాక్షేపము "న=సమంజసముగాద"ని నిరసించుచు "వైశేష్యాత్"ను హేతువును బ్రదర్శించుచున్నారు. అనఁగా బ్రహ్మాత్మలకు వస్తుస్వభావమునందు వ్యవహారముచే విశేషము దెలియవచ్చుటంజేసి యాత్మకు వ్యావహారికదృష్టిచేఁ గల్గు సంభోగప్రాప్తిచే బ్రహ్మమున కెంతమాత్రము సంపర్కముగలుగదని యభిప్రాయము. ఇచట విశేష మేమనఁగా మిథ్యాజ్ఞాన సమ్యగ్జ్ఞానములు. మిథ్యాజ్ఞానకల్పిత ముపభోగము. సమ్యజ్ఞానదృష్ట మేకత్వము. మిథ్యాజ్ఞానకల్పితమగు నుపభోగముచే సమ్యజ్ఞానదృష్టమగు వస్తు వెంతమాత్రము స్పృశింపఁబడదని యభిప్రాయము. ఈసూత్రములందు "స్మృతేశ్చ" యను సూత్రమాఱవ సూత్రముగాఁ బరగుచున్నది. అనఁగా స్మృతివలనఁ గూడ నేతదభిప్రాయమే వ్యక్తీకరింపఁబడుచున్నదని యభిప్రాయము. ఇచట 'స్మృతి' యను శబ్దముచే స్మృతులు పెక్కు లుపలభ్యమానములగుచున్నను నందెద్దియో యొకటి ప్రధానముగాఁ జేకొని యీసూత్రము స్మరింపఁబడినట్లు నిశ్చయింపవలయును. "స్మృతేశ్చ" యను సూత్ర మిచ్చోటనేగాదు. ఏతత్సూత్రాశయమును వ్యక్తీకరించు సూత్రాంతరము లచ్చటచ్చటఁ దెలియవచ్చుచున్నవి. ఇట్టి సూత్రములన్నిటిచేతను నభీష్టమగునట్టియు శిష్టగ్రాహ్యమగునట్టి కృష్ణార్జునసంవాదమను పేరఁ బరగు భగవద్గీత యని నిర్వివాదము. ఈభగవద్గీతయన్ననో శ్రీకృష్ణభగవానులచే నుపదేశింపఁబడిన సర్వోపనిషత్సిద్ధాంతసారమని శిష్టాచారసంప్రదాయము వలనఁ దెలియవచ్చెడిని.

ప్రకృతాధికరణమున సిద్ధాంతప్రదర్శనముకంటె సాంఖ్యమతనిబర్హణమునకు నెక్కుడు సూత్రములు స్మరింపఁబడినట్లు సుస్పష్టము. ఇందులకుఁ గారణమేమనఁగా నిందలి వాక్యములు స్పష్టములగు బ్రహ్మలింగములతోఁగూడియుండకపోవుటచే నద్దాని నవకాశముచేసికొని సాంఖ్య

లపార్థకల్పనము సేసి తమవాదముల కీశ్రుతిమూలమని కువాదముల సాగించిరి. అట్టి కువాదములనుండి యీవాక్యార్థమును సంరక్షించి లెస్సగఁ బ్రదర్శించుటకై సూత్రరచనా ప్రయాసము గలిగెను.

ఇట్లే యీపాదమునందు స్మరింపఁబడిన యుత్తరాధికరణములందలి విషయవాక్యములుగూడ సాంఖ్యులచే నపార్థముల పాలుగావింపఁబడినట్టి యపార్థనిరసనమే ప్రధానముగాఁగల్గి యీపాదముపందేని యిఁకనీయధ్యాయమునందలి యుత్తరగ్రంథమందేమి సాంఖ్యవాదమే పూర్వపక్షముగాఁ గైకొని యధికరణములు పరఁగుచున్నవి. ఇయ్యదియే యిందలి విశేషము. వేయేల! సమన్వయలక్షణమను పేరఁ బరఁగు నీమొదటి యధ్యాయమంతయు సాంఖ్యులచే వేదాన్తవాక్యములందుఁ జొప్పింపఁబడిన యపార్థముల మీమాంసాన్యాయములచేఁ దొలగించి వేదాన్తముల సునిశ్చితార్థమును బ్రదర్శించుటయే యీసమన్వయాధ్యాయము పరమతాత్పర్యము. ఇయ్యది ప్రసంగానుప్రసక్తము గావున నిరూపింపఁబడియె.

2. అత్త్రధికరణము

అత్త్రధికరణమనెడి యీరెండవ యధికరణము "అత్తా చరాచర గ్రహణాత్, ప్రకరణాచ్చ" యను రెండుసూత్రములతో నొప్పుచున్నది. ఈసూత్రమునందు బ్రహ్మశబ్దమున కనువృత్తి చేసిన "అత్తా బ్రహ్మ చరాచర గ్రహణాత్" ని సూత్రము సిద్ధించును. 'అత్తా' యనఁగా భోక్త. భుజించువాఁడని యర్థము. ఈయత్తృశబ్దమే ప్రకరణమునందు ప్రత్యక్షముగ వినరాదు, కాని యత్తృశబ్దముచేఁ దెలియవచ్చెడి భోక్తృభావము, భోక్తృవిషయమగు భోగ్యము. వినఁబడునట్టి శ్రుతిని సూచింపఁ దదర్థబోధకమగు నీయత్తృశబ్దమును సూత్రకారులు సూచనమునకు స్మరించియున్నారు. ఆశ్రుతి యెద్దియనఁగాఁ గఠోపనిషత్తునందలి మొదటి ఖండమున రెండవ వల్లియందుఁ దుదిమంత్రము.

"యస్య బ్రహ్మ చక్షత్త్రం చోభే భవత ఓదనః మృత్యు ర్యస్యోపసేచ నంక ఇత్థా వేదయత్రసః (1-2-25) అనునది.

ఈమంత్రార్థమువలనఁ దెలియవచ్చెడి భోక్త సాంఖ్యాభీష్టుఁడు ను భోక్తయగు పురుషుఁడేయని సాంఖ్యవాదము. ఇందు వినఁబడు భోజనద్రవ్య విశేషముచే సకలచరాచర భూతప్రపంచము గ్రహింపఁబ డుటవలన సకలచరాచర భూతములను భుజించు భోక్త సర్వభూతలయ కారకుఁడగు బ్రహ్మమే కావలయునని యధికరణ తాత్పర్యము.

ఇందలి రెండవసూత్రముచే నీవాక్యముగల ప్రకరణమంతయు బ్రహ్మప్రకరణమేగావున నిందలి బ్రహ్మముకంటె వేఱగు పురుషుని నత్తగా గ్రహించుట యసమంజసమని పరమతాత్పర్యము.

3. గుహాధికరణము.

గుహాధికరణమనునది "గుహాంప్రవిష్టావాత్మానౌహి తద్దర్శ నాత్, విశేషణాచ్చ" యను రెండు సూత్రములతో నొప్పుచున్నది. ఈసూత్రమునందుఁ దెలియవచ్చెడి "గుహాంప్రవిష్టౌ" యనుమంత్రలిం గముచే "ఋతం పిబంతౌ సుకృతస్యలోకే గుహాంప్రవిష్టౌ, పరమే పరా ర్ధే! ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పంచాగ్నయో యేచ త్రిణాచి కేతా" యను కఠవల్లియందలి ప్రథమఖండమందలి ప్రథమమంత్రము ప్రకృతాధికరణమున విషయవాక్యమని సువ్యక్తమగుచున్నది. ఈశ్రుతి యందు వినఁబడు "గుహాంప్రవిష్టౌ" యను శబ్దముచేఁ దెలియవచ్చెడి రెండుపదార్థములును బుద్ధి పురుషులని సాంఖ్యవాదము ప్రకరణవిశేష మునుబట్టి "గుహాంప్రవిష్టౌ" యను వాక్యముచే "ఆత్మానౌ =జీవా త్మపరమాత్మలిద్దరును గ్రహింపఁబడవలయునని యధికరణతాత్పర్యము. అంతియకాని బుద్ధిపురుషు లెంతమాత్రము గాకపోవుటచే సాంఖ్యాభిప్రే తుఁడగు పురుషుఁడిందుఁ బ్రసక్తుఁడుగాఁడని యభిప్రాయము. ఈయధి కరణన్యాయము ననుసరించియే ముండకమునందలి మూఁడవముండకము

నందు మొదటివల్లియొక్క ప్రథమమంత్రమగు "ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్న న్నన్యోఽభిచా కశీతి" యను మంత్రమునందుఁగూడ "ద్వాసుపర్ణా" యను శ్రుతిచే నభీష్టములగునవి జీవాత్మపరమాత్మలేయనియుఁ బాకృతపక్షులెంతమాత్రము గావనియు శ్రుతియందలి రూపకవిశేషముచే గ్రహింపవలయును.

4. అంతరాధికరణము

అంతరాధికరణమను నాల్గవయధికరణము "అంతరఉపపత్తేః" యను సూత్రము మొదలుగాఁగల్గి "అనవస్థితేరసంభవాచ్చ నేతరః" యను సూత్రమంతముగాఁగల యైదుసూత్రములతోనొప్పుచున్నది.ఇందు దొలుత నిర్దిష్టమైనది యధికారసూత్రము. అధికారసూత్రము బ్రహ్మశబ్దము ననువృత్తముగావించినచో "అంతరః, బ్రహ్మ, ఉపపత్తేః" యనుసూత్రము సిద్ధించును. సూత్రమునందలి 'యంతర శబ్దము శ్రుతియందు వినవచ్చెడి శబ్దముగాక విషయశ్రుత్యర్థమును' సూచించు పదముగా సూత్రకారులచే స్మరింపఁబడినది. అనఁగా నంతరశబ్దము మంత్ర లింగముగాదు. అధికారగుణసూత్రముల సందర్భవిశేషమును విచారింప ఛాందోగ్యమునందలి నాలుగవయధ్యాయముయొక్క పదునైదవఖండమునందలి తొలిమంత్రమగు "యఏషోఽక్షిణి పురుషో దృశ్యతే, ఏష ఆత్మేతి హోవాచై తదమృతమభయమేతద్బ్రహ్మేతి" యనునది యీయధికరణమునకు విషయవాక్యమని దెలియుచున్నది. ఈవాక్యమునందు "ఏషః పురుషః దృశ్యతే" యని వినవచ్చుచున్న పురుషశబ్దముచే స్వాభీష్టుఁడగు పురుషుఁడు వినవచ్చుచున్నాఁడని సాంఖ్యవాదము. వినవచ్చెడి పురుషుఁడు "ఏష ఆత్మేతి హోవాచ, ఏతదమృత మేతదభయమేతద్బ్రహ్మేతి" యని పరామర్శింపబడుటచే వేదాంతములయందుఁ దెలియవచ్చెడి బ్రహ్మాత్మయేగాని వేఱొక సాంఖ్యపురుషుఁడుగాదని "అంతరః బ్రహ్మ ఉపపత్తేః" యని స్మరింపఁ

బడుచున్నది. గుణసూత్రములలో మొదటిమూఁడుసూత్రములు నధికా రసూత్రార్థమును బోధించుచున్నవి. గుణసూత్రములలోఁ దుదిసూత్ర మగు "అనవస్థితే రనుభవాచ్చ నేతర" యను దానిచే హేతుప్రద ర్శనపురస్సరముగ 'నఇతరః' =పురుషుఁడెంతమాత్రముగాఁడని సాంఖ్య వాదము ద్రోసివేయబడుచున్నది.

5 అంతర్యామ్యధికరణము

అయిదవదియగు నంతర్యామ్యధికరణము మూఁడుసూత్రము లతో నొప్పుచున్నది. అందు మొదటిది సిద్ధాన్తప్రదర్శకము. రెండు మూఁడుసూత్రములు పూర్వపక్షులగు సాంఖ్యులవాదమును నిరసించు నవి. ఇందు మొదటిదియగు నధికారసూత్రమున బ్రహ్మశబ్దమున కను వృత్తిచేసినచో, అంతర్యామీ, బ్రహ్మ, అధిదైవాదిషు తద్ధర్మ వ్యప దేశాత్తని సూత్రరూపము సిద్ధించుచున్నది. ఈయధికారసూత్రము నందలి యంతర్యామిశబ్దముచే బృహదారణ్యకమునందలి యంతర్యామి బ్రాహ్మణమంతయు నీయధికరణమునందు విషయవాక్యమని సువ్యక్త మగుచున్నది. ఈబ్రాహ్మణమునందు వినవచ్చెడి యంతర్యామి శబ్ద ముచే సాంఖ్యాభిప్రేతజగత్కారణమగు ప్రధానమును, "యఆత్మనితి ష్ఠన్న" ను వాక్యముచే వినవచ్చెడి యాత్మ పురుషుఁడు నను రెండు తత్త్వములు వినవచ్చుటచే నీయంతర్యామి బ్రాహ్మణముస్వవాదోప బృంహకమని సాంఖ్యవాదము. అట్టిసాంఖ్యవాదమున కవకాశములేద నీయు నధిదైవాదులయందు వినవచ్చెడి యన్తర్యామికి "తద్ధర్మవ్యప దేశాత్ =బ్రహ్మధర్మములే వినవచ్చుటవలన" నంతర్యామి బ్రహ్మమె యని యధికారసూత్రార్థము. ఇక నీబ్రాహ్మణమున నంతర్యామికిఁ జెలి యవచ్చెడి ధర్మములు ప్రధానమునకు సంభవింపకపోవుటచేతను బ్రధాన మునకుఁ గల్పింపఁబడిన ధర్మములీ ప్రకరణమున వినఁబడకపోవుటచేతను నంతర్యామిశబ్దముచేఁ బ్రధానమెంతమాత్రము గ్రహింపఁబడుట కవ కాశములేదని "నచస్మార్తమతద్ధర్మాభిలాపాత్" ను రెండవసూ

త్రిము పరగుచున్నది. ఈసూత్రమునందలిస్మార్తపదము సాంఖ్యస్మృతి యందుఁ గల్పింపఁబడిన ప్రధానపరము. సూత్రకారులు ప్రధానపద మశబ్దమని "ఈక్షతే ర్నాశబ్దమ్" ను సూత్రముసఁ దొలుతనే నిర్వచించిరి. ఆశబ్దమును స్మరించుట యనుచితమగు నాశయముతో నాశబ్దమునకు శిష్టసమ్మతమగు నర్థవిశేషము లేకపోవుటవలన నద్దియో యొకతీరునఁ తత్కాల్పనికత్వమును సూచించు "అనుమానము, ఆనుమానికము, స్మార్తము" ను పదములచేఁ దన్నిరసనవిషయమున నద్దానిని సూచించుచుందురు. కావునఁ బ్రధానము జగత్కారణమని యేతీరునను నెవ్వఁడు తలచినను నయ్యది శ్రీకృష్ణద్వైపాయనుల కెంతమాత్రము సహ్యముకాదని నిశ్చయింప నొప్పును. ఇఁక మూఁడవసూత్రముచే సాంఖ్యాభిప్రేతుఁడగు పురుషుఁడే బ్రాహ్మణమున నెంతమాత్రము వినఁబడలేదని "శారీరశ్చోభయ యేపి హి భేదే నైన మధీయతే" యను మూఁడవసూత్రము స్మరింపఁబడుచున్నది. ఈసూత్రమునందుఁ బూర్వసూత్రమునుండి నఞ్ పదమున కనువృత్తిచేసి యర్థమును గ్రహింపవలయును. అది యెట్లనఁగా న శారీరశ్చ పురుషుఁడుగూడ నీప్రకరణమున వినరాడు. ఏలయన ఉభ యేపి హి=కాణ్వులుమాధ్యందినులన రెండుశాఖలవారుగూడ, ఏనం= ఇచట వినవచ్చెడి యాత్మను, భేదేన=అన్తర్యామియగు బ్రహ్మముకంటె వేఱుగా, అధీయతే=పఠించుచున్నారు. అనఁగా నీరెండు శాఖలవారిచేఁగూడ నన రెండుశాఖలకుఁజెందిన యంతర్యామిబ్రాహ్మణములచేఁగూడ నంతర్యామియగు బ్రహ్మ జీవాత్మకంటె వేఱుగాఁ బఠింపఁబడుచున్నది. గావున నీజీవాత్మ సాంఖ్యాభిప్రేతుఁడగు పురుషుఁడెంతమాత్రముగాఁడు. ఏలయన- సాంఖ్యులచేఁ బురుషునికంటెను బ్రధానముకంటెను వేఱుగా బ్రహ్మ మొకటి నిర్ణయింపఁబడి యుండలేదుగదా! కావున నిచటియాత్మ సాంఖ్యాభిప్రేతుఁడగు పురుషుఁ డెంతమాత్రముగాడు. పోనిండు [ఒకప్పుడు సాంఖ్యైకదేశులగు యోగులు ప్రధానపురుషులకంటె విలక్షణుఁడగు నీశ్వరుని నంగీకరించుచున్నారుగదా! అట్టి యోగివాదపోషక మీబ్రాహ్మణము

గునా యన్నచో నట్లునుగాదు. ఏలయన యోగులచే నంగీకరింపఁబడు నీశ్వరుఁడుగూడఁ బురుషవిశేషమే గావునఁ బురుషకోటి ప్రవిష్టుఁడగుటచే బ్రహ్మ మెంతమాత్రముగాఁడు. అంతియగాదు యోగుల కభిప్రేతుఁడగు నీశ్వరుఁడు జగత్కారణముగాక తటస్థుఁడుగఁ దలంపఁబడుచున్నాఁడు. బ్రహ్మమన్ననో జగమున కభిన్ననిమిత్తోపాదానకారణము. కావున నీయంతర్యామి బ్రాహ్మణమునందు సాంఖ్యయోగతంత్రముల కించుకయేనియు గతికానరాదను నభిప్రాయముతో మూఁడవసూత్రము పరఁగుచున్నది.

నిర్దేశింపవలయు విషయము

ఇచట వేదాన్తవిజ్ఞాన సునిశ్చితార్థముకై నిర్దేశింపవలసిన మహత్తమవిషయ మొండు గలదు. అదేదియనఁగా గుహాధికరణమునందలి 'గుహా' శబ్దవాచ్యమగు శరీరమున జీవాత్మ పరమాత్మలను రెండాత్మలు ద్రష్టలుగా నున్నట్లు ప్రతిజ్ఞ చేయఁబడియె. అట్టి విషయమునే ముండకశ్రుతియగు "ద్వాసుపర్ణాసయుజా సఖాయా సమానవృక్షం పరిష స్వజాతే" యనునదిగూడ బలపఱచుచున్నదని యిట నిర్దేశింపఁబడియె. ఇఁక నీయన్తర్యామ్యధికరణమునందన్ననో జీవాత్మ యంతర్యామియగు బ్రహ్మముకంటె వేఱుగనున్నదని ప్రదర్శింపఁబడియె. ఇట్లొకే దేహమునందు నిద్దఱు ద్రష్ట లంతర్యామియనియు జీవుఁడనియు నెట్లు ప్రదర్శింప వీలగుచున్నది? ఇయ్యది బ్రహ్మాత్మైక్యమను సకలవేదాన్తసిద్ధాన్తమునకు బాధకముగాదా యనిన నంతర్యామికంటె భిన్నముగా నుపదేశింపఁబడిన యాత్మను నంతర్యామి బ్రాహ్మణము సర్వవిధముల నిషేధించుచున్నది. అద్దాని సరసతనుగ్రహించిన పూర్వనిర్దిష్టమగుబాధ కెంతమాత్ర మవకాశములేదు. అదేదియన— "ఏషత ఆత్మాఽన్తర్యామ్యమృతోఽదృష్టో ద్రష్టాఽశ్రుతః శ్రోతామతోమం తాఽవిజ్ఞాతో విజ్ఞాతానాన్యోఽతోస్తిద్రష్టానాన్యోతోఽస్తిశ్రోతా నాన్యోఽతోస్తిమంతా, నాన్యోతోఽస్తి విజ్ఞాతైషత ఆత్మాఽన్తర్యా మ్యమృతోఽతోఽన్య

దార్తం "తతోహోద్దాలక ఆరుణిరుపరరామ" (బృహ. 3-7-23) అని.
ఏతద్వాక్యమువలన జీవాత్మల కభేదముపదేశింపఁబడిన నుద్దాలకుఁడు నిశ్శంకముగ విరమించినట్లు సువ్యక్తమగుచున్నదిగదా! ఏతదర్థమునే "తత్త్వమసి" మొదలగు మహావాక్యము లుద్ఘోషించుచున్నటుల సువిదితమే. మఱియు వేదాంతములయందు వినవచ్చెడి జీవబ్రహ్మ విభేద వ్యపదేశ మవిద్యచే బయల్వెడలిన దేహేంద్రియోపాధినిమిత్తముగాని పారమార్థిక మెంతమాత్రము గాదు. ప్రత్యగాత్మ యొక్కటియే. రెండవ ప్రత్యగాత్మ లెన్నటికి సంభవింపవు. ఒకే ప్రత్యగాత్మ కీభేదవ్యవహార ముపాధికృతము. ఆకాశమునకు ఘటాకాశము మహాకాశమని యుపాధి భేదముచే భేదవ్యవదేశ మెట్లుగల్గుచున్నదో యాతీరుననే జీవబ్రహ్మము లకు భేదవ్యపదేశ ముపాధికల్పితము. ఇట్టి భేదవ్యపదేశము ననుసరిం చియే జ్ఞాతృజ్ఞేయాది భేదశ్రుతులు ప్రత్యక్షాది ప్రమాణములు సంసారా నుభవము విధిప్రతిషేధశాస్త్రము, మున్నగునదంతయు వ్యవహారకాల మున ప్రామాణ్యము నందుచున్నది.

6. అదృశ్యత్వాధికరణము

ఆఱవ యధికరణ మదృశ్యత్వాధికరణము నాఁబడుచున్నది. ఇందు మూఁడుసూత్రములు గలవు. అందు మొదటిది యగు "అదృ శ్యత్వాది గుణకో ధర్మోక్తే" యనునది యధికారసూత్రమును సిద్ధాన్త ప్రదర్శకము నగుచున్నది. గుణసూత్రములు రెండును కేవలము సాంఖ్య మత నిరాసార్థకములే. అధికారసూత్రమునందు బ్రహ్మశబ్దమున కను వృత్తి చేయవలయును. దానంజేసి యదృశ్యత్వాది గుణములతోనొప్పు పదార్థము బ్రహ్మమే. ఏలయనఁగా "ధర్మోక్తేః = బ్రహ్మధర్మములు వినవచ్చుటవలన" నని సూత్రార్థము. ఈసూత్రమునందలి యదృశ్య త్వాదిగుణక మనుపదము శ్రుతిసిద్ధముగాక ప్రకరణసందర్భమును సూ చించుపదముగా సూత్రకారులచే స్మరింపఁబడియున్నది. కావున నీయదృ శ్యత్వాదిగుణములతోనొప్పు వస్తువిశేష మేప్రకరణమందు వినవచ్చు

చున్నదో యాప్రకరణ మీయధికరణమునందు విషయము. అదియెద్ది యనఁగా- ముండకమునందలి మొదటిఖండమునందలి మొదటివల్లి. దీని యందలి మైదాలు మంత్రములయందు వినవచ్చెడి "అథ పరాయ యాత దక్షర మధిగమ్యతే" "యత్తదద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షు శ్శ్రోత్రం తదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం, సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరా" యను మంత్రవిశేషము వివాదాధ్యాసితము. ఈమంత్రమున వినవచ్చెడి యద్రేశ్యత్వాదిగుణములతో నొప్పు భూతయోని ప్రధానమైనఁగానొప్పు, లేదా పురుషుఁడైనఁ గావచ్చునని సాంఖ్యవాదము. అయ్యది యసమంజసమనియు నద్రేశ్యత్వాదిగుణములతో నొప్పు భూతయోని బ్రహ్మమేగాని వేఱొండుగాదని యభిప్రాయము. ఈవాక్యమునందు వినవచ్చెడి విశేషణవ్యపదేశముచేతను భేదవ్యపదేశముచేతను బ్రధానముగాని పురుషుఁడుగాని యెంతమాత్రము గాదని "నేతరౌ" యను శబ్దములచే జెప్పఁబడుచున్నది. ఇంతియగాదు. ఈప్రకరణమునందు నాల్గవ మంత్రముచే "అగ్నిర్మూర్ధా, చక్షుషీ చంద్రసూర్యౌ దిశశ్శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః। వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ ఏష సర్వభూతాన్తరాత్మా" యను మంత్రముచే భూతయోనికి రూపవిశేషోపన్యాసము చేయఁబడుచున్నది గావునఁ బ్రధానముగాని పురుషుఁడుగాని యెంతమాత్రమిచట వినఁబడలేదని "రూపోపన్యాసాచ్చ" యను మూఁడవసూత్రముచేఁ జెప్పఁబడుచున్నది.

రెండవ సూత్రమునుండి మూఁడవసూత్రమునకు "నేతరౌ" యను పదముల కనువృత్తిచేసి సూత్రార్థయోజన సేయవలయును. ఇట్లు ముండకప్రకరణమున బ్రహ్మమే వినఁబడుచున్నదిగాని ప్రధాన పురుషు లెంతమాత్రము వినఁబడలేదని యధికరణ తాత్పర్యము.

7. వైశ్వానరాధికరణము

ఈపాదమున నంతిమమగు నధికరణము వైశ్వానరాధికరణము. ఇందు "వైశ్వానర స్సాధారణ శబ్దవిశేషాత్" ను సూత్రము మొదలు గాఁగల్గి "ఆమనన్తి చైన మస్మిన్న్" ను సూత్రమంతముగాఁ గల్గిన తొమ్మిదిసూత్రములు గలవు. ఈతొమ్మిదిసూత్రములును బ్రిదర్శించు నర్థవిశేషమునుబట్టి మూఁడుభాగములుగ నొప్పుచున్నది. అందు మొదటిరెండు సూత్రములును సిద్ధాన్తప్రదర్శకములు మూఁడునాల్గు సూత్రములురెండును బూర్వపక్షవాద నిరాసార్థకములు. మిగిలినయైదు సూత్రములును శిష్టులగు మీమాంసకులయొక్కయు శ్రుత్యంతరములయొక్కయు నభిప్రాయప్రిదర్శకములు. ఇట్లుమూడుతెఱఁగుల నీయధికరణార్థము ప్రవర్తించుచున్నది.

ఈయధికరణమున "వైశ్వానర స్సాధారణశబ్ద విశేషాత్" ను నధికార సూత్రమునందు బ్రిహ్మశబ్దమునకు ననువృత్తిచేసిన, వైశ్వానరుఁడు ప్రికరణమున వినవచ్చెడి సాధారణశబ్దములలో విశేషమును గ్రహించుటవలన బ్రహ్మమే యని నిర్ధారణచేయఁబడుచున్నదని నధికార సూత్రార్థము సిద్ధించుచున్నది. ఇచట వైశ్వానరశబ్దము శ్రౌతపదమే యగుచుఁ బ్రికరణవిశేషమును సూచించుచున్నది. ప్రికరణవిశేషమన్ననో ఛాందోగ్యమునందలి యైదవప్రిపాఠకమున వినవచ్చెడి పదునొకండవ ఖండముమొద లిరువదినాలుగవ ఖండమువఱకు వ్యాపించియున్న ప్రకరణవిశేషము. ఈప్రకరణమునకు వైశ్వానర విద్యాప్రికరణమని పేరు.

ఈప్రికరణమునందు వినవచ్చెడి వైశ్వానర శబ్దముచే జాఠరాగ్ని యుపదేశింపఁబడుచున్నదా, భూతాగ్నియా, భూతాగ్న్యభిమానిని యగు దేవతయా, శారీరుఁడా లేక బ్రిహ్మమా యని సందేహము. ఇట్టి సంశయమున నధికారసూత్రముచేతను దదనంతరవర్తియగు గుణ సూత్రముచేతను నీప్రకరణమున వినవచ్చెడి వైశ్వానరుఁడు బ్రిహ్మమే

యని ప్రతిజ్ఞ సేయఁబడి తదుత్తరమునఁ బరఁగు సూత్రద్వయముచేఁ బర పక్షములు నిరసింపఁబడుచున్నవి. పిమ్మట "సాక్షాదపి విరోధం జైమినిః, అభివ్యక్తే రిత్యాశ్మరథ్యః, అనుస్మృతే ర్బాదరిః" యను మూఁడు సూత్రములచే జైమిన్యాశ్మరథ్య బాదరులను ముప్వురు శిష్టులగు మీమాంసకాగ్రేసరుల యభిప్రాయములు ప్రదర్శింపఁబడి యట్టియభిప్రాయములపై మఱల "సంపత్తేరితి జైమిని స్తథాహి దర్శయతి" యను సూత్రముచే జైమిని పరమతాత్పర్యము సప్రమాణముగ నిర్వచింపఁబడియె. ఇట్టిజైమిని యాశయమును వేటొకశ్రుతి పరిపోషించుచున్నదని సూత్రకారులు "ఆమనంతి చైనమస్మిన్న"ని స్మరించుచు నధికరణము నుపసంహరించుచున్నారు. కావున నిచట వైశ్వానరుఁడు బ్రహ్మమే.

ఇట నధికారసూత్రముచేఁ బ్రదర్శింపఁబడిన సిద్ధాన్తనిర్వాహణమునకై యభిప్రాయ విశేషములను బ్రదర్శించుచు స్మరింపఁబడిన తుదిదైదు సూత్రములవలన గ్రహింపవలసిన విషయవిశేష మెద్దియనఁగా నీయధికరణసందర్భమునుజూచిన సూత్రకారులతోపాటు మీమాంసకాగ్రేసరులు ముప్వురును గలిసి వైశ్వానరవిద్యాప్రకరణమునుగూర్చి పూర్ణముగ విచారించి ఈప్రకరణమునందలి వైశ్వానరశబ్దము సర్వవిధముల బ్రహ్మపరమే యని నిర్ధారణగావించినట్లు స్పష్టమగుచున్నది. ఈయధికరణవిషయముననే గాదు. మరికొన్ని యధికరణములయందు గూడ నీమీమాంసకాగ్రేసరుల నామములు స్మరింపఁబడి యున్నవి. వీరినామములేగాక మఱియైదునామములుగూడ వినఁబడుచునేయున్నవి. "తదుపర్యపి బాదరాయణ స్సంభవాత్" (1-3-26) అను సూత్రమున బాదరాయణుని పేరు వినఁబడుచున్నది. "ఉత్క్రమిష్యత ఏవం భావాది త్యౌడులోమిః" (1-4-21) అను సూత్రమున నౌడులోమియను మీమాంసకుని నామము స్మరింపఁబడియున్నది. "అవస్థితే రితి కాశకృత్స్నః" (1-4-22) అనుసూత్రమునఁ గాశకృత్స్నుఁడను మీమాంసకుని నామము వినవచ్చుచున్నది. "చరణా దితి చేన్నోపలక్షణా ర్థేతి కార్ష్ణా

జినిః" (3-1-9) అనుచోఁ గార్ష్ణాజినియను మీమాంసకనామము శ్రవణ గోచరమగుచున్నది. "స్వామినః ఫలశ్రుతే రిత్యాత్రేయః" (3-4:44.) అను సూత్రమున నాత్రేయనామము స్మరింపఁబడుచున్నది.

ఇట్లుచటచట నీయెనిమిది నామములును స్మరింపఁబడియున్నవి. ఇందు బాదరాయణులనువారు సూత్రకారులగు శ్రీకృష్ణద్వైపాయనమహర్షులే. మిగిలినమీమాంసకు లేడుగురును సూత్రకారులచే శ్రుత్యర్థవిచారమునందు నప్రతిహతులగు సమర్థులని గ్రహింపఁబడిన మీమాంసకాగ్రేసరులు మీమాంసా సంప్రదాయము నొకింత యోజించినచో వీరలెనమండ్రును శిష్టులగు మీమాంసకులుగాఁ బరిగణింపఁబడిన మహనీయులనియు వారు సమావిష్టులై వేదాన్తమును బుష్కలముగ విచారించి ప్రదర్శించిన సిద్ధాన్తవిశేషములే యీమీమాంసాశాస్త్రముగ సూత్రకారులచేఁ బ్రదర్శింపఁబడెననియు సుకరముగ గ్రహింపవచ్చును. కావున నీవేదాన్తమీమాంసాశాస్త్ర మన్ననో యొక శ్రీకృష్ణద్వైపాయనుల యాశయమే గాక వారలతోఁ గూడిన యెనమండ్రు మీమాంసకాగ్రేసరులయొక్క పరమతాత్పర్యమనియు దానంజేసియే యక్కాలమునుండి వైదికధర్మానుయాయు లందఱుచేతను బరమప్రమాణముగ నీమీమాంసాశాస్త్రము శిరసావహింపఁబడుటకుఁగల ముఖ్యకారణమని గ్రహింపవచ్చును. ఇట్టి న్యాయమే జైమినిమహర్షిప్రణీతంబగు ధర్మమీమాంసాశాస్త్రంబునకుఁ గూడ వర్తించుచున్నది. కావున నయ్యదియు నిట్టిప్రామాణ్యమును వహింప నీరెండు శాస్త్రంబులును నాఁటంగోలె నేఁటివఱకు వైదిక ధర్మానుయాయులకుఁ బరమప్రమాణములుగ శిరసావహింపఁబడుచున్నవి. కావున వేదవేదాన్తార్థ జిజ్ఞాసువుల కెల్లరకు నీరెండు శాస్త్రంబులు పరమప్రమాణములు నాదర్శకములుగ నున్నవి. కావుననే యీశాస్త్రంబులకు విరుద్ధములగు వాదములు కువాదములుగ నిరసింపఁబడుచున్నవి. ఈవేదాన్తదర్శనమందలి "ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః" (2-1-12) అను సూత్రమున శిష్టశబ్దముచేఁ బూజనీయులగు నీయెనమం

డుగ్ర మీమాంసకాగ్రేసరులును గ్రహింపవలయును. ఆతీరుననే "అప రిగ్రహా చ్చాత్యన్త మనపేక్షా" (2-2-17) అను సూత్రమునందు శిష్ట శబ్దమున కనువృత్తి జేసి యచటఁగూడ నీయెనమండుగ్ర మీమాంసకా గ్రేసరులనే శిష్టులుగ గ్రహించి సూత్రార్థమును యోజింపవలయును. కావున నీవేదాన్తమీమాంసాశాస్త్రముచేఁ బ్రదర్శింపఁబడిన సకల వేదాన్త తాత్పర్యమును దద్విరుద్ధమగు నర్థములఁ బ్రతిపాదించెడి కువాదముల నిరసనమును నిట నుదాహరింపఁబడిన నెనమండ్రుగ్ర మీమాంసకులకుఁ బరమతాత్పర్యమే యని సువ్యక్తము.

తృతీయ పాదము.

రెండవపాదమునందుఁ గొన్ని యస్పష్టబ్రహ్మలింగ శ్రుతులు బ్రహ్మపరముగ సమన్వయింపఁబడినవి. అయ్యవి విశేషరూపముతోఁ నొప్పు నుపాస్యబ్రహ్మమును బోధించు వాక్యములుగా నున్నవి. ఇఁక నీమూఁడవపాదమునందన్ననో యస్పష్ట బ్రహ్మలింగవాక్యములే విమర్శింపఁబడునుగాని యయ్యవి జ్ఞేయమగు నిర్విశేషబ్రహ్మమును బోధించు వాక్యములుగా నొప్పుచున్నది. దానంజేసియే యీ రెండుమూఁడు పాదములయొక్క భేదప్రకల్పనము సిద్ధమగుచున్నది. ఈమూఁడవపాదము నలుబదిమూఁడు సూత్రములుతోఁ నొప్పుచుఁ పదుమూఁడధికరణములుగ విభజింపఁబడియె. అందు 2,5,9,11,12, అధికరణములు ఛాందోగ్యము నందలి వాక్యములతోఁ సంబంధించియున్నవి. 3,13 అధికరణములు బృహదారణ్యకముతోఁడను 1,6 అధికరణములు ముండకముతోఁడను, 7,10 అధికరణములు కఠోపనిషత్తుతోఁడను, నాల్గవ యధికరణము ప్రశ్నోపనిషత్తుతోఁడను సంబంధించియున్నది. ఎనిమిదవ యధికరణమన్ననోఁ ప్రసంగవశమునగల్గిన విద్యాధికారముతోఁ సంబంధించినట్టియు శాస్త్రవిశేషముతోఁ సంబంధించినట్టియుఁ గొన్నివిషయములఁ జర్చించుట కుపదేశింపఁబడుచున్నది.

ఇట్లీ మూఁడవపాదము కఠ, ప్రశ్న, ముండక, ఛాందోగ్య బృహదారణ్యకములతో సంబంధించియున్నది. ప్రశ్నోపనిషత్తుయొక్క ప్రస్తావ మీయొక్కపాదమునందే స్మరింపఁబడియున్నది. ప్రశ్నోపనిషత్తునటుంచినచో రెండుమూఁడుపాదములు కేవలము ఛాందోగ్య బృహదారణ్యక ముండక కఠోపనిషత్తులను మాత్రమే యనుసరించి యున్నటుల సువ్యక్తమగుచున్నది.

1. ద్యుభ్వా ద్యధికరణము.

ద్యుభ్వాద్యధికరణమను తొలి యధికరణము. "ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్" ను సూత్రము మొదలుగాఁ గల్గి "స్థిత్య దనాభ్యాం చ" యనుసూత్ర మంతముగాఁ గల్గిన యేడుసూత్రములతో నొప్పుచున్నది. అందు మొదటి రెండును సిద్ధాన్తప్రదర్శకములు. మూఁడవది ప్రధాననిరసనపరము, మిగిలిన నాల్గుసూత్రములు పురుషప్రశంసావిశేషనపరములు. మొదటిసూత్రమున బ్రహ్మశబ్దమున కనువృత్తి చేసిన "ద్యుభ్వాద్యాయతనం బ్రహ్మ, స్వశబ్దాత్"నుస్వరూపము సిద్ధించును. స్వశబ్దమనఁగా నాత్మశబ్దముచు బ్రహ్మశబ్దమునని యర్థము. బ్రహ్మాత్మశబ్దములు రెండును వేదాంతములయందు బ్రహ్మమునందు రూఢములగుచున్నవి. కావున నియ్యవి బ్రహ్మమునకు స్వశబ్దములని చెప్పఁబడుచున్నవి. 'ద్యుభ్వాద్యా యతనమ్మ' ను శబ్దము శ్రుత్యర్థమును సూచించుటకై సూత్రకారులచే స్మరింపఁబడిన సాధ్యపదము. ఈపదమునకు ద్యులోక భూలోకములు మొదలుగాఁగల మనఃప్రాణములకు నాధారమని యర్థము. ఏతదర్థబోధకమగు వాక్యము ద్వితీయ ముండకమునందలి రెండవఖండముయొక్క యైదవ మంత్రముగా నలరారుచున్నది. అదెద్దియనఁగా "యస్మిన్ ద్యౌః పృథివీ చాంతరిక్ష మోతం మనః ప్రాణై శ్చసర్వైః, తమేవైకం జానథ ఆత్మాన మన్యావాచో విముంచ థామృత స్యైషసేతుః" అని ఈవాక్యమునందుఁ దెలియవచ్చెడి ద్యులోకాదులకాధారము ప్రధానమైనను బురుషుఁడైనను గావచ్చునని సాంఖ్యవాదము

ఈమంత్రమునందు "తమేవైకం జానథ ఆత్మానమ్"ని యాత్మశబ్దము చే నీయాధారము పరామృష్ట మగుటవలన ననంతరమునఁ బదునొకండ వ మంత్రము "పురుష ఏవేదం విశ్వంకర్మ తపోబ్రహ్మ పరామృతమ్" ని యు "బ్రహ్మైవేద మమృతం పురస్తాద్బ్రహ్మపశ్చాద్బ్రహ్మ దక్షిణత శ్చోత్తరేణ" యని బ్రహ్మశబ్దముగూడ వినవచ్చుటచేతను నీయాయతనము బ్రహ్మమేగాని వేఱొండుగాదని యధికారసూత్ర తాత్పర్యము. రెండవసూత్ర మధి కారసూత్రార్థమును బోషించుచున్నది. "నానుమాన మతచ్ఛబ్దాత్"ను మూఁడవసూత్రము ఈప్రకరణమునందు "అతచ్ఛబ్దాత్= ప్రధానమును బోధించు శబ్దములు లేకుండుటవలన, అనుమానం= ప్రధానము, న = ఈయాయత మెంతమాత్రము గాదని ప్రధానవాదమును నిరసించుచున్నది. 'ప్రాణభృచ్చ' యను నాలుగవ సూత్రము మొదలు తుది నాలుగుసూత్రములును బురుషప్రసక్తిని ద్రోసివేయుచున్నవి. ఇందు 'ప్రాణభృచ్చ' యను సూత్రమునందుఁ బూర్వసూత్రమునుండి 'నఞ్' పదమున కనువృత్తి చేయవలయును. 'ప్రాణభృత్' నఁగా బురుషుఁడని యర్థము.

2. భూమాధికరణము

రెండవదియగు భూమాధికరణము "భూమాసం ప్రసాదాదధ్యుపదేశాత్, ధర్మోపపత్తేశ్చ"యను రెండుసూత్రములతో నొప్పుచున్నది. అందు మొదటిది యధికారసూత్రము. ఈయధికారసూత్రమున బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసి యోజించినచో, సంప్రసాదాత్ అధి=సుషుప్తియందుఁ దెలియఁబడెడి ప్రాణముకంటె మీఁదుగా,ఉపదేశాత్=భూమయుపదేశింపఁబడుటవలనఁ బ్రకరణమునఁ దెలియవచ్చునట్టి భూమ బ్రహ్మమేయని సిద్ధాన్తము. ఈభూమయను శబ్దము ఛాందోగ్యసప్తమాధ్యాయమగు నారద సనత్కుమార సంవాదమున నిరువదిమూఁడిరువదినాల్గు ఖండములలో వినవచ్చుచున్నది. ఈ యేడవ యధ్యాయమునకు 'భూమవిద్య'యని శిష్టవ్యవహారము. ఈ ప్రకరణమునందలి

భూమశబ్దము యోగరూఢిచే బ్రహ్మవాచకముగా నలరారుచున్నది.

3. అక్షరాధికరణము

అక్షరాధికరణమగు మూడవయధికరణము "అక్షరమంబరాంతధృతే" యను సూత్ర మధికారసూత్రముగాఁగల్గి మూఁడుసూత్రములతో నొప్పుచున్నది. ఈయధికారసూత్రమున బ్రహ్మశబ్దానువృత్తి చేసి యోజించిన "అక్షరం బ్రహ్మ, అంబరాంతధృతే" యని సిద్ధించును. అంబరాంతధృతేః =పృథ్వి మొదలుగాఁగల్గి యాకాశ మంతముగాఁగల్గిన వికారజాతము నంతయు ధరించుటవలన నీయక్షరశబ్దవాచ్యము బ్రహ్మమే యని సూత్రార్థము. ఈయధికరణమున స్మరింపఁబడిన యక్షరము బృహదారణ్యకమునందలి యైదవయధ్యాయమున నెనిమిదవ బ్రాహ్మణముగా నొప్పు గార్గిబ్రాహ్మణమున గార్గి యాజ్ఞవల్క్య సంవాదమునను నేడవవాక్యముమొదలు పండ్రెండవవాక్యమువఱకుఁగల యైదువాక్యములందు వినవచ్చుచున్నది. ఇందు వినవచ్చెడి యక్షరశబ్దము బ్రహ్మవాచకముగాఁ బరగుచున్నది. అంతర్యామిబ్రాహ్మణమున నంతర్యామిస్వరూపముతోఁ దుల్యమగు వర్ణన మీయక్షరమునకు వినవచ్చుచున్నది.

"తద్వా ఏతదక్షరం గార్గ్యదృష్టం ద్రష్టృశ్రుతం శ్రోత్రమతం మంత్రవిజ్ఞాతం విజ్ఞాతృ నాన్యదతోఽస్తి ద్రష్టృ, నాన్యదతోఽస్తి శ్రోతృ నాన్యదతోఽస్తి మంతృనాన్యదతోఽస్తి విజ్ఞాత్రేతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశఓతశ్చప్రోతశ్చేతి" (5-8-11) "ఏషత ఆత్మాన్తర్యామ్యమృతోఽ దృష్టోద్రష్టాఽశ్రుతః శ్రోతాఽమతోమన్తాఽ విజ్ఞాతో విజ్ఞాతా నాన్యోఽతోఽస్తి ద్రష్టా, నాన్యోతోఽస్తి శ్రోతా నాన్యోఽతోఽస్తి మంతా నాన్యోఽతోఽస్తి విజ్ఞాతైషత ఆత్మాన్తర్యామ్యమృతోఽతోఽన్యదార్తమ్" (5-7-23) ఈశ్రుతియందు వినవచ్చెడి యాయంబరాన్తధృతి ప్రధానమునకుఁగూడ సంభవించును గావున నీయక్షరము ప్రధానసూచకమే యన నట్లుగాదని వారించుటకై "సాచప్రశాసనాత్, అన్య

భావవ్యావృత్తేశ్చ" అను గుణసూత్రములు రెండును పరఁగుచున్నవి. అనఁగా సాచ= నీయంబరాంతధృతి, ప్రశాసనాత్= వృష్కలమగు నాజ్ఞవలనఁ గల్గుచున్నదని వినవచ్చుటచే ప్రశాస్తయగు నక్షరము చేతనమగు బ్రహ్మమే గావలయుగాని యచేతనమగు ప్రధాన మెంతమాత్రముగాదని యభిప్రాయము. ఈశ్రుతియందు వినవచ్చెడి ద్రష్టృత్వాది ధర్మము లన్యభావ మనఁగా బ్రధానభావమును నిరసించుచున్నవని మూఁడవసూత్రము.

4. ఈక్షతి కర్మాధికరణము.

నాలుగవ యధికరణ మీాక్షితి కర్మాధికరణమునాఁ బడుచున్నది. ఇందు "ఈక్షితి కర్మవ్యపదేశాత్సః" యను నధికారసూత్ర మొకటియే స్మరింపఁబడియున్నది. ఈయధికరణమున నభీష్టమగు వాక్యము "యఃపునరేతం త్రిమాత్రేణోమి త్యేతేనైవాక్షరేణ పరంపురుష మభిధ్యాయీాత సతేజసిసూర్యేసంపన్నః' యను ప్రశ్నోపనిషత్తునందలి యైదవప్రశ్నమందలి యైదవమంత్రముగా నొప్పుచున్నది. ఈవాక్యమునందలి పురుషశబ్దముచే స్వాభీష్టుఁడగు పురుషుఁడు వినఁబడుచున్నాఁడని సాంఖ్యవాదము. ఈ శ్రుతియందు వినఁబడు పురుషుఁడభిధ్యానమునందు విషయముగ నుపదేశింపఁబడుటచే బ్రహ్మమేయని యధికారసూత్ర తాత్పర్యము.

"సః ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుషమీాక్షతే" యను శ్రుతియందలి యీాక్షతికర్మయే యభిధ్యానము. అట్టి యభిధ్యానమునందు విషయముగ "పురుషమీాక్షతే"యని పురుషుఁడు వినఁబడుటవలనను, నట్టిపురుషుడు జీవఘనముకంటెఁ బరాత్పరుఁడని "పరాత్పరమ్మ"ని చెప్పఁబడియుండుటచేతను నీ"పరమ్మ"ను విశేషణముచేతనే "పరంపురుషమ్మ"ని విషయవాక్యముచే నిర్దిష్టమగుటవలన విషయవాక్యమున వినవచ్చుపురుషుఁడు జీవఘనముకంటెఁ బరమగు పురుషుఁడని

సిద్ధాన్తము. ఈసూత్రమునందున్న "ఈక్షతికర్మ వ్యపదేశాత్త్"నుపదము "పరాత్పరం పురిశయం పురుషమీక్షతే" యను శ్రుతిమూలకము. దానంజేసి యీయధికరణమున నుదాహరింపఁబడిన ప్రశ్నోపనిషద్వాక్యమే విషయవాక్యమని గ్రహింపవలయును.

5. దహరాధికరణము

ఆయిదవ యధికరణమగు దహరాధికరణము "దహరఉత్తరేభ్యః" యనుసూత్రము మొదలుగాఁగల్గి "అల్పశ్రుతేరితిచేత్తదుక్తమ్మ"ను నెనిమిదిసూత్రములతో నొప్పుచున్నది. ఇందుఁదొలిసూత్ర మధికారసూత్రము. గుణసూత్రములేదు నధికారసూత్రార్థమును బోధించువాద విశేషరూపములే. అధికారసూత్రమునందు బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసిన "దహరః బ్రహ్మ, ఉత్తరేభ్యః" యను సూత్రము సిద్ధించును. ఇచట దహరశబ్దముచే నీశబ్దమునకు విశేష్యముగాఁ బరఁగు నాకాశశబ్దమునిటగ్రహింపవలయు. ఉత్తరేభ్యః=ఉత్తరగ్రంథమునఁ దెలియవచ్చు హేతువులవలన దహరః=దహరాకాశము. బ్రహ్మ=బ్రహ్మమే"యని సూత్ర తాత్పర్యము. ఈయధికరణమున నధికారసూత్రముతోఁగూడిన మొదటి యైదుసూత్రములును ఛాందోగ్యమునందలి యష్టమప్రపాఠకమున మొదటి యాఱుఖండముల యర్థమును బ్రతిపాదించుటకును, మిగిలిన మూఁడుసూత్రములు ననఁగా "ఉత్తరాచ్చేదావిర్భూత స్వరూపస్తు" యను సూత్రము మొదలుగాఁగల మూఁడుసూత్రములును నాయష్టమాధ్యాయమునందలి మిగిలిన తొమ్మిదిఖండములయొక్క యర్థమును బ్రతిపాదించుటకుఁ బ్రవర్తించుచున్నవి. దానంజేసి యీ యధికరణము ఛాందోగ్యమునందలి యష్టమప్రపాఠకము విషయముగాఁగల్గియున్నదని గ్రహింపవలయును.

ఈప్రపాఠకమునందలి ప్రధానవాక్యము "అథయదిదమస్మిన్ బ్రహ్మపురేదహరం పుండరీకంవేశ్మ దహరోఽస్మిన్నంతరాకాశస్తస్మిన్య

దంతస్త దన్వేష్టవ్యమ్। తద్వావ విజిజ్ఞాసితవ్యమితి” యనునది. ఈవాక్య మునందు వినవచ్చెడి “దహరోఽస్మిన్నంతరాకాశ”యను దహరాకాశ ము భూతాకాశమా లేక బ్రహ్మమా”యని విశయము. పై రెండును గాక పురుషుఁడేయని సాంఖ్యవాదము. ఇచట దహరాకాశము బ్రహ్మమే యని యధికారసూత్రార్థము. కావుననే యీయష్టమప్రకరణము దహ రవిద్యాప్రకరణమని శిష్టవ్యవహారముకును గనుచున్నది.

6. అనుకృత్యధికరణము

ఆఱవ యధికరణమగు ననుకృత్యధికరణము “అనుకృతేస్తస్యచ, అపిచస్మర్యతే” యను రెండు సూత్రములతో నొప్పుచున్నది. అను కృతి శబ్దార్థముచేతను, ‘తస్య’ యను శ్రౌతలింగముచేతను “నతత్ర సూర్యోభాతి, న చంద్రతారకం నేమావిద్యుతో భాంతి కుతోయ మగ్నిః। తమేవభాన్తమను భాతిసర్వంతస్యభాసా సర్వమిదం విభాతి” యను ముండకోపనిషత్తునందలి రెండవవల్లియందలి పదియవమంత్ర మీయధికరణమునకు విషయవాక్యమని సూచింపఁబడుచున్నది. ఈమం త్రమునందలి “తస్యభాసా” యను పాదమునందున్న, తస్య శబ్దము సూత్రమున స్మరింపఁబడెను. ఈమంత్రమువలనఁ దెలియవచ్చెడియర్థ మేమనఁగాఁ బ్రకాశించుచున్న యీవస్తువు ననుసరించి సర్వప్రపంచము ప్రకాశించుచున్నది. అద్దానియొక్క కాంతిచేతనే యీప్రపంచమంతయు బ్రకాశించుచున్నదని యీజగమునకు ననుకృతి వినవచ్చుచున్నది. ఇట్టి యనుకృతికిఁ గారణమగు నదెద్దియని సందేహము గలుగ నయ్యది ‘బ్రహ్మమ’ని నిర్వచింప నీయధికరణము పరఁగుచున్నది. ఈసూత్రము నందు ‘సః,బ్రహ్మ’ యను శబ్దముల కనువృత్తిచేసి సూత్రార్థమును యోజించునది. రెండవసూత్రమగు “అపిచస్మర్యతే” యనునది భగవద్గీ తయందలి “నతద్భాసయతే సూర్యో నశశాంకో నపావకః। యద్గత్వా ననివర్తన్తే తద్ధామ పరమంమమ” “యదాదిత్య గతంతేజో జగద్భాస

యత్తేజోఽఖిలం । యచ్చంద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధిమామకమ్” (గీ. 15-6,12)అను గీతములను సూచించుచుఁ బైయధికారసూత్రాభిప్రాయమునే పోషించుచున్నది.

7. ప్రమితాధికరణము

ప్రమితాధికరణమగు నేడవ యధికరణము “శబ్దాదేవప్రమితః, హృద్యపేక్షయాతు మనుష్యాధికారత్వాత్” ను రెండుసూత్రములతో నొప్పుచున్నది. ఇందు మొదటిదియగు నధికారసూత్రమున బ్రహ్మశబ్దము ననువృత్తిచేసిన “శబ్దాదేవప్రమితః బ్రహ్మ” యను సూత్రస్వరూపము సిద్ధించును. “ప్రమిత” యన పరిమాణవిశేషముతో నొప్పువాఁడని యర్థము. ఈపదము శ్రుత్యర్థమును సూచించుటకై సూత్రకారులచే స్వీకరింపఁబడిన సాక్ష్యపదము. శ్రుతియందుఁ బరిమాణముతో వినఁబడువాఁడు బ్రహ్మమే, ఏలయన నట్టిపురుషుఁడు వాక్యశేషమున “ఈశానో భూతభవ్యస్య” యనుశబ్దముచేఁ బరామృష్టుఁడగుచున్నాఁడు గావున నని సూత్రార్థము. ఈయధికరణముచే నుద్దేశింపఁబడిన విషయవాక్యమెట్టిదనఁగాఁ గఠోపనిషత్తునందలి నాలుగవవల్లియందు వినవచ్చెడి పన్రెండు పదమూఁడుమంత్రములు. అవెవ్వియనఁగా— “అంగుష్ఠమాత్రఃపురుషః మధ్య ఆత్మనితిష్ఠతి” “అంగుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః॥ ఈశానో భూతభవ్యస్య సఏవాద్య సఉశ్వ ఏతద్వైతత్” ననవి ఈవాక్యములయందు వినవచ్చెడి యంగుష్ఠమాత్ర పురుషుఁడు సాంఖ్యాభీష్టపురుషుఁడే యని సాంఖ్యవాదము. అట్టి యంగుష్ఠమాత్రపురుషుఁడు సాంఖ్యపురుషుఁడుగాక బ్రహ్మమే యని యధికరణసిద్ధాంతము. సర్వగతమగు బ్రహ్మ మంగుష్ఠమాత్రపురుషునిగ వర్ణించుట యుచితమా యన నుపాసనాసౌకర్యమునకై బ్రహ్మమున కుపలబ్ధిస్థానమగు హృదయము స్థానముగా నుపదేశింపఁబడుటయు నట్టి హృదయపరిమాణవిశేషమునుబట్టి యౌపాధికమగు నంగుష్ఠపరిమాణము బ్రహ్మ

మున కుపదేశింపఁబడుటయు శాస్త్రసమ్మతమని రెండవసూత్రము ప్రవర్తించుచున్నది. హృదయపరిమాణ మంగుష్ఠమాత్రపరిమాణమాయన మనుష్యహృదయము నియతముగ నంగుష్ఠపరిమాణమునే గల్గియున్నది. శాస్త్రము మనుష్యులఁగూర్చి ప్రవర్తించుచున్నది గావున మనుష్యుల హృదయమునకు నియతపరిమాణమగు నంగుష్ఠపరిమాణమే యిచట బ్రహ్మమున కుపదేశింపఁబడుచున్నది. సాంఖ్యులచే నిట్టిపరిమాణ విశేషముతోఁ బురుషు నుపాసింపవలయునని యెచ్చటఁ జెప్పఁబడియుండలేదు గదా! కావున సాంఖ్యపురుషుఁడిందు వినవచ్చెడి పురుషుఁడుగాఁడని యభిప్రాయము.

8. దేవతాధికరణము.

దేవతాధికరణమను నెనిమిదవ యధికరణము" తదుపర్యపి బాదరాయణః సంభవాత్త్"ను సూత్రము మొదలుగాఁగల్గి "భావంతు బాదరాయణోఽస్తిహి" యనుసూత్రమంతముగాఁగల్గిన యెనిమిదిసూత్రములతో నొప్పుచున్నది. ఈ యధికరణమున నాద్యంతసూత్రములు రెండు నధికారసూత్రములే. ఇఁకనాలుగవసూత్రమగు "అతఏవచనిత్యత్వమ్" నునదిగూడ నధికారసూత్రమే. ఈమూఁడుసూత్రములచేతను మూఁడు విశేషములు ప్రతిజ్ఞచేయఁబడుచున్నవి. కావున నియ్యవి మూఁడును నధికారసూత్రములుగ గ్రహింపఁబడుచున్నవి. ఇందు "తదుపర్యపి బాదరాయణస్సంభవాత్త్"ను సూత్రముచే మనుజులకు దేవతలకుఁగూడ బ్రహ్మవిద్యయందధికారముగలదని ప్రతిజ్ఞచేయఁబడుచున్నది. అంతిమసూత్రమగు "భావంతు బాదరాయణోఽస్తిహి"యనుదానిచే దేవతలకు మనుష్యులవలెనే కరచరణాద్యవయవ విశిష్టమగు విగ్రహవత్త్వము ప్రతిజ్ఞచేయఁబడుచున్నది. మూఁడవ యధికారసూత్రమగు "అతఏవచనిత్యత్వమ్"ను దానిచే వేదముయొక్క నిత్యత్వమున పౌరుషేయత్వమును స్వతఃప్రామాణ్యమును బ్రతిజ్ఞచేయఁబడుచున్నవి. ఈమూఁడిటి

యందు మొదటి రెండు ప్రతిజ్ఞలును మీమాంసకాగ్రేసరులగు జైమినిచే నంగీకృతములుగావని "మధ్వాదిష్వసంభవాదనధికారం జైమిని" యను నాఱవసూత్రముచేఁ బ్రదర్శింపఁబడినది. అయ్యది బాదరాయణ మహర్షిచే నిరసింపఁబడి సయుక్తముగను సశాస్త్రీయముగను సిద్ధాన్తీకరింపఁబడినట్లు "భావంతు బాదరాయణోఽస్తిహి" యను నుపసంహార సూత్రము ప్రదర్శింపఁబడుచున్నది. "అతఏవచ నిత్యత్వమ్మ"ను సూత్రముచేఁ బ్రతిజ్ఞచేయఁబడు వేదప్రామాణ్య విశేష ముభయులకును సర్వవిధముల సమ్మతమే యగుచున్నది. దేవతలకుఁ గర్మలయందధికారము లేదని ప్రదర్శించిన జైమినిచే వారలకు విగ్రహవత్త్వముగూడ లేదని యు దేవతలనఁగా నాయాయిమంత్ర స్వరూపవిశేషములే యనియుఁ బూర్వమీమాంసాశాస్త్రమునఁ బ్రదర్శింపఁబడెను. ఇంతియకాదు దేవతలకు విగ్రహవత్త్వమంగీకరించినచో వేదనిత్యత్వమునకు భంగమువాటిల్లునని జైమినియాశయము. జైమినిదలంచునట్లు దేవతలకుఁ గర్మలయందధికారములేకపోయినను నట్లే మధ్వాది విద్యలయందధికారము లేకపోయినను మధ్వాది విద్యలకంటె భిన్నమగు విద్యలయందును బ్రహ్మవిద్యయందును దేవతలకధికారమున్నదనియు దేవతలకు విగ్రహవత్త్వము సర్వప్రమాణసిద్ధమగుచున్నదనియు నయ్యది వేదనిత్యత్వమున కెంత మాత్రము బాధకముగాదనియు వేదమున వినవచ్చెడి దేవతలు ఋషులు మొదలుగాఁగలవారలయొక్క నామవిశేషములు వ్యక్తివిశేషబోధకములుగాక యాకృతివిశేషబోధకములును స్థానవిశేషబోధకములు నగుటంజేసి వ్యక్తినాశనముచే నాకృతికిఁగాని స్థానమునకుఁగాని నాశప్రసంగము గలుగదుకావున నవ్వానిబోధించు వైదికశబ్దములయొక్క నిత్యత్వాదికమునకు బాధకమెంతమాత్రములేదని బాదరాయణమహర్షుల పరమతాత్పర్యము.

ఇచట వినఁబడు బాదరాయణమహర్షియే పూజ్యులగు సూత్రకారులు. సూత్రకారులు తమయొక్క యాశయములను సూత్రము

లందుఁ బ్రదర్శించునపుడు తమనామముల నిత్తెఱంగునసూత్రములందుఁ బ్రాస్పించి సూత్రముల స్మరించుట శిష్టసంప్రదాయము. ఇయ్యదియే యనఁగా దేవతావిగ్రహత్త్వము దేవతలకు విద్యాధికారము పూర్వోత్తర మీమాంసలకు రెండిటికిఁ దెలియవచ్చెడి భేదవిశేషము. ఈయధికరణమునందలి నిర్ణయమును జైమిని బాదరాయణులిద్దరును మీమాంసాసమయమునఁగలిసిచేసిన నిర్ణయమేయని మీమాంసాకోవిదులు గ్రహింపఁగలరు.

9. అపశూద్రాధికరణము

అపశూద్రాధికరణమనెడి తొమ్మిదవ యధికరణము "శుగస్య తదనాదరశ్రవణాత్తదాద్రవణాత్సూచ్యతేహి" యను నధికారసూత్రము మొదలుగాఁగల్గిన నైదుసూత్రములతో నొప్పుచున్నది.

ధర్మమీమాంసాశాస్త్రమున దేవతలకుఁ గర్మాధికారములేదని నిర్వచింపఁబడినట్లే శూద్రులకుఁగూడఁ గర్మయందధికారములేదని నిర్వచింపఁబడియె. వేదాన్త మీమాంసా శాస్త్రమునందన్ననో కర్మయందధికారములేని దేవతలకు విద్యయందధికారము కలదని వ్యవస్థచేయఁబడియె. అద్దానిపై ధర్మమీమాంసాశాస్త్రమునఁ గర్మాధికారము లేదని నిర్ణయింపఁబడిన శూద్రులకు దేవతలయట్లు బ్రహ్మవిద్యయందధికారముగలదాయని సంశయముగలుగఁగా నట్టిసంశయమును వారించి నిర్ణయమును బ్రదర్శింపనీయధికరణము ప్రవర్తించుచున్నది. ధర్మమీమాంసాశాస్త్రమునందు శూద్రులకుఁ గర్మాధికారము నిరసింపఁబడుటను నట్టిహేతువులు ప్రదర్శింపఁబడెనో యాహేతువులు బ్రహ్మవిద్యాధికారమునందును సమానములే యగుటంజేసియు నంతకంటె విశేషహేతువులెవ్వియు లేకుండుటంజేసియు శూద్రులకు బ్రహ్మవిద్యాధికారములేదనియే యధికరణ తాత్పర్యము. కావున శూద్రులకు బ్రహ్మ

విద్యయందధికారములేదని తాత్పర్యము. ఈదేవతాధికరణాపశూద్రాధి కరణములు రెండును ప్రసంగాను, బ్రసక్తిచే స్మరింపఁబడినవి.

10. కంపనాధికరణము

కంపనాధికరణమను నీపదియవ యధికరణము "కంపనాత్" అను నధికారసూత్రముతో నొప్పుచున్నది. కంపనాత్=చలించుట వలనని యర్థము. కంపనమనెడు నర్థమునుగల్గినపదముతో నొప్పు శ్రుతిని సూచింప సూత్రకారులచే స్మరింపఁబడిన సాధ్యపదమీకంపనపదము కంపనమనెడి యర్థమునుగల్గినధాతువు 'ఏజృ'ధాతువని "ఏజృకంపనే" యనెడి శిష్టస్మృతివలనఁ దెలియవచ్చుచున్నది. కావున 'ఏజృ'ధాతువు యొక్క రూపవిశేషముతో నొప్పు శ్రుతి యీయధికరణమునకు విషయ వాక్యమని సూచింపఁబడుచున్నది. అట్టివాక్యమెద్దియనఁగాఁ గఠోపనిష త్తునందలి యాఱవవల్లిలోని "యదిదంకించ జగత్సర్వం ప్రాణఏజతి నిస్సృతం।మహద్భయం వజ్రముద్యతం యఏతద్విదురమృతాస్తేభవన్తి" యను రెండవమంత్రము ఈవాక్యమునందు నీపరిదృశ్యమానమగు జగ మంతయుఁ బ్రాణమునందుఁ బయల్వెడలి చలించుచున్నదని వినవచ్చు చున్నది. ఇట్టిప్రాణము పంచవృత్తులతోఁగూడిన వాయువా లేక బ్ర హ్మమా యనునది విశయము. జగదుత్పత్తి స్థితిలయములకుఁగారణమని దెలియవచ్చెడి యీప్రాణము బ్రహ్మమేగాని వేఱొండుగాదని సిద్ధా న్తము. సూత్రమునందు శ్రుతినుండి ప్రాణశబ్దమును సూత్రమునుండి బ్రహ్మశబ్దమునను వృత్తిచేసి యర్థమును యోజింపవలయును. అట్టి యనువృత్తిచే కంపనాత్, ప్రాణో బ్రహ్మ"యని సూత్రరూపము సిద్ధిం చుచున్నది.

11. జ్యోతిరధికరణము.

జ్యోతిరధికరణమనెడి పదునొకండవ యధికరణము "జ్యోతిర్దర్శ

నాత్త్''ను నధికారసూత్రముతో నొప్పుచున్నది. ఈసూత్రమునందు బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసిన "జ్యోతిః, బ్రహ్మ, దర్శనాత్త్''ని సూత్రరూపము సిద్ధించుచున్నది. "దర్శనాత్=ప్రకరణసందర్భము వలనఁ బ్రదర్శింపఁబడుటచే, జ్యోతిః=జ్యోతిశ్శబ్దము, బ్రహ్మవాచకమే యని యర్థము.

ఇయ్యధికరణముచే నభిప్రేతమగు శ్రుతి "ఏషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్యస్వేన రూపేణాభి నిష్పద్యతే'' (ఛాం 8. 12-3) యనునది. ఇచట జ్యోతిశ్శబ్దము తేజోధాతుపరమా లేక బ్రహ్మపరమా యనిన నీశ్రుతి యుపసంహారముగాఁగల ప్రకరణము "యఆత్మా అపహతపాప్మా నిజరోవిమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసః''యను శ్రుతిచే నుపక్రమింపఁబడుచున్నది గావున నుపక్రమమునందు నుపదేశింపఁబడిన యపహతపాప్మత్వాది గుణముతో నొప్పునట్టి యాత్మయే యిచటజ్యోతిశ్శబ్దముచేఁ బరామర్శచేయఁబడుట వలన నీజ్యోతిశ్శబ్దము బ్రహ్మవాచకమని తాత్పర్యము.

12. ఆకాశాధికరణము

సంప్రెండవదియగు నాకాశాధికరణము "ఆకాశోఽర్థాన్తరత్వాది వ్యపదేశాత్త్''ను నధికారసూత్రముతో నొప్పుచున్నది. ఈసూత్రమునందు బ్రహ్మశబ్దానువృత్తిచేసినచో 'ఆకాశోబ్రహ్మ, అర్థాన్తరత్వాది వ్యపదేశాత్త్'ను సూత్రరూపము సిద్ధించును. ఈయధికరణమున నభీష్టమగు విషయవాక్యము ఛాందోగ్యముయొక్క యెనిమిదవ ప్రపాఠకమునఁ బదునాలుగవ ఖండమునందలి మొదటివాక్యము అదెద్దియనఁగా "ఆకాశోనై నామ నామరూపయోర్నిర్వహితా।తే యదంతరాతద్బ్రహ్మ "తదమృతం సఆత్మా''యనునది.

ఈవాక్యమునందలి యాకాశశబ్దము భూతాకాశపరమా లేక

బ్రహ్మపరమాయను విశయముగలుగ నీయాకాశము నామరూపములయొక్క నిర్వహితా=కారణమనియు నయ్యదియే బ్రహ్మమనియు నమృతమనియు నాత్మయనియు బ్రహ్మలింగములు వినవచ్చుటంజేసి బ్రహ్మమేగాని వేఱొకటిగాదని యభిప్రాయము.

13. సుషుప్త్యుత్క్రాన్త్యధికరణము

ఈపాదమునందుది యధికరణమగు సుషుప్త్యుత్క్రాన్త్యధికరణము "సుషుప్త్యుత్క్రాన్త్యోర్భేదేన; పత్యాదిశబ్దేభ్యః" యను రెండు సూత్రములతో నొప్పుచున్నది. ఇందధికారసూత్రమగు మొదటిసూత్రమునందుఁ బూర్వసూత్రమునుండి 'వ్యపదేశాత్తను పదమున కనువృత్తి చేయవలయును. అనఁగా సుషుప్తియందు నుత్క్రాన్తియందును భేదము చేఁజెప్పఁబడియుండుటచే నీప్రకరణమున వినవచ్చెడి పురుషుఁడు బ్రహ్మమే గాని వేఱొండుగాదని యభిప్రాయము. ఈయధికరణమున నభిప్రేతమగు ప్రకరణము బృహదారణ్యకమునందలి మూఁడవబ్రాహ్మణమున నేడవ వాక్యము మొదలుగాఁగల ప్రకరణవిశేషము. అయ్యది "కతమఆత్మేతి యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుషః" యను ప్రారంభింపఁబడుచున్నది. ఈప్రకరణసారము శ్రీవిద్యాశంకర భగవత్పాదులచే మనోహరముగను నర్థగంభీరముగను సకలవేదాన్తసిద్ధాన్తసారసంగ్రహముగను నొక్కశ్లోకముచేఁ బ్రదర్శింపఁబడినది. "కంజ్యోతిస్తవభానుమానహనిమే రాత్రౌప్రదీపాదికం। స్యాదేవంరవిదీపదర్శనవిధౌ కింజ్యోతిరాఖ్యాహిమేచక్షుస్తస్య నిమీలనాదిసమయే కింధీర్ధియో దర్శనే। కింతత్రాహమతోభవాన్పరమకంజ్యోతిస్తదస్మిప్రభో॥"

చతుర్థపాదము

"అథాతో బ్రహ్మజిజ్ఞాసా"యని బ్రహ్మమీమాంస ప్రతిజ్ఞ చేయఁబడి "జన్మాద్యస్యయత"యని బ్రహ్మలక్షణము చెప్పఁబడియె.

బ్రహ్మమునకుఁ జెప్పఁబడిన జగజ్జన్మాదికారణత్వమను లక్షణము ప్రధానమునకుఁగూడ సమానమేయని నట్టిప్రధానమశబ్దముగావున జగత్కారణమెంతమాత్రముగాదని "ఈక్షతేర్నాశబ్దమ్"ని ప్రతిజ్ఞచేయఁబడెను. వేదాంతవాక్యములయొక్క గతిసామాన్యము బ్రహ్మకారణవాదముననే పర్యవసితమనియుఁ బ్రధానకారణవాదమునకెంతమాత్రమనుకూలము కాదనియు గడచిన గ్రంథముచే సర్వవిధముల బ్రతిపాదింపబడెను. ఇకసామాన్యముగ బ్రధానకారణవాదమునుగూర్చిన గొన్నివిషయము లు నిరసింపఁబడవలసియుండుటచే నవ్వానిని నిరసించి సిద్ధాన్తము నుప సంహరింప నీనాలుగవపాదము ప్రవర్తించుచున్నది.

ఈనాలుగవపాదమిరువది యెనిమిది సూత్రములతోఁ గూడిన యెనిమిదధికరణములతో నొప్పుచున్నది.

1. ఆనుమానికాధికరణము

ఈనాలుగవపాదమునందలి మొదటియధికరణమానుమానికాధికరణమని చెప్పఁబడుచున్నది. ఇయ్యది "అనుమానికమప్యేకేషామితిచేన్న, శరీరరూపక విన్యస్తగృహీతేర్దర్శయతిచ"యను సూత్రము మొదలుగాఁగల్గి "మహద్వచ్చ"యను సూత్రమంతముగాఁ గల్గిన యేడు సూత్రములతో నొప్పుచున్నది. ఇందు మొదటిది యధికారసూత్రము

ఇందలి యానుమానికశబ్దము ప్రధానపరము. సూత్రార్థమేమనఁగాఁ బ్రధానముగూడఁగఠవల్లియందుఁ దద్బోధకమగు నవ్యక్తపదముచే వినవచ్చుచున్నదని సాంఖ్యుఁడు పలుక నీయవ్యక్తపదము శరీరరూపకవిన్యాసమునందు శరీరముగ బోధింపఁబడియుండుటచేఁ బ్రధానపరమెంతమాత్రముగాదని సూత్రార్థము. సాంఖ్యునిచేఁ బ్రదర్శింపఁబడిన శ్రుతివాక్యములు కఠోపనిషత్తునందలి మూఁడవవల్లియందలి

"ఇంద్రియేభ్యః పరాహ్యర్థా అర్థేభ్యస్తు పరంమనః।
మనసస్తుపరాబుద్ధిర్బుద్ధేరాత్మామహాన్పరః॥ ౧౦
మహతఃపరమవ్యక్త మవ్యక్తాత్పురుషఃపరః।
పురుషాన్నపరం కించిత్సాకాష్ఠాసాపరాగతిః॥ ౧౧

యనునవి ఈమంత్రములయందు "మహతః పరమవ్యక్తమ్మ"ను వాక్యమునందు వినవచ్చెడి యవ్యక్తపదము ప్రధానపరమని సాంఖ్యాశయము. ఈపదిపదునొకండు మంత్రములకుఁ బూర్వమున వినవచ్చెడి మూఁడునాల్గుమంత్రములలోని రూపకవిశేషమున వర్ణింపఁబడిన విషయములతో నీవాక్యములందుఁ బ్రదర్శింపఁబడిన విషయముల సరిపోల్చి నఁబరిశేషన్యాయముచే నీయవ్యక్తపదము శరీరపదముగఁ దెలియవచ్చును. కావునఁబ్రధానపరముగాదని తాత్పర్యము. ఏతదర్థమును బోధించుటకై రెండవసూత్రము మొదలుగాఁగల యైదుసూత్రములు పరగుచున్నవి! అంతిమసూత్రమగు 'మహద్వచ్చ'యను సూత్రమున్ననో ప్రధానమెటులనశబ్దమో యాతీరుననే ప్రధానకార్యముగా సాంఖ్యాభిప్రేతమగు మహత్తత్త్వముగూడ నశబ్దమేయనియు నట్టియర్థమును "బుద్ధేరాత్మామహాన్పరః" (కఠ. 1-2-10). "మహాన్తం విభుమాత్మానం" (కఠ. 1-2-22) అనుశ్రుతులు ప్రతిపాదించుచున్నవని స్మరించుచున్నది. సాంఖ్యుల కభిప్రేతమగు ప్రధానమును దదవ్యవహితోత్తరకార్యమగు మహత్తత్త్వమున శబ్దములేయని యీయధికరణసిద్ధాంతము.

2, చమసాధికరణము

రెండవ యధికరణమగు చమసాధికరణము "చమసవద విశేషాత్"ను సూత్రము మొదలుగాఁగల మూఁడుసూత్రములతో నొప్పుచున్నది.

పూర్వాధికరణమునఁ బ్రధానమహత్తత్త్వముల శబ్దములనినిర్వ

చింపను[illegible] "[illegible] లోహితశుక్లకృష్ణాం బహ్వీఃప్రజాః సృజమానాం [illegible] జహాత్యేనాం భు[illegible]" [illegible] యను మంత్రమునందలి 'అజా' శబ్దమువలన [illegible] నిరూపింపబడుచున్నదనియు సందులకాధారము '[illegible]' [illegible] చెప్పుచున్నాడు. 'లోహిత[illegible]' [illegible] సత్త్వరజస్తమోగుణ[illegible] సంబంధపురంగులచే ననుమేయ మగు [illegible] [illegible]ప్రధానమని. ఇట్లువలుక నీయజాశబ్దము "[illegible] యత్తోనిహితం విశ్వరూపమ్" [illegible] చమసశబ్దమునకు [illegible]యను నెట్లా [illegible] చమసశబ్దము [illegible] నీయజాశబ్దమునకు [illegible] నిర్ణయించవలెంగాని స్వేచ్ఛగా [illegible] "చమసవద విశేషాత్" అను సూత్రము [illegible]. [illegible] నీయజాశబ్దమువలనఁ గలిగెడు [illegible] "జ్యోతిరుపక్రమాత్తు" అను ద్వితీయసూత్రము [illegible] జమసశబ్దమునకు వాక్య శేషము [illegible] గ్రహించినట్లే యజాశబ్దమునకు వాక్య శేషము [illegible] సామాన్యవస్తురూపమగు నర్థము గ్రహింపఁబడవలయును. [illegible] సామాన్యవస్తురూపమనుటకు "లోహిత శుక్లకృష్ణా" [illegible] ప్రమాణము తేజమునకు లోహితరూప [illegible] శుక్లరూపమనియు నన్నశబ్దముచే నుపలక్షిత మగు పృథివికి కృష్ణరూపమనియు సుప్రసిద్ధమేగదా! కావున లోహిత శుక్లకృష్ణా[illegible] విశిష్టమగు నజాయనునది తేజోఽబన్న సామాన్యవస్తురూప[illegible]మని చెప్పినశ్రుతి యుక్తిసమ్మతముగ నుండును. కావున [illegible] ప్రధానపర[illegible]మాత్రముగాదని తాత్పర్యము.

3. సంఖ్యోప సంగ్రహాధికరణము

సంఖ్యోప సంగ్రహాధికరణమను నీమూఁడవ యధికరణము "నసంఖ్యోపసంగ్రహాదపినానాభావాదతిరేకాచ్చ"యను నధికారసూత్రములతో నొప్పుచున్నది. "అజ"మంత్రము తేజోఽబన్నసామ్యావస్థారూపముగ నిర్వచించి ప్రధానపరముగాదని వారింప సాంఖ్యుఁడు తత్త్వపాటున "యస్మిన్ పంచ పంచజనా ఆకాశ్చ ప్రతిష్ఠితః। తమేవ మన్య ఆత్మానం విద్వాన్బ్రహ్మామృతోఽమృతమ్మ"ను బృహదారణ్యకమునందలి యాజ్ఞవల్క్యాధ్యాయచతుర్థబ్రాహ్మణమునందలి పదునేడవ వాక్యమునుబలికి యందలి "పంచ పంచజనా"యను పదములచే స్వాభీష్టములగు నిరువదియైదు తత్త్వములు వినవచ్చుచున్నవని పలుకనట్లెంత మాత్రమునుగాదని యీయధికరణము స్మరింపఁబడుచున్నది.

'పంచపంచజనా' యను స్థలమునందు 'పంచపంచ'యనునది వీప్సయనియు నట్టివీప్సచే నైదైదులిరువదియైదను నెక్కఁముచే నిరుపదియైదనుసంఖ్య సిద్ధించుచున్నదనియు 'జనశబ్దము తత్త్వపరమనియు, దానం జేసి యిరువదియైదు తత్త్వము లీమంత్రముచే వినవచ్చుచున్నవనియు సాంఖ్యవాదము. 'పంచపంచజనా'యనుస్థలమునవీప్సచే సాంఖ్యుఁడుదలంచునట్లిరువదియైదనునర్థముసిద్ధింపదుగాని యిరువదియైదుసిద్ధించుననియనుకొన్నను నీవాక్యమునందు నిరువదియైదు తత్త్వములు వినవచ్చుటలేదని "నసంఖ్యోపసంగ్రహాదపి"యని యధికారసూత్రమున స్మరింపఁబడియె. అనఁగా, సంఖ్యోప సంగ్రహాదపి సంఖ్యను సమకూర్చినప్పటికి, న=సాంఖ్యతత్త్వసంఖ్య లభింపదు, ఏలయనఁగా, నానాభావాత్=తత్త్వములు పంచపంచకములుగ విభజింపఁబడక నానాభావములుగ,1, 7, 11, 5, 1 అను సంఖ్యారూపమున నైదుగ విభజింపఁబడియుండుటచేఁ బంచపంచకసిద్ధిలేదు. ఈసంఖ్యలచేఁ దెలియవచ్చు తత్త్వములెవ్వియన—ప్రధానమొక్కటి, మహదాదులేడు, ఇంద్రియములు పదునొకండు. భూతము

లైదు. పురుషుండిరువదియైదవ దనునవి. ఇట్లు సాంఖ్యతంత్రమునందలి యిరువ దియైదు తత్త్వములు నానావిధములుగ విభజింపఁబడుచుఁ బంచపంచమ భాగమునొందియుండలేదు. ఇంతియగాదు. ఈవాక్యమునందు "పంచ పంచజనా"యను శబ్దముతోఁ పాటాకాశశబ్దమొకటి వినవచ్చుచున్నది. దానంజేసి యిరువదియాఱు వినవచ్చుచున్నవి. అంతియకాదు. ఈయిరు వదియాఱింటికి నాధారమగు నాత్మయొకటి"అస్మిన్న"ను సప్తమ్యంతము చే వినవచ్చుచున్నది. దానంజేసి యీవాక్యమున వినవచ్చెడి సంఖ్యే యములు సాంఖ్యునిలెక్కచేఁ బరిగణించినను నిరువదియేడుగాఁ దెలియ వచ్చుచున్నవి. ఇట్టి సంఖ్యాతిరేకము "అతిరేకాత్త"ను సూత్రపదము చే స్మరింపఁబడుచున్నది. కావున నీవాక్యము సాంఖ్యతత్త్వము లిరువది యైదింటి నెంతమాత్రము పోషింపఁజాలదని యభిప్రాయము. ఇఁక నిచట సాంఖ్యుఁడు దలఁచునట్లు 'పంచపంచ' శబ్దములు పెప్సలగుచు 'జనా'యను శబ్దము ప్రత్యేకశబ్దమెంతయుగాదు. 'పంచజనా'యనునది సమస్తపదము. బహువచనాంతము. ఈశబ్దమునకేకవచనము 'పంచజన' యని. ఈపంచజనశబ్దము 'పంచ'యను సంఖ్యావాచకమును 'జన' పద మునుగలిసి సమస్తపదముగాఁ బరఁగుచున్నది. ఇట్టి సమస్తపదములు సంజ్ఞాసూచకములగుచు నందు వినవచ్చెడి సంఖ్యయందుఁ దాత్పర్యము నెంతమాత్రము గల్గియుండవని "దిక్సంఖ్యేసంజ్ఞాయామ్మ"ను పాణినీయ స్మృతివలనఁ దెలియవచ్చుచున్నది. ఇట్టి పంచజనశబ్దముతోఁ దుల్య మగుశబ్దములు, సప్తర్షిః, సప్తసింధుః, సప్తపర్ణః నవరాత్రమ్ చతూరా త్రం" అను మున్నగుపదములు విపులప్రయోగమును గనుచున్నవి. ఈపదములందు వినవచ్చు సంఖ్యావాచకమునకు సంఖ్యయందుఁదాత్ప ర్యము లేకసంఖ్యాబోధకత్వమునే గల్గియున్నవి. ఆతీరుననే ఈపదమునం దు వినవచ్చెడి సంఖ్యావాచకశబ్దముగూడ సంజ్ఞావాచక మగును. పంచ జనసంజ్ఞగలవారలైదుగురను నర్థమును బోధించుచున్నది. ఇచటఁబంచ జనసంజ్ఞగలవైదు నెవ్వియనఁగా "ప్రాణాదయోవాక్య శేషాత్, జ్యోతిషైకేషామసత్యన్నే" యను గుణసూత్రములచేఁ బ్రాణాదులైద

ని నిర్వచింపఁబడుచున్నది. అవెవ్వియనఁగాఁ ఘ్రాణము, చక్షువు, శ్రోత్రము, మనస్సు, అన్నము లేక జ్యోతి" యనునవి.

కావున సాంఖ్యతత్త్వముల కీవాక్యమునం దెంతమాత్రము గతిలే దని తాత్పర్యము.

4 కారణత్వాధికరణము

కారణత్వాధికరణమను నాలుగవయధికరణము "కారణత్వేన చాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః, సమాకర్షాత్" ను రెండుసూత్రములతో నొప్పుచున్నది. సాంఖ్యులు సర్వవిధములఁ బరాభవింపఁబడ సాంఖ్యతంత్రములందు వినవచ్చెడివి గాన మఱ్ఱి వేదాంతములందుఁ గూడ సృష్టివిషయమున సర్వవిధముల విగానము దెలియవచ్చుచుండ వేదాంతములుమాత్రము ప్రమాణమగునా యను నధిక్షేపమునుజేయ నట్టి యధిక్షేపమును వారించి రహస్యమును బ్రతిపాదింప నీయధికరణము వరఁగుచున్నది. వేదాన్తములయందు నొకచో "ఆత్మన ఆకాశస్సంభూతః" యని యాకాశము మొదలుగా సృష్టి వినవచ్చుచున్నది. వేఱొకచో "తత్తేజో உస్పృజత" యని తేజము మొదలుగాఁగల్గియు వేఱొకచో "సప్రాణ మసృజత" యని ప్రాణము మొదలుగాఁగల్గియు వేఱొకచో "అసదేవేద మగ్రఆసీత్, తత్సదాసీత్, తత్సమభవత్" ని యసత్పూర్వకముగను, నిట్లు పలుతావులందుఁ బలువిధములుగ సృష్టి వినవచ్చుచున్నది. అనఁగా వేదాన్తములందు సృష్టివాక్యములకు బ్రయోజనము వినఁబడకుండుటంజేసియు సృష్టికిఁ గారణమగు బ్రహ్మస్వరూపైక జ్ఞానమువలనఁ బరమప్రయోజనము వినఁబడుటవలనను వేదాన్తములకు బ్రహ్మమునందే తాత్పర్యము గాని సృష్టివాక్యములం దెంతమాత్రము తాత్పర్యములేదనియు, "ఫలవత్సన్నిధౌ అఫలంతదంగమ్" ను మీమాంసాన్యాయము ననుసరించి ఫలవత్తగు బ్రహ్మసాన్నిధ్యమున వినవచ్చెడి సృష్టివాక్యములు బ్రహ్మజ్ఞానసాధకములగుచు నంగభావము పొందియుండుటచే సర్వానియందు విగాన మొకప్పు

[illegible] విగానమునచేఁ గారణమగు బ్రహ్మ జ్ఞానము [illegible] గాన్పున సృష్టివాక్యవిగానము చే [illegible] లేదని యధికారసూత్ర [illegible]

"[illegible]" [illegible] శ్రుతియందలి యసచ్ఛబ్దము [illegible] యసఫిన్వ్యక్త నామరూపాత్మకమను [illegible] "[illegible]"ను గుణసూత్రముచే నిర్వ చింపఁబడు [illegible].

[illegible] యబ్రహ్మమునందుఁ బరమ తాత్పర్య [illegible] వక్కాణించుచున్నారు. ఇఁక సృష్టి [illegible] దృష్టిచేఁ దెలియవచ్చెడి విగానము [illegible] సామరస్యము గలదనియు రెండవ [illegible] బూర్ణముగ విమర్శింపఁబడి యుండుట [illegible] సంపూర్ణముగ వారింపఁబడుచున్నది.

౫ జగద్వాచిత్వాధికరణము.

జగద్వాచిత్వాధికరణమను నైదవ యధికరణము "జగద్వా చిత్వా"త్తను నధికారసూత్రముతోఁ గూడిన మూఁడుసూత్రములతో నొప్పుచున్నది.

పూర్వాధికరణముచే వేదాంతప్రామాణ్యమును సమర్థింప నీశ్వర సాంఖ్యుఁడు [illegible] బ్రాహ్మణమునందలి యజాతశత్రుసంవాద చతుర్థా ధ్యాయమున "యో వై బాలాకే ఏతేషాం పురుషాణాం కర్తా యస్య వై తత్కర్మ స వై వేదితవ్యః" యను పందొమ్మిదవ వాక్యమును బ్రదర్శించి యందుఁ దెలియఁబడవలయుననిచెప్పఁబడుచున్న కర్త సాంఖ్యాభిమతపురుషుఁడు గాని లేదా పరిస్పందలక్షణమగు కర్మకు నాశ్రయమగు ప్రాణముగాని గావలయుననియు "పురుషాణా" మను బహువచనముచే సాంఖ్యాభిమతమగు పురుషనానాత్వము వినవచ్చుచున్నదనియుఁ బలుక నిందు వినవచ్చెడికర్త బ్రహ్మమేగాని వేఱొకఁడు గాఁడనియు నీవాక్యమునందు వినవచ్చెడి

'పురుషాణాం, తత్కర్మ' యనుపదము జగద్వాచకములే యగుటంజేసి పురుషులకును గర్మకును గర్తగాఁ దెలియవచ్చెడి వ్యక్తి జగత్కారణమగు బ్రహ్మమేగాని వేఱొండుగాదనియుఁ బ్రదర్శింప "జగద్వాచిత్వాత్" ను నధికారసూత్రము స్మరింపఁబడియెను. ఏతదభిప్రాయ పరిపోషకములే మిగిలిన రెండుసూత్రములును. కావున నీశ్రుతిగూడ సాంఖ్యమతానుకూలముగాదని గ్రహింపవలయును.

6. వాక్యాన్వయాధికరణము

వాక్యాన్వయాధికరణమగు నీయాఱవ యధికరణము "వాక్యాన్వయాత్, ప్రతిజ్ఞాసిద్ధేర్లింగమాశ్మరథ్యః, ఉత్క్రమిష్యత ఏవంభావాదిత్యౌడులోమిః, అవస్థితేరితి కాశకృత్స్నః" యను నాల్గుసూత్రములతో నొప్పుచున్నది. బాలాక్యజాత శత్రుసంవాదము సాంఖ్యమతానుకూలమని ప్రదర్శింప మైత్రేయీ బ్రాహ్మణము ప్రియసంసూచితమగు నాత్మచే భోక్తనుపక్రమించుటవలన స్వాభిప్రేతుఁడగు పురుషు నుపదేశించుచున్నదని సాంఖ్యుఁడు మఱలబయల్వెడల నీమైత్రేయీ బ్రాహ్మణమునకు షడ్విధలింగములచేఁ దాత్పర్యనిర్ణయముచేసినఁ బరమాత్మయగు బ్రహ్మమునే యయ్యది ప్రదర్శించుచున్నదిగాని సాంఖ్యాభిప్రేతుఁడగు పురుషునెంతమాత్రము బోధింపలేదని "వాక్యాన్వయాత్"ను నధికారసూత్రముచేఁ బ్రతిజ్ఞచేయఁబడుచున్నది. ఈప్రకరణమునందు "ఆత్మావా అరేద్రష్టవ్యశ్శ్రోతవ్యోనిదిధ్యాసితవ్య"యని యాత్మసాక్షాత్కారమునుద్దేశించి శ్రవణమనననిదిధ్యాసములను విధించిన యాజ్ఞవల్క్యమహర్షి యాత్మవిజ్ఞానము నపేక్షించిన మైత్రేయికొఱకు శ్రోత్రియగు నామెయాత్మయే "మహాభూతమును నపారము ననంతమును శాస్త్రయోనియు విజ్ఞానఘనమునగు బ్రహ్మమేయని యుపదేశించుటవలన నీమైత్రేయీ బ్రాహ్మణము బ్రహ్మాత్మైక్యవిజ్ఞానము పరమపురుషార్థసాధకముగఁ బ్రదర్శించినట్లు స్పష్టమవుచున్నది. ఈబ్రాహ్మణమునందు బ్రహ్మాత్మైక్య విజ్ఞానమే వినవచ్చుచున్నటులమీమాంసకాగ్రేసరులగు

నాశ్మరథ్యులు, ఔడులోమి, కాశకృత్స్నులనుముగ్గురియభిప్రాయము గూడఁ బ్రదర్శింపఁబడినది. ఈముగ్గురు మీమాంసకులు నించుకయభిప్రాయభేదమును గల్గియున్నట్లు దెలియవచ్చుచున్నను నీప్రకరణమునందు నాత్మైకత్వమే యనఁగా బ్రహ్మాత్మైక్యమే వినవచ్చుచున్నదను నాశయము నేకగ్రీవముగఁ బడసియున్నారు. కావున నీమైత్రేయీబ్రాహ్మణముపక్రమణమునందు శాస్త్రయోనిత్వాధికరణమున సిద్ధాన్తప్రదర్శనమునకై సూచించిన సూత్రకారులు సమన్వయలక్షణోప సంహారమున నిగమనస్థానమునకొప్పు నీవాక్యాన్వయాధికరణమునఁగూడ సిద్ధాన్త ప్రకరణమునకై సూచించియున్నారు. కావున మైత్రేయీ బ్రాహ్మణము సర్వవేదాన్తములలోఁ బూజ్యతమమనియు నందలి సిద్ధాన్తము సకలవేదాంత సిద్ధాన్తమనియు సూత్రకారులు ప్రదర్శించినట్లు సువ్యక్తమగుచున్నది.

7 ప్రకృత్యధికరణము

ప్రకృత్యధికరణమను నేడవయధికరణము "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్"అను నధికారసూత్రమాదిగాఁగల్గి "యోనిశ్చహిగీయతే"యను సూత్రమంతముగాఁగల్గిన యైదుసూత్రములతో నొప్పుచున్నది. గడచిన యధికరణములచే నిరీశ్వర సాంఖ్యుఁడు సర్వవిధములఁబరాభవింపఁబడ నీశ్వరసాంఖ్యుఁడు బ్రహ్మముచేతనము జగత్కారణముగదా! చేతనమగు కారణమెప్పుడుఁగులాలాదులవలె నిమిత్తకారణముగావలయుఁగాని యుపాదానకారణమెంతమాత్రము గాఁజాలదు. కావునఁ బ్రధానమునకు నధిష్ఠాతగను బురుషులకు నుపాస్యుఁడుగను గల్పింపఁబడిన యీశ్వరుఁడే బ్రహ్మముగావలయునని బయల్వెడల బ్రహ్మము కేవల నిమిత్తకారణముగాక యుపాదానకారణముగూడ నగుచు నీపరిదృశ్యమానమగుజగంబునకన భిన్ననిమిత్తోపాదానకారణంబుగ వేదాన్తములవలన వినవచ్చుచున్నదని "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్"అను నధికారసూత్రమును స్మరియించుచున్నారు. ఈసూత్రము

నంమ బ్రహ్మశబ్దమున కనువృత్తిచేసి యర్థమును యోజింపవలయును. సూత్రార్థమేమనఁగా బ్రహ్మ=బ్రహ్మము,ప్రకృతిః=ఉపాదానకారణము చ=నిమిత్తకారణముగూడ, ఏలయన, ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్=ప్రతిజ్ఞలకును దృష్టాన్తములకును, నుపరోధమనగా విరోధములేకుండుటవలనని. ప్రతిజ్ఞయనఁగా "ఉతతమాదేశమ ప్రాక్ష్యోయేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాతంభవతి (ఛా.6-1-2) యను నుద్దాలక ప్రతిజ్ఞ. ఇందులకు దృష్టాన్తము " యథాసోమ్యైకేన మృత్పిండేన సర్వంమృణ్మయం విజ్ఞాతంస్యా ద్వాచారంభణం వికారో నామధేయం మృత్తికే త్యేవసత్యమ్మ"ను వాక్యము మొదలుగాఁ గలగ్రంథ విశేషము.

ఆతీరుననే" కస్మిన్నుభగవోవిజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతంభవతి" (ముం, 1-1-2) యనునది ప్రతిజ్ఞ, "యథాపృథి-వ్యామోషధయ స్సంభవన్తి" యనునదిదృష్టాంతము.

ఆతీరుననే "అత్మనిఖల్వ రేదృష్టేశ్రుతేమతే విజ్ఞాతఇదంసర్వం విదితమ్మ"ని యాజ్ఞవల్క్య ప్రతిజ్ఞ.

"సయథాదుందుభేర్వన్యమానస్య న బాహ్యాన్ శబ్దాన్ శక్నుయాద్గ్రహణాయ, దుందుభేస్తు గ్రహణేన దుందు-భ్యాఘాతస్యవాశబ్దోగృహీతః" యనిదృష్టాన్తము. ఇట్లువేదాన్తములయందుఁ బలువిధములఁ బ్రతిజ్ఞలచేతను దృష్టాన్తముల చేతను వాక్యాంతర ములచేతను జేతనమగు బ్రహ్మమే యుపాదాన కారణమని ప్రదర్శింపఁబడి యున్నదని యధికారసూత్రతాత్పర్యము.

అధికారసూత్రానంతరము వినవచ్చెడి గుణసూత్రములన్నియు బ్రహ్మనిమిత్తోపాదాన కారణమని ప్రదర్శింప వేదాన్తము లందువినవచ్చెడి వాక్యములను సూచించుటకై స్మరింపఁబడినవి. కావున విజ్ఞానానందమగు బ్రహ్మము జగమునకభిన్ననిమిత్తోపాదానకారణమని పరమ తాత్పర్యము.

8. సర్వవ్యాఖ్యానాధికరణము

సర్వవ్యాఖ్యానాధికరణమగు నీతుది యధికరణము "ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతా" యను నొక సూత్రముతో నలరారుచున్నది.

"తత్తుసమన్వయాత్" (1-1-4) అను సూత్రముచేఁ జేయఁబడిన మహాప్రతిజ్ఞను "ఈక్షతేర్నాశబ్దమ్మ"ను సూత్రము మొదలుగాఁగల్గి "యోనిశ్చహిగేయతే" యనుసూత్ర మంతముగాఁగల్గిన నూట యిరువదితొమ్మిది సూత్రములతో నొప్పెడు గ్రంథముచే సర్వవిధముల నిర్వహించి నిర్వహణోత్సాహమును సింహావలోకనన్యాయమున నీసూత్రముచే హర్షోద్రేకముగాఁగ గర్జించుచున్నారు.

ఈ సూత్రమన్ననో ప్రతిజ్ఞాసూత్రమగు 'తత్తుసమన్వయాత్త'ను దానిచేఁ జేయఁబడిన ప్రతిజ్ఞకు నిగమనముగ నలరారుచున్నది. కావున నీ సూత్రమునకు నర్థమేమనగా— 'ఏతేన=ఈక్షతేర్నా శబ్దమ్మ' నుసూత్రము మొదలుగాఁగల యశేష గ్రంథముచేతను, సర్వే=సకలవేదాన్తములు, వ్యాఖ్యాతాః=అద్వితీయబ్రహ్మమున సమన్వయము చేయబడియె. సూత్రమునందలి రెండవ 'వ్యాఖ్యాతాః'యనుపదమునకు'సర్వే' యనుపదమున కధ్యాహారముచేసి యోజించిన, సర్వే=సకలకువాదములు, వ్యాఖ్యాతాః =నిరాకరింపఁబడినవి అని. అశేషగ్రంథముచే వేదాన్తవాక్యసమన్వయము చేయుటయందుఁ బ్రధానమల్లనిబర్హణ న్యాయమున సాంఖ్యవాదము సర్వవిధములఁ ద్రోసివేయఁబడుచున్నది కావున నతిదేశన్యాయముచే సకలకు వాదములు నిరసింపఁబడినవేయను నభిప్రాయ మిందుప్రదర్శింపఁబడియె ఇట్టి ప్రతిజ్ఞను నిర్వహించుటకై యవిరోధలక్షణమనెడి రెండవయధ్యాయము పుష్కలముగఁ బ్రవర్తించుచున్నది, కావుననీయధికరణము పూర్వోత్తరగ్రంథములకుఁగలసంబంధమును బ్రదర్శించుమర్యాదతో గూడి యొప్పుచున్నది.

తత్తుసమన్వయాత్తను సూత్రముచే సర్వవేదాన్త సమన్వయము సర్వకువాద నిరసనము రెండు ప్రతిజ్ఞలుచేయఁ బడినవి. అందు రెండు ప్రతిజ్ఞల నిర్వహణమునుసూచించుటకై "వ్యాఖ్యాతా వ్యాఖ్యాతాః" యను ద్విరుక్తి పరఁగుచున్నది.

శాస్త్రమర్యాద ననుసరించి యీ ద్విరుక్తి యధ్యాయపరిసమాప్తి సూచకముగూడ నగుచున్నది.

సింహావలోకనము

ఇంతవఱకుందు గ్రంథసందర్భముచే సమన్వ-యలక్షణమనెడి మొదటి యధ్యాయమునందలి ఈక్షతేర్నాశబ్దం (1-1-5) అనుసూత్ర ముమొదలుగా గల్గి "యోనిశ్చహిగీయతే" (1-4-27) అనుసూత్రమంతముగాఁ గల్గిన నూటయిరువది తొమ్మిది సూత్రములతోఁ బరగున శేష గ్రంథము "తత్తుసమన్వయాత్త"ను (1-1-4) సూత్రముచేఁ జేయఁబడి నమహాప్రతిజ్ఞ-యొక్క నిర్వహణమునకుఁ బ్రివర్తించి యున్నదనియు నీసమన్వయ సూత్రముచేఁ జేయఁబడిన మహాప్రతిజ్ఞచే "అథాతో బ్రహ్మజిజ్ఞాసా. జన్మాద్యస్యయతః, శాస్త్రయోనిత్వాత్త"ను మూఁడు సూత్రములచేఁ బదర్శింపఁబడినసిద్ధాన్తమే సర్వవేదాన్త సిద్ధాన్తమనియుఁ బ్రదర్శింపఁబడియె.

ఇఁక నాలు గధికరణములుగ నలరారుచున్న "అథాతో బ్రహ్మ జిజ్ఞాసా, జన్మాద్యస్యయతః, శాస్త్రయోనిత్వా"త్తను మూఁడు సూత్ర ములు భృగువరుణ సంవాదము మైత్రేయీయాజ్ఞవల్క్య సంవాదము శాకల్యయాజ్ఞవల్క్య సంవాదమను మూఁడుప్రకరణము లాధారముగఁ జేసికొని స్మరింపఁబడినట్లు నిర్వచింపఁబడియె. కావునసకలవేదాన్తములందును నీమూఁడు ప్రకరణములును వేదాన్తములందు సమాప్రిడ్భావ మునొంది యున్నట్లు సూత్రికారులగు శ్రీకృష్ణద్వైపాయనుల పరమాశయము.

'ఈక్షతే ర్నాశబ్దమ్మ'ను నశేషగ్రంథమునందువిమర్శింపఁబడిన ప్రకరణవిశేషములన్నియో ఛాందోగ్య, బృహదారణ్యక, కఠ, ముండక, కౌషీతకి, తైత్తిరీయ ప్రశ్నోపనిషత్తుల యందలి వాక్యవిశేషములుగా నలరారుచున్నవి. అందు ప్రశ్నోపనిషత్తుననుసరించి వెలువడినదిమూఁడవ పాదమునందలి నాలుగవయధికరణమొక్కటియే. కావున నీ వేదాన్తదర్శనము ముఖ్యముగఁ బైయాఱుపనిషత్తుల నాధారముగాఁబరమప్రమాణముగఁజేసికొని ప్రదర్శింపఁబడినట్లు సువ్యక్తమగుచున్నది. కావున బ్రహ్మజిజ్ఞాసువులకెల్లరకు నీయాఱుపనిషత్తులు పరమప్రమాణములు. అందుఁదైత్తిరీయమును బృహదారణ్యకమునుసమాప్తిస్వరూపములు.

ఈదర్శనమంతయు 'బ్రహ్మవిదాప్నోతి పరమ్మ'ను సకల శ్రుతి శిరోఽవతంసమగు బ్రహ్మసూత్రమును ప్రధానముగ 'జేసికొని' ప్రవర్తించినట్లు 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యను శాస్త్రాధికారసూత్రమువలన సువ్యక్తమగుచున్నది. ఈశాస్త్రమునందు దొలుత స్మరింపఁబడినసూత్రత్రయముచేతను సకలవేదాన్తసిద్ధాన్తము ప్రతిజ్ఞ చేయఁబడుచున్నదనియు నట్టి సిద్ధాన్తమే సకల వేదాన్తములందు నుపబృంహణముచేయఁబడుచున్నదనియు నాలుగవ సూత్రముచే జెప్పఁబడుచున్నది. ఇందుఁబ్రదర్శింపఁబడిన సిద్ధాన్త సంగ్రహమెద్దియన 'బ్రహ్మవిదాప్నోతి పరమ్మ'ను శ్రుతిర్పాట్టుచే వినవచ్చెడి బ్రహ్మము జిజ్ఞాస్యమనియు నట్టి బ్రహ్మముయొక్క జ్ఞానముచే బ్రహ్మభావాపత్తిరూపమగు పరమపురుషార్థమలవడుననియు, జిజ్ఞాస్యమగు బ్రహ్మము జగద్యోనియు శాస్త్రయోనియునగుచు నిర్విశేషమగు విజ్ఞానానంద ఘనమనియు నట్టి నిర్విశేషమగు విజ్ఞానానంద ఘనరూపమే సర్వప్రాణిసాధారణమగు నాత్మయనియు, నిట్టి బ్రహ్మాత్మ శాస్త్రప్రమాణముచేఁదక్క వేఱొండు విధమునఁ దెలిసికొనఁబడదు గావున జిజ్ఞాసువులు శాస్త్రచోదిత విధిని వేదాన్తశ్రవణముచేసి మనననిదిధ్యాసములచే గృతార్థతనొందవలయు ననియు, జిజ్ఞాస్యమగు బ్రహ్మస్వరూపము "విజ్ఞానమానందంబ్రహ్మ"

సత్యం జ్ఞానమనంతంబ్రహ్మ" "ఏకమేవాద్వితీయం సత్"ను మున్నగు శ్రుతులచే విజ్ఞానానంద ఘనమేయని సింహగర్జనముతో బోధింపబడు చున్నది. ఇట్టి సిద్ధాన్తమే సకల వేదాన్తములయందును బ్రతిపాదింపబడు చున్నదని "ఈక్షతేర్నాశబ్దమ్మ"ను సూత్రమాదిగాఁగల్గి "యోనిశ్చ హిగీయతే" యను సూత్రమంతముగాఁగల్గిన గ్రంథవిశేషముచే బ్రదర్శింప బడుచున్నది. అట్టి ప్రదర్శన విశేషక్రమము, విషయనై చిత్రిముచే నాల్గుపాదములుగఁ బరఁగుచున్నది. అందు నాలుగవపాదము సాంఖ్య నిచే సందర్భవిహీనముగఁ బ్రదర్శింపఁబడు శ్రుతులయథార్థమును తొల గించి సిద్ధాన్తము నుపసంహారము చేయుటయే ప్రయోజనముగాఁగల్గి యున్నది. మొదటి మూడు పాదములన్ననో వేదాన్త ప్రకరణములందు సంశయగ్రస్తములగు వాక్యవిశేషముల యర్థ నిర్ణయము పదవాక్య ప్రమాణములచేఁ బ్రదర్శించుచున్నవి.

అందు మొదటిపాదమునఁ బ్రతిజ్ఞా గ్రంథముతోఁగూడ గలసి పండ్రెండధికరణములు పరఁగుచున్నవి. అందు నీక్షత్యధికరణము మొద లుగాఁగల యేడధికరణములయందు నిర్విశేష బ్రహ్మస్వరూపము ప్రద ర్శించు స్పష్టబ్రహ్మలింగములతో నొప్పు వాక్యములు మొదటి రెండధి కరణములయందు విమర్శింపఁబడియున్నవి. అందు నీక్షత్యధికరణము శ్వే తకేతూద్దాలకసంవాదమున జగత్కారణముగా వినవచ్చెడి సచ్ఛబ్దవాచ్య ము బ్రహ్మమేయని నిర్వచించుచున్నది. ఆనందమయాధికరణమన్ననో యానందమయకోశమే బ్రహ్మమను బ్రమాదమును వారించి "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" యను మంత్రవర్ణముచే నుపదేశింపఁబడిన బ్ర హ్మముకేవల మానంద స్వరూపమేయని ప్రతిజ్ఞ చేయుచున్నది. ఈ మొదటి పాదమునందు స్మరింపబడిన యీ యేడధి కరణములతో నొప్పు పదునెనిమిది సూత్రములచేతను విచారణచేయఁబడిన స్పష్టబ్ర హ్మలింగ శ్రుతులవలన సద్బ్రహ్మాత్మశబ్దములు మూఁడును బ్రహ్మ మునకు స్వశబ్దములుగా ననగా వాచకములుగా శ్రుతిచేఁ బ్రతిపాదిం

పంబడినట్లుదెలియనచ్చు చున్నది. ఇక నీ స్పష్టబ్రహ్మలింగాధికారము నం దెలియవచ్చెడి యయిదధికరణములయందు నర్థాంతరములందు లోక వేదములం బ్రసిద్ధిగాంచినపదములాయాయిప్రకరణములందు బ్రహ్మవాచకములుగా శ్రుతిచే నుపదేశింపంబడుటవలన నాప్రకరణముల యందా పదములను బ్రహ్మవాచకములుగనే గ్రహింపవలయునని మీమాంసా న్యాయనిర్ణయము. ఆపదము లెవ్వియన ఛాందోగ్యమున నుద్గీథప్రస్తావమున వినవచ్చెడి యన్తరాకాశ, ప్రాణశబ్దములు, గాయత్రీ ప్రకరణమునవినవచ్చెడి జ్యోతి శబ్దమును అతీరుననే యింద్రప్రతర్దన సంవాదమున వినవచ్చెడి ప్రాణశబ్దమును. ఇంక నస్పష్ట బ్రహ్మలింగ నిర్ణయ ప్రకరణమున నీతీరుననే వినవచ్చెడి శబ్దములుగూడంగలవు. అవెవ్వియన అంతర్యామి బ్రాహ్మణమున వినవచ్చెడి యన్తర్యామిశబ్దము, ఛాందోగ్యమునందలి వైశ్వానర విద్యయందు వినవచ్చెడి వైశ్వానరశబ్దము, భూమవిద్యయందు వినవచ్చెడి భూమశబ్దము, దహరవిద్యయందువినవచ్చెడి దహరశబ్దము, అంతిమప్రకరణముల వినవచ్చెడి జ్యోతి రాకాశ ప్రకరణములును, గార్గిబ్రాహ్మణమున వినవచ్చెడి యక్షర శబ్దమును.

ఇట్లు స్పష్టాస్పష్ట బ్రహ్మలింగ శ్రుతులయందు వివిధప్రకరణ సందర్భమున వినవచ్చెడి పదునైదుశబ్దములు సూత్రములందు స్మరింపం బడి బ్రహ్మవాచకములుగ నిర్ణయింపంబడినవి. ఇక నస్పష్టబ్రహ్మలింగ ప్రకరణమందలి వాక్యముల యర్థ విశేషములంబట్టి యయ్యవి బ్రహ్మ బోధకములని తదర్థస్మారకములును శ్రుతియందు వినంబడనివియునగు కొన్ని సాధ్యపదములను స్మరించుటచే సూత్రకారులు కొన్ని యధికరణముల బ్రదర్శించియున్నారు. అట్టిపదములు ‘అత్తా, అంతరః, అదృశ్యత్వాదిగుణకః, ద్యుభ్వాద్యాయతనం, ప్రమితః” యనునవి. ఈయైదు పదములును బ్రహ్మముయొక్క లక్షణమును స్ఫురింపంజేయుచు ప్రకరణ సందర్భమును సూచించు పదములుగ సూత్రకారులచే స్వతంత్రముగ స్మరింపంబడినవి. కావున నియ్యవి బ్రహ్మమునకు సాధ్యవాచకములుగం బరంగుచున్నవి.

ఇఁక "సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్" ఈక్షతికర్మ వ్యపదేశాత్, అనుకృతేః, కంపనాత్, సుషుప్త్యుత్క్రాన్త్యోర్భేదేన" యను నధికార సూత్రములచే నుపనిషద్వాక్యములను సూచించుచు నాయాయివాక్యములందు వినవచ్చెడి పదములుగూడ బ్రహ్మవాచకములుగ గ్రహింపవలయునని నిర్వచింపఁబడుచున్నది. అట్టిపదములెవ్వియనగా ప్రశ్నోపనిషత్తునందలి మొదవ ప్రశ్నమునందలి మొదవ మంత్రముననున్న పురుషశబ్దము, కఠోపనిషత్తునందాఱవవల్లిలో రెండవ మంత్రమున "జగత్సర్వం ప్రాణఏజతి నిసృతమ్మ"ను వాక్యమునన్న ప్రాణశబ్దమును.

ఇట్లు కొన్ని సిద్ధపదములను గొన్ని సాధ్యపదములను బ్రహ్మవాచకములుగ సూత్రకారులు దలఁచి యవ్వానియందు బ్రహ్మలక్షణసమన్వయమును జేసి యాయాయిప్రకరణములు బ్రహ్మ బోధకములని ప్రదర్శించియున్నారు.

ఇట్లు స్మరింపఁబడిన సిద్ధసాధ్యపదములు వివిధప్రకరణోపాత్తములగుటచే నిరువది రెండుగానున్నను సిద్ధపదములలో స్వరూప సామ్యమునుబట్టి తొలఁగింపగా మిగిలిన పదములు, బ్రహ్మ ఆత్మసత్, అంతః, ఆకాశః, ప్రాణః, జ్యోతిః, అన్తర్యామీ, వైశ్వానరః, భూమా, అక్షరః,పురుషఃఅను పండ్రెండు సిద్ధపదములును, "అత్తా, అంతరః, అదృశ్యత్వాది గుణకః, ద్యుభ్వాద్యాయతనం, ప్రమిత"యనునైదు సాధ్యపదములును బ్రహ్మవాచకములుగా నీసమన్వయ లక్షణమునందు బదవాక్య ప్రమాణ నిర్ణయపురస్సరముగ నిర్ణయింపఁబడి ప్రదర్శింపఁబడియున్నవి. ఇంతియకాని వీనికంటె భిన్నములగు పదములించుకేనియు నీమీమాంసాశాస్త్రమున విచారపదవి నొందింపఁబడి బ్రహ్మవాచకములుగా నెంతమాత్రము నిర్ణయింపఁబడలేదు. కావుననే తద్విలక్షణములగు నారాయణాది పదములుగాని విష్ణ్వాది పదములుగాని శివాది పదములుగాని మఱియేపదములుగాని బ్రహ్మవాచకములుగాన నబ్రహ్మశబ్దపర్యాయములుగ నిర్వచించుట శ్రుతివిరుద్ధము, శ్రుత్యర్థ నిర్ణాయక మీ

సాశాస్త్రవిరుద్ధము శిష్టసమయవిరుద్ధమని వైదిక ధర్మానుయా
సర్వవిధముల గ్రహింపవలయును.

ఇంక నీసమన్వయ లక్షణమను తొలి యధ్యాయమునందలి
పాదమున" శాస్త్రయోని త్వాత్తనుసూత్రమును దంత్రముచే
ద్వయముగ గ్రహించినచో నీపాదమునందుఁ బండ్రెండధికరణ
గానొప్పు ముప్పదిరెండు సూత్రములును, రెండవపాదమునందేడధి
ములుగానొప్పు ముప్పదిరెండుసూత్రములును, మూడవపాదమునఁ
మూడధికరణములుగా నొప్పు నలువదిమూఁడు సూత్రములును,
వపాదమున నెనిమిదధికరణములుగా నొప్పు నిరువదియెనిమిది
త్రములును మొత్తము నలుబది యధికరణములుగా నొప్పు నూట
ప్పదియైదు సూత్రములు దెలియవచ్చుచున్నవి. ఈసూత్రసంఖ్యచే
హ్మవిద్యారహస్యమునను సరించి దెలియవచ్చెడి యుత్తమవిశేష
ఒండుగలదు. అదెద్దియనగా నూటముప్పదియైదునందు నేకత్వముచేఁ అ
రము, త్రిత్వముచేఁ ఉకారము,పంచత్వముచే మకారమును బ్రదర్శింపఁబడ
ణవముయొక్క అకార, ఉకార, మకారముల నెడిమూఁడువర్ణములును
ంచింపబడుచున్నవి. ఈమూఁడుసంఖ్యలయొక్క మొత్తమగుతొమ్మిదిచే
కారఉకారమకారములసమాహారరూపమగుప్రణవముసిద్ధించుచున్నది.
స్య వాచకః ప్రణవః" యను పూర్ణమీమాంసా సూత్రముచే, దొమ్మి
యను సంఖ్య బ్రహ్మవాచకముగ స్మరింపబడియున్నది. కావున నీ
టముప్పది యైదుసూత్రములతో నొప్పియుండెడిసమన్వయలక్షణము
బ్రహ్మవాచకమగు నోంకారముయొక్క వ్యాఖ్యానమే యగుటంజేసి
కలవేదాన్తములును బ్రహ్మబోధకములేయని బోధించుచున్నదని సం
ఖ్యా సంకేతమువలనఁ దెలియవచ్చెడి రహస్య విశేషము.

వ్యాఖ్యాన విశేషములు

ఇంతవరకు వేదాన్త మీమాంసా శాస్త్రమునందలి సమన్వయ

లక్షణమనెడి మొదటియధ్యాయమునందలి తాత్పర్యము సువ్యక్తము కాఁగ శ్రుతిసూత్రసందర్భపురస్సరముగను బదవాక్యప్రమాణపురస్సరముగను వేదాన్తవాక్యముల యర్థము సంగ్రహముగఁ బ్రదర్శింపబడి సకలవేదాన్తముల పరమతాత్పర్యము సుస్పష్టముగఁ బ్రదర్శింపబడియె. వాస్తవముగా నీమీమాంసాశాస్త్రమునందుఁ బ్రదర్శింపబడిన మిగిలిన మూఁడధ్యాయములయందును సకలవేదాన్తసిద్ధాన్తమునుగూర్చి తెలిసికొనవలయు విశేషమేమియు లేదు. ఏలయన నవిరోధలక్షణమనెడి వేదవిరుద్ధార్థములతోనొప్పు కుతంత్రములవలన వేదాన్తముల ప్రామాణ్యమునకు నెట్టి ప్రమాదమును గలుగకుండ వేదాన్తమును సంరక్షించు నుద్దేశ్యముతో సుప్రసిద్ధ సకల కువాదనిరసనమునకై రెండవయధ్యాయము ప్రవర్తించుచున్నది.

మూఁడవయధ్యాయమన్ననో వేదాన్తవిజ్ఞానమునకు సాధనములుగ వేదాన్తములందుపదేశింపఁబడిన యుపాసనావిశేషములను నవ్వాని యనుష్ఠానక్రమమున ననుసరింపఁబడవలసిన గుణోపసంహార నియమములును ప్రదర్శింపఁబడి యట్టియుపాసనాసిద్ధిని మాత్రము వడసినట్టియు వేదాన్తవిజ్ఞానసునిశ్చితార్థతఁబడయునట్టి పుణ్యపురుషులకుఁ గేవలకర్మానుష్ఠానముచేఁ దమకాలమును జరితార్థము నొందించినవారలకును దేహపాతానంతరము గల్గు ఫలవిశేషములును జర్చింపఁబడియున్నవి.

నాలుగవ యధ్యాయమునందన్ననో యధికారితారతమ్యముచేఁ బొందబడు ఫలవిశేషప్రాప్తికై సంసిద్ధమగు యుత్క్రాన్తిగత్యాగతులును ఫలవిశేషాతిశయమును వేదాన్తవాక్యనిర్ణయ పురస్సరముగఁ బ్రదర్శింపఁబడియున్నవి. దానంజేసి మూఁడవయధ్యాయము సాధనలక్షణమనియు నాలుగవ యధ్యాయము ఫలలక్షణమనియు వ్యవహారముగనున్నది. రెండవయధ్యాయమునఁ బ్రదర్శింపఁబడిన కువాదనిరసనమువలనను సమన్వయలక్షణమునఁ బ్రదర్శింపఁబడిన సిద్ధాన్తవిశేషము సర్వవిధములఁ బోషింపఁబడుటయేగాని యద్దానికిఁ గ్రొత్తగాఁ గల్పింపవలసిన విషయ

మేదియు లేదు. సాధన ఫలములు రెండును సిద్ధాన్తముననుసరించియే యుండును గావున నద్వానిని బ్రదర్శించు గ్రంథమువలనఁగూడ సిద్ధాన్తప్రదర్శకము సమన్వయలక్షణమునకుఁ బ్రత్యేకముగఁ దెచ్చికొనవలసిన విషయము లేదు. కావున నీసమన్వయ లక్షణార్థ నిర్ణయముచే సకలవేదాన్తార్థ నిర్ణయము సిద్ధమగుచున్నది. కాని యిట్టి సందర్భమునజిజ్ఞాసువుల యుపయోగమునకుఁ బ్రదర్శింపఁబడవలసిన విశేష మొకటిగలదు. అదెట్టిదనఁగా నీవేదాన్తమీమాంసాశాస్త్రమునఁ బ్రవర్తింపఁజేయఁబడిన వ్యాఖ్యావిశేషములయొక్క గుణదోషవిచారము. ఏలయన వ్యాఖ్యాలన్నియు బుద్ధివైశద్యముచేఁ బలువిధములుగఁ బరఁగియుండినను జిజ్ఞాసువులకు బాధ యించుకేనియు లేదు. ఒకప్పుడు పురుషబుద్ధివిశేషముచే వ్యాఖ్యానములందు నీషద్భేదములుగాని ప్రమాదములుగాని యుండిననుండవచ్చును. అయ్యవియు జిజ్ఞాసువులకు బాధకములుగావు. కాని సిద్ధాన్తములందు నత్యంత భేదములను బ్రదర్శించు వ్యాఖ్యానములవలన జిజ్ఞాసువులకు నెక్కువ బాధగల్గును. అట్టిబాధను దొలఁగించి జిజ్ఞాసువులకు స్వాభీష్టసిద్ధిని గల్గింప నిచట సిద్ధాన్తవైచిత్ర్యముతో నొప్పు వ్యాఖ్యానవిశేషములను గూర్చియే యొకింత బ్రదర్శింపఁబడుచున్నది.

శ్రీ విద్యాశంకర భగవత్పాదప్రణీతమగు శారీరకమీమాంసాభాష్యము.

శ్రీవిద్యాశంకర భగవత్పాద ప్రణీతమగు శారీరకమీమాంసాభాష్యము వేదాంతమీమాంసా వ్యాఖ్యానములలోనెల్ల నగ్రగణ్యము- ఇయ్యది రచింపఁబడిన కాలము ప్రస్తుత క్రీస్తుశక ప్రారంభమునకుఁబూర్వము 493 సంవత్సరమున నని శిష్టవ్యవహారము. అనఁగా నేఁటికి 2433 సంవత్సరములకుఁ బూర్వమని యర్థము. వేదాంతమీమాంసాశాస్త్రము ప్రవర్తింపఁజేయఁబడిన కాలము కలి ద్వాపర సంధి యనియు నయ్యది నేఁటికి 5040 సంవత్సరములకుఁ బూర్వమేయనియు నిదివఱకుఁ జెప్పఁబ

డియె. దానంజేసి కల్యాదినుండి 2600 సంవత్సరములవఱకు మీమాంసాశాస్త్రమున కెట్టి వ్యాఖ్యానము లుండెడివో యద్దాని నిర్ణయించుట కవకాశ మేమియు లేదు. ఏలయన నక్కాలమున వినవచ్చు వ్యాఖ్యాన మెద్దియు నిపుడు తెలియరాదు, ఇంకముందుంగూడఁ దెలియఁబడదు. మనకుఁ దెలిసిన మొదటివ్యాఖ్యానము శ్రీవిద్యాశంకర భగవత్పాద ప్రణీతమగు భాష్యరాజమే. ఈభాష్యరాజమునకు వెనుక సుమారు పండ్రెండువందలవత్సరములవఱకు మీమాంసాశాస్త్రమునకుఁ బ్రత్యేకముగ వేఱొక వ్యాఖ్యానము పరఁగియున్నట్లు తెలియరాదు కాని శంకరభగవత్పాద కృతభాష్యమునకు బహుభంగుల వ్యాఖ్యానోపవ్యాఖ్యానములు కాలక్రమమున బయల్వెడలినట్లు సర్వవిధములఁ దెలియవచ్చుచున్నది, అంతియకాని తత్సిద్ధాంతము నపసిద్ధాంతమని దూరుటకు సాహసించి ప్రవర్తించిన వ్యాఖ్యానమెద్దియు మీమాంసాశాస్త్రమునకుఁ బ్రత్యేకముగఁ దెలియరాదు. దానంజేసి యంతవరకు వేదాంతమీమాంసాశాస్త్రమునకు విద్యాశంకర భగవత్పాదులచేఁ జేయఁబడిన వ్యాఖ్యాన మప్రతిహతముగ నిలిచి యందు స్మరింపఁబడిన సూత్రములకు నయ్యదియే యర్థమను పరమాశయ మక్కాలమువఱకు నిలిచియేయున్నది. అంతియకాదు అక్కాలమునుండి నేఁటివఱకు నాభాష్యరత్నమునే పరమప్రమాణముగఁ దలంచుచు నద్దానిచే సూత్రములకుఁ బ్రదర్శింపఁబడిన యర్థమే పదవాక్యప్రమాణసిద్ధమగు నర్థమని శిరసావహించు విబుధలోక మెక్కువగాయుండుటయేగాక జనసామాన్యముగూడనాభాష్యమునే పరమపావనముగఁ దలంచుచున్నారు, కావున నద్దాని యతిశయమును బ్రత్యేకముగ నిటవర్ణింప నవసరములేదు.

రామానుజ వ్యాఖ్యానము

వేదాన్త మీమాంస శాస్త్రమునకు శ్రీ విద్యాశంకర భగవత్పాద ప్రణీతమగు భాష్యముచేఁ బ్రదర్శింపబడిన యర్థమును సర్వ

విధముల దూరుచు నొకయపూర్వ వ్యాఖ్యరామానుజుఁడనునొక పాంచరాత్ర వైష్ణవునిచే గ్రీస్తుతరువాత బండ్రెండవ శతాబ్దమున వ్రాయఁబడి ప్రకృతముఁ బ్రచారమును గనుచున్నది. ఇయ్యదియే తొలుత వెలువడిన యపూర్వవ్యాఖ్య గావునను, నదివఱకు సుప్రసిద్ధ ప్రామాణ్యమును వహించిన శ్రీవిద్యాశంకర భగవత్పాద భాష్యమును దూరుటచేతను నిద్దానిగుణదోషము లవశ్యము విచారణీయములు. కావున వ్యాఖ్యాతయొుక్క ప్రవృత్తివిశేషమును గమనింప నీయపూర్వవ్యాఖ్యయందలి విషయములు గొన్ని స్థాలీపులాకన్యాయమున ప్రదర్శింపఁబడుచున్నవి.

ఈయపూర్వ వ్యాఖ్యానమున గ్రహింపఁబడవలయు విషయములలో నగ్రగణ్యము, ద్వితీయాధ్యాయ ద్వితీయ పాదమునందలి **తుది** యధికరణముగా సూత్రకారులచే స్మరింపఁబడినఁ బాంచరాత్రాధి కరణ వివరణము. విషయ గ్రహణమునకు నిద్దానివిషయము కొంచెము చెప్పుచున్నాము. ఈ పాంచరాత్రాధి కరణము ద్వితీయాధ్యాయ ద్వితీయపాదమున నెనిమిదవ యధికరణము. ఇందు "ఉత్పత్త్యసంభవాత్, నచకర్తుఃకరణం, విజ్ఞానాది భావేవాతదప్రతిషేధః, విప్రతిషేధాచ్చ" యను నాలుగు సూత్రములుగలవు. ఈ యధికరణమునకుఁ బూర్వము "రచనానుపపత్తేశ్చనానుమాన" మ్మను సూత్రము మొదలుగాఁగల్గి "అస్తు వ త్త్వమసర్వజ్ఞతావా" యను సూత్రమాత్రముగాఁ గల్గిన నలువదిరెయొుక సూత్రములతో నొప్పు నేడధికరణములుగలవు. ఈయెనిమిదధికరణములును సూత్రకారులచే "తత్తుసమన్వయాత్త"ను మహాప్రతిజ్ఞయందు స్మరింపఁబడిన 'తు' శబ్దముచేతను, సమన్వయ లక్షణాంతమున నవిరోధాధ్యాయ విషయమును సూచించు "ఏతేన సర్వేవ్యాఖ్యాతా వ్యాఖ్యాతా" యని ప్రధాన మల్లనిబర్హణముచే సాంఖ్యవాదనిరసనము ద్వారాసకలకువాదములు నిరసింపఁబడుచున్నవను ప్రతిజ్ఞా నిర్వహణమునకై ప్రత్యేకముగ సూత్రకారులచే నుద్దేశింపఁబడి స్మరింపఁబడినవి. రెండవపాదము. ఈపాదమునందు "అపరిగ్రహాచ్చాత్యంత మనపేక్షా" యనుసూత్రమధికారసూత్రముగఁ బరఁగుచు "పూర్వత్రాసిద్ధమ్మ"ను

పాణినీయ సూత్రమట్లు ప్రత్యధికరణముతోడను సంబంధించుచున్నది. కావున నీయధికరణమున వినవచ్చెడి నాలుగు సూత్రములతోడను "అపరిగ్రహాచ్చాత్యన్తమనపేక్షా" యను సూత్రమును బొందికచేసి నచో నీపాంచరాత్రాధికరణ మైదుసూత్రములతో నొప్పియుండును. అట్టి యైదుసూత్రములయొక్క యర్థనిర్ణయముచే సూత్రకారులగు శ్రీకృష్ణద్వైపాయన భగవానులకు నీపాంచరాత్రమున నెట్టిహేయభావముగలదో యయ్యది సువ్యక్తమగును. ఈపాదమునందుఁ గపిలకణాద సుగతార్హత పాశుపతపాంచరాత్ర మతములు వేదబాహ్యములగుటచే హేయములని నిరూపింపఁబడుచున్నవి. ఇయ్యది దీనివస్తుగతి.

ఇఁక రామానుజులన్ననో సకలశిష్టసమ్మతముగ పై యేడధికరణములచే హేయములుగఁ దెలియవచ్చెడి మతములను వేదవిరుద్ధములగుటచే హేయములేయని సర్వవిధములనంగీకరించెను. అదెట్లనిన—"పత్యురసామంజస్యాత్ (2-?-32) అను సూత్ర విన్మృతిప్రారంభమున "కపిల గణాదసుగతార్హతమతా నామ సామంజస్యాత్, వేదబాహ్యత్వాచ్చ నిశ్శ్రేయస సార్థిభిరనాదరణీయత్వముక్తమ్, ఇదానీం పశుపతిమతస్య వేద విరోధాదసామంజస్యాచ్చ అనాదరణీయతోచ్యతే" యనివ్రాసెను.

కాని పాంచరాత్రమునుగురించి వ్రాయుటలో నిట్లుపక్రమించి యున్నాడు. "కపిలాది తంత్రసామాన్యాద్భగవదభిహిత నిశ్శ్రేయస సాధనావబోధిని పంచరాత్రతంత్రే ప్యప్రామాణ్యమాశంక్య నిరాక్రియతే" యని యుపక్రమించి 'ఉత్పత్త్యసంభవాత్, నచకర్తుఃకరణ' మ్మను రెండుసూత్రములును బూర్వపక్షసూత్రములుగ విడఁదీసి యవ్వాని యభిప్రాయమును "అతఃశ్రుతి విరుద్ధార్థ ప్రతిపాదనాదస్యాపి తంత్రస్య ప్రామాణ్యం ప్రతిషిధ్యతే" అని వివరించి "ఏవంప్రాప్తే ప్రచక్ష్మహే" అని "విజ్ఞానాదిభావేవా తదప్రతిషేధః, విప్రతిషేధాచ్చ" యను రెండు సూత్రములును సిద్ధాన్తసూత్రములుగ వెలిఁబుచ్చి చేతికివచ్చిన వ్రాతలను వ్రాసి "జినసుగతాభిహితత్త్వవత్సర్వం నబహిష్కార్యమిత్యుచ్యతే" అని పాంచరాత్రతంత్రమునంతయు బహిష్కరింపఁగూడదనియు

ఏదేశదేశమును ప్రమాణముగ గ్రహింపవలయుననియు నిర్వచించెను. నిఁబట్టి పాంచరాత్రతంత్రమునం దేకదేశమునకుఁ బ్రామాణ్యమనియు కదేశమున కప్రామాణ్యమనియు రామానుజులు నిర్వచించెఁగదా ! ట్టి ప్రామాణ్యా ప్రామాణ్యాంగీకార విశేష మీసూత్రములందు మరింపఁబడెనా యనిన నారామానుజు లాకాశమున దృష్టినిలుపవలయుఁ దా! ఈపాదమున సాంఖ్యమతము నిరసింపఁబడినదని సిద్ధము. అందు కుఁ బ్రధానసూత్రము "విప్రతిషేధాచ్చా సమంజసమ్ (2-2-9) అను ది. జైనమతము నిరసింపఁబడిన దని సిద్ధమేగదా! అందులకు, ప్రధాన సూత్రము "నైకస్మిన్నసంభవాత్" (2-2-33) అనునది. సాంఖ్యమత రసనమునకు సూత్రములందు వినవచ్చెడి ప్రధాన హేతువు ఉపసంహా సూత్రమున వినవచ్చెడి "విప్రతిషేధాత్త"నునది, జైనమత నిరసనము కు సూత్రములలో వినఁబడు హేతువు ఉపక్రమ సూత్రమునందు విన వచ్చెడి "అసంభవాత్త" నునది. ఈహేతుద్వయము పాంచరాత్రాధి కరణమున నుపక్రమోపసంహార సూత్రము లగు "ఉత్పత్త్యసంభవాత్, విప్రతిషేధాచ్చ" యను సూత్రములందు నశనిపాతమువలెఁ గానవచ్చు చుండ రెండవసూత్రమగు "నచకర్తుఃకరణం (2-2-30)అనునది ప్రామా ణ్యనిరసనపరమే యని యంగీకరించిన రామానుజులు "విజ్ఞానాదిభావే వాతదప్రతిషేధ" యను మూఁడవ సూత్ర మొక్కదానిచే నేకదేశప్రా మాణ్యము నెట్లు నిర్వహింపఁగలరో యయ్యది మీమాంసాకోవిదులే గ్రహింపఁగలరు,

ఈ నాల్గుసూత్రములగతి యిట్లుండ "అపరిగ్రహాచ్చాత్యంత మనపేక్షా" యను నధికారసూత్రము రామానుజులకభిమతమగునేక దేశప్రామాణ్యమునుకూడ సర్వవిధములఁ దుడిచివేయుచున్నది. ఏది యెట్లయినను దనకునేటిరున నేపరిస్థితులలో లభించెనో లభించుఁగాక! లభించిన తప్తశంఖచక్రాంకణములను ద్వాదశోర్ధ్వపుండ్రములను దులసి మాలను విననికట్టును నక్షయపాత్రమును దాసత్వమును నెద్దియోయొక విధమున లోకములో నిలుపఁబెట్టుకొన వలయుఁగదా! అందులకు

ప్రబమానపడి తనచే సర్వవిధముల హేయముగఁ దలంపఁబడిన పాశుపత తంత్రముతోఁ దుల్యమగు నవైదికతంత్రమగు పాంచరాత్రతంత్రమునకు నత్యంతకీర్తనమును నేకదేశ ప్రామాణ్యమును నిర్వహించు కొనవలయుఁ గదా! అదియును నాతనికి సమంజసమే! కాని శ్రీకృష్ణద్వైపాయనున కు మాత్ర మసమంజసము.

ఇక వ్యాఖ్యారచనమునందు గమనింపవలసిన విశేషములలో రెండవది యుపక్రమమున వ్రాయఁబడిన మంగళశ్లోకము. అదెద్దియనఁ-

"అఖిలభువనజన్మస్థేమ భంగాదిలీలే,
వినత వివిధభూతవ్రాత రక్షైక దీక్షే,
శ్రుతి శిరసివిదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే
భవతుమమపరస్మిన్ శేముషీ భక్తిరూపా" అనునది.

మంగళశ్లోకమనఁగా నిష్టదేవతాప్రార్థనము. ఇందు రామానుజుల కిష్టమగు దేవతసూచించునవి 'బ్రహ్మణి శ్రీనివాసే' యనునవి రెండు కన్పడుచున్నవి. ఈరెండుపదములకుఁగల సంబంధము విశేషణవిశేష్యభావమని శిష్టసమ్మతియే. ప్రకృతమీరెండు పదములలో విశేష్యమెద్ది, విశేషణమెద్ది యనునది నిర్ణయింపవలయు విషయము. విశేషణము విశేష్యమును విశేష్యాంతరములనుండి వేఱుచేయుటయే ప్రయోజనముగాఁగలది. ఇందు బ్రహ్మశబ్దము విశేష్యమైనచో విశేషణముగు శ్రీనివాసపదము స్వాభీష్టమగు బ్రహ్మమును సజాతీయులగు బ్రహ్మములనుండి వేఱుచేసి నిర్దేశింపవలయును. శ్రీనివాసపదము విశేష్యమైనచో బ్రహ్మశబ్దము విశేషణమై స్వాభీష్టమగు శ్రీనివాసుని సజాతీయులగు శ్రీనివాసులనుండి వేఱుచేసి నిర్దేశింపవలయును. ఇంతియగాదు. విశేషణము సుప్రసిద్ధార్థమునుగల్గి సందిగ్ధార్థముగల విశేష్యమునుండి వేఱుచేయవలయు. దానంజేసి రెండుపదములకు సామానాధికరణ్యము కలిగియుండునప్పుడు నందు సుప్రసిద్ధార్థకమగునది విశేషణముగను సందిగ్ధార్థకము విశేష్యముగ నొప్పియుండుట భాషాసరణి. ప్రకృతమిచట

నుచ్చరింపఁబడిన రెండు శబ్దములలో నెయ్యది సుప్రసిద్ధార్థముగల్గి విశేషణభావముతో నొప్పియున్నదో యద్దానిని నిరూపించుట దుష్కరము. ఏలయన- శ్రీనివాసశబ్దము వేదమునఁగాని వేదార్థోపబృంహకమగు మీమాంసాశాస్త్రమునందుఁగాని యెచ్చటను వినవచ్చుటలేదు, స్మరింపఁబడుటయులేదు. కావున నీశ్రీనివాసశబ్దమునకు సాంఖ్యులచేఁ బరికల్పితమగు ప్రధానశబ్దసామ్యము సంభవించుచున్నది. అనఁగా నియ్యాదియశబ్దము బ్రహ్మశబ్దము శ్రుతి స్మృతులయందు సర్వవిధముల వినవచ్చుచున్నను నయ్యది సందిగ్ధార్థముతో నొప్పియుండుటంజేసి జిజ్ఞాస్యమగుచుఁ దన్నిర్ణయమునకు శ్రీకృష్ణద్వైపాయన భగవానులచే నొక గ్రంథరాజమును బ్రవర్తింపఁజేసినది. సందిగ్ధార్థముతో నొప్పు బ్రహ్మశబ్దమునొక్క యర్థము నీ శ్రీనివాసశబ్దము ప్రదర్శింప సామర్థ్యముగల్గియున్నదాయన నొకదర్శనము నవేక్షించిన బ్రహ్మశబ్దమునొక్క యర్థమశబ్దమగు శ్రీనివాసశబ్దముచే నెట్లు గ్రాహ్యమగును. ఒకవేళ వ్యుత్పత్త్యర్థ గ్రహణముచే శ్రీనివాసశబ్దార్థము గ్రహింప నవకాశముగల్గియు నట్టియర్థము ననుసరించి బ్రహ్మశబ్దార్థము గ్రహింప నవకాశముండు నన్నచో వ్యాసులవా రొక్కప్పుడు జతుసూత్రిలో నిరికించినఁ జతుసూత్రికిఁ బైబడిన యుత్తరగ్రంథమును స్మరించుటవలనఁ గల్గిన ప్రయాసమునకుఁ బాల్పడక యుందురు. కాని యీసూత్రకారుల దృష్టిపథమున సర్వవిధముల నియ్యది యశబ్దమే యయినట్లు ప్రత్యేకముగ నిర్వచింప నవసరమే లేదు. లేదా యీశ్రీనివాసపదము డిత్థడవిత్థాది పదములట్లు రామానుజుల కభీష్టమగు నత్యుత్పన్నశబ్దమే యైననో నద్దానియర్థమాతని ముఖముననే నిలిచియుండుటచే నితరులకు గోచరమగుట కవకాశములేదు. అట్లైనచో నీశ్రీనివాసశబ్దముచే స్వాభిప్రేతార్థమును దాను వెంటనే నిర్వచించియుండవలయును. పోనిండు. శ్రీనివాసశబ్దార్థమును దెలిసికొనుటకు బ్రహ్మశబ్దము ప్రయోగింపఁబడినచో బ్రహ్మశబ్దము విశేషణభావము నొందుచు విశేష్యభావమునుండి తొలఁగవలయు. విశే

షణమన్ననో సుప్రసిద్ధార్థ బోధకముగ నుండవలయుం గదా! బ్రహ్మశబ్ద మట్లు సుప్రసిద్ధార్థ బోధకము గాదని యెల్లరకు సువిదితమేగదా! కావున "బ్రహ్మణి శ్రీనివాసే" యను శబ్దములు సామానాధికరణ్యముచే నెట్టియర్థమును దెలియరాకుండుటవలన నన్యోన్యసాహచర్యముచే నీరెండుశబ్దములపశబ్దములగుచు నిష్ప్రయోజకములు నిరర్థకములు నగుచున్నవి. నిష్ప్రయోజకములు నిరర్థకములును గ్రంథాదియందుఁగల గ్రంథమేమిగావలయును? నిష్ప్రయోజకము నిరర్థకమని వేఱెచెప్పనవసరములేదు. పోనిండు, వ్యుత్పత్త్యర్థముచే శ్రీనివాసశబ్దమును గ్రహించిన నెద్దియేని ప్రయోజనము గలదాయని యొకింత విచారింతము. శ్రీనివాసశబ్దము సమస్తపదము ఇందు శ్రీ యనియు నివాసయనియు రెండు పదములు వినవచ్చుచున్నవి. ఈరెండు పదములకుఁగల సంబంధమును దెలియఁబుచ్చుసమాసమెద్దియని ముందుగానిర్వచింపవలయును? సమాసకల్పనచే నర్థగ్రహణమా, లేక యర్థగ్రహణముచే సమాసకల్పనమా? అర్థగ్రహణముచే సమాసకల్పనమనిన శ్రీనివాసపదముచే, దెలియవచ్చెడి యర్థ మెచటను గృహీతముగాదు. ఏలయన నిది యశబ్దము. లేక శ్రీనివాసశబ్దమునకు బ్రహ్మశబ్దార్థమే యర్థమనినచో బ్రహ్మశబ్దార్థము మృగ్యము. కావున నర్థగ్రహణముచే సమాసకల్పనమునకిచటఁ దావులేదు. ఇఁక సమాసకల్పనముచే నర్థగ్రహణమేగతి! ఇట్టిగతియందు నెద్దియోయొకసమాస కల్పనమే యిచటఁ జేయవలయును. వేఱొక సమాసకల్పనమున కవకాశము లేదనినచో నొకింతగతి గలుగునేమో! కాని యిటులనుగూడఁగాక సమాసవికల్పమునకుఁగూడ నీశ్రీనివాసశబ్దము తావిచ్చుచున్నది, ఇట శ్రియోనివాసః యనియు, శ్రీశ్చాసౌనివాసశ్చ యనియు, శ్రీఃనివాసోయస్య యనియు మూఁడువిధములుగ తత్పురుషకర్మధారయ బహువ్రీహి సమాసములకు నవకాశము గలుగుచున్నది. ఇఁక శ్రీశబ్దమునకును నివాసశబ్దమునకును నర్థము విచారింపవలయును. శ్రీశబ్దమనేకార్థములకాస్పదమగుటంజేసి యెద్దియోయొక యర్థమును గ్రహింపవచ్చును.

అర్థానికి నివాసశబ్దసన్నిధానముచే ననుకూలమగు నర్థమును బొందిక చేయవలయును, నివాసము శరణమను పదములు గృహశబ్దమునకుఁ బర్యాయములుగ సుప్రసిద్ధవ్యవహారమును గనియున్నవి. కావున నివాసశబ్దమునకు గృహమనునర్థమును గ్రహింపవలయును. కావున నీపై మూఁడు విధములగు సమాసములవలనను శ్రీకి గృహమనియు శ్రీరూపమగు గృహమనియు, శ్రీయే గృహముఁగాఁగలవాఁడనియు నర్థములు గల్గుచున్నవి. దానంజేసి శ్రీనివాసశబ్దమునకెట్టి యర్థమును నిశ్చయముగఁ జెప్పనవకాశములేదు. అకృతమున నియ్యది నిరర్థకమగుచున్నది. అందుచే నీశ్రీనివాసపదము దశరథపిత్రాది పదములట్లరామానుజదృష్టిలో దిరుమల శ్రీనివాసునియందుఁ బ్రసరించిన బ్రసరించుఁగాక! అట్లైరామానుజదృష్టియైనచో దిరుమల శ్రీనివాసుఁడే యీబ్రహ్మశబ్దముచే గ్రహింపవలయును. లోకులభావనయెట్లుండుఁగాక! తిరుమల శ్రీనివాసుఁడన్ననో వాస్తవముచేశిల్పిబుద్ధినై శద్యాతిశయముచేఁజిత్రింపఁబడినట్టియు నర్చకునినై పుణ్యాతిశయమున నలంకరింపఁబడినట్టియు ద్వాదశోర్ధ్వపుండ్రములతోనొప్పు శిలాపుత్రకుఁడేగదా! ఆహాహా! రామానుజాపూర్వవ్యాఖ్యానైపుణిచే బ్రహ్మశబ్దమునకు నెట్టియపూర్వగౌరవముగల్గినది! బ్రహ్మయనఁ దిరుమల శ్రీనివాసుఁడనెడి శిలాపుత్రికుఁడను నర్థము భాసించు శ్లోకము మంగళముగా నిర్వచించిన యపూర్వవ్యాఖ్య లోకమునకెట్టి ప్రయోజనమును గలుగఁజేయును? రామానుజుల యీయపూర్వవ్యాఖ్యచే మీమాంసాశాస్త్రమున కెట్టిదుర్గతి ఘటియించె? పాపముశాంతించుఁగాక!

“భగవద్బోధాయనకృతాం విస్తీర్ణాం బ్రహ్మసూత్ర వృత్తిం పూర్వాచార్యాః సంచిక్షిపుస్తన్మతానుసారేణసూత్రాక్షరాణి వ్యాఖ్యాస్యన్తే” యను వాక్యమువలన తెలియవచ్చెడి దేమనఁగా బోధాయనవృత్తిని సంక్షేపించి ప్రదర్శించిన పూర్వాచార్యుల మతము ననుసరించి వ్రాయఁబడుచున్నదని ప్రతిజ్ఞ చేయఁబడుచున్నదని. దీనిఁబట్టి యీతనికి బోధాయనవృత్తి దృష్టిపథముననున్నట్లు తెలియఁబడదు.

అద్దానియొక్క సంక్షేప కథనరూపమగు వృత్తియైన నీతనిదృష్టిలో లేద
ని చెప్పవచ్చును. సంక్షేపించిన పూర్వాచార్యుఁ డిందుదాహరింపఁబడ
లేదు. తన్మతానుసారముగ నీవ్యాఖ్య రచింపఁబడినదనుట సత్య మెట్ల
గును? సర్వవిధముల నీప్రతిజ్ఞ సత్యేతరమేయని సువ్యక్తమగుచున్నది.
అనాద్యవిచ్ఛిన్న గురుపరంపరా సంప్రదాయమునుండి పరిచ్యుతిఁజెంది
యిచ్చవచ్చినటుల శ్రీ విద్యాశంకర భగవత్పాద భాష్యరాజమునందలి
సిద్ధాన్తవాక్యములను బూర్వపక్షవాక్యములుగను బూర్వపక్షవాక్యము
లను సిద్ధాన్తవాక్యములుగను నెద్దియో యొక తీరునఁ బ్రతారణముగావిం
చి సంప్రదాయశూన్యతాదోషమునుండి దన్ను గాపాడుకొన నీవాక్య
మును జిత్రించెనేగాని బోధాయనవృత్తియును లేదు; తత్సంక్షేప కథన
మును లేదు; తత్సంక్షేపమును గావించిన పూర్వాచార్యులును లేరు;
ఈయపూర్వవ్యాఖ్య యనాదిపాపవాసనాదూషితాశేష శేముషీకుఁడును
నతిక్రాంతసకల ప్రమాణమార్గుఁడును వేదబాహ్యుఁడునగువానియొక్క
కుతర్కకల్పనమేగాని వేఱొంటుగాదు.

రామానుజులచే నీయపూర్వవ్యాఖ్య శ్రీ విద్యాశంకర భగవ
త్పాద ప్రణీతంబగు భాష్యరాజమందలి పూర్వపక్షవాక్యములను సిద్ధా
న్తవాక్యములుగను సిద్ధాన్తవాక్యములను బూర్వపక్షవాక్యములుగ నునెద్ది
యోయొకతీరునఁ దలక్రిందుచేసి రచించియున్నట్లు నిర్వచింపఁబడెను.
ఆట్టి విశేషమును స్థాలీపులాకన్యాయమునఁ బ్రదర్శింపజిజ్ఞాసానందమ
యాధికరణముల యందలి రచనావిశేషమొకింత వివరింపఁబడుచున్నది.

శ్రీ విద్యాశంకర భగవత్పాదులన్నసో జిజ్ఞాసాధికరణమున
'అథ' శబ్దార్థప్రస్తావనయందు నిట్లు నిర్వచించియున్నారు. "సతిచానన్త
ర్యార్థత్వే యథాధర్మజిజ్ఞాసా పూర్వవృత్తం వేదాధ్యయనం నియమేనా
పేక్షతఏవం బ్రహ్మజిజ్ఞాసాపి యత్పూర్వవృత్తం నియమేనాపేక్షతే। తద్వ
క్తవ్యమ్। స్వాధ్యాయానంతర్యంతు సమానమ్। నన్విహ కర్మావబోధా
నంతర్యం విశేషః। న। ధర్మజిజ్ఞాసాయాః ప్రాగప్యధీత వేదాన్తస్య బ్రహ్మ
జిజ్ఞాసోపపత్తేః" ధర్మవిచారణ బ్రహ్మవిచారణమునకుఁ బూర్వభావి

యనియుఁ బ్రకటింపఁ జై వాక్యములు పరగుచున్నవి. ధర్మవిచారణను జేసినను సాధనచతుష్టయ సంపత్తి గలుగనిచో బ్రహ్మజిజ్ఞాస గలుగదను నభిప్రాయముగూడ నిర్వచింపఁబడియె. ఏతద్విషయమున రామానుజులు “అత్రాయమథశబ్ద ఆనంతర్యేభవతి। అతశ్శబ్దో వృత్తస్య హేతుభావే। అధీతసాంగసశిరస్క వేదస్యాధిగతాల్పాస్థిరఫల కేవల కర్మజ్ఞానతయా సంజాత మోక్షాభిలాషస్యా నంతస్థిరఫల బ్రహ్మ జిజ్ఞాసాహ్యానంతర భావినీ” యని తద్విరుద్ధాభిప్రాయమున నొక్కసారి యుక్తిశూన్యముగఁ బ్రదర్శించెను.

ఇఁక శ్రీ విద్యాశంకర భగవత్పాదులు ధర్మ బ్రహ్మజిజ్ఞాసలు రెండును భిన్న గ్రంథములే యగుటంజేసి యవ్వానికి శేషశేషిత్వముగాని యధికృతాధికారిత్వముగాని లేకపోవుటచే బ్రహ్మమీమాంసకుఁబూర్వము ధర్మజిజ్ఞాస చేయ నవసరము లేదని నిర్వచించుచున్నారు. జిజ్ఞాస్య వైలక్షణ్యముచేతను ఫలభేదముచేతను చోదనాప్రవృత్తి భేదముచేతను రెండుగ్రంథములు నత్యంత భిన్నార్థ బోధకములే యని నిర్వచించిరి. ఏతద్విషయమున “తదాహవృత్తికారః వృత్తాత్కర్మాధిగమాదనంతరం బ్రహ్మవివిదిషా” ఇతి। వక్ష్యతిచ కర్మబ్రహ్మమీమాంసయోరైకశాస్త్ర్యం— “సంహిత మేతచ్ఛారీరకం జైమినీయేన షోడశలక్షణేన ఇతిశాస్త్రైకత్వ సిద్ధిః” ఇతి। ఇచట వృత్తికారశబ్దముచే నెవ్వరిని గ్రహింపవలయునో మృగ్యము. ప్రాయశః రామానుజులే యీ రెండు వాక్యములఁ జిత్రించి లోకమును భ్రమింపఁజేయ “తదాహవృత్తికార” యని యీవాక్యములఁ బ్రతీకముగరచించినట్లూహింపవచ్చును. పోనిండు ఎవ్వఁడేని యొకవృత్తికారుఁడు రచించిన రచియించుఁగాక! తావన్మాత్రముచే నయ్యది సిద్ధాన్తమై ప్రమాణమగునా? ధర్మబ్రహ్మమీమాంసాశాస్త్రముల రెండిటిని జైమిని మహర్షియు బాదరాయణ మహర్షియుసూత్రరూపమునఁ బ్రవర్తింపఁ జేసినవారనియుఁ బ్రవర్తకభేదముచేతను నను బంధచతుష్టయ భేదముచేతను నీరెండుగ్రంథములును

సర్వవిధముల విభిన్నములుగ సువ్యక్తమగుచుండ నీరెండు నొకేగ్రంథ మనిచెప్పిన విశ్వసించువారెవరు? అద్దానివలనఁ బ్రయోజనమెద్ది?

ఇఁక నానందమయాధికరణమన్ననో శ్రీ విద్యాశంకర భగవత్పాదులు "తైత్తిరీయకేఽన్నమయమ్" ని యుపక్రమించి "తస్మాదానందమయః పరమాత్మేతి స్థితమ్" ను వాక్యము వరకు నధికరణమును సంజలి సూత్రముల కన్నిటికి నధికరణన్యాయమున నొక యర్థమును బ్రదర్శించి పిమ్మట "ఇదంత్విహావక్తవ్యమ్" ని యుపక్రమించి "తస్మాదన్నమయాదిష్వివానందమయేఽపి వికారార్థపవమయట్ ద్రష్టవ్యో న ప్రాచుర్యార్థే" యను వాక్యమువరకుఁ సూత్రములకుఁ బ్రదర్శింపఁబడిన యర్థవిశేషము నందలి దోషములను సయుక్తికముగ నిరసించి "సూత్రాణి త్వేవం వ్యాఖ్యేయాని" యని సూత్రములకు నర్థవిశేషమును బ్రత్యేకముగఁ బ్రదర్శించిరి. ఇందు బ్రథమమునఁ బ్రదర్శింపఁబడిన సూత్రార్థ విశేషము వృత్తికార మతమని లోకమున నొకప్రచారముగలదు. వృత్తికార వృత్తాంత మప్రసిద్ధము. వృత్తికార మతమునందు సంశయ పూర్వపక్షము లిట్లుదాహరింపబడి యున్నవి. "తత్రసంశయః — కిమయమానందమయ శబ్దేన పరమేవ బ్రహ్మోచ్యతే యత్ప్రకృతం- "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" ఇతి; కిం వాఽన్నమయాది తద్బ్రహ్మణోఽర్థాన్తరమితి। కింతావత్ప్రాప్తమ్: బ్రహ్మణోఽర్థాన్తరమ ముఖ్య ఆత్మాఽఽనందమయః స్యాత్" ని. సిద్ధాన్తమన్ననో "తస్మాదానందమయః పరమాత్మేతిస్థితమ్" ని ప్రదర్శింపఁబడినది.

ఇఁక రామానుజు లన్ననో యీయానందమయాధికరణమును వృత్తికారవచనము ననుసరించియే చిత్రించి యిచ్చవచ్చినట్టుల సంప్రదాయములగ గ్రంథమును పెంచియున్నాఁడు. రామానుజులచేఁ జేకొనఁబడిన సంశయపూర్వపక్షములు "తత్రసందేహః — కిమయమానందమయో బంధమోక్షభాగినః ప్రత్యగాత్మనో జీవశబ్దాభిలపనీయాదన్యః పరమాత్మా ఉతసపవేతి। కింయుక్తం। ప్రత్యగాత్మేతి" అనియు సిద్ధాన్తము

"ఏవంప్రాప్తే ప్రచక్ష్మహే— 'ఆనందమయోఽభ్యాసాత్' ఆనందమయః పరమాత్మా; కుతః అభ్యాసాత్త్"నియుఁ బరగుచున్నది. దీనిఁబట్టి శ్రీవిద్యాశంకర భగవత్పాదులచే నుదాహరింపఁబడి నిరసింపఁబడిన వృత్తికారమతమునే స్వీయమతముగఁ జిత్రించుకొనినట్లు సువ్యక్తమగుచున్నది. ఇట్లే యితరసందర్భములందుఁ గూడ నీవిషయము సుస్పష్టముగఁ గనుగొనవచ్చును. దిఙ్మాత్రముగ మాత్రమిచటఁ బ్రదర్శింపఁబడెను. శ్రీ విద్యాశంకర భగవత్పాద ప్రణీతభాష్యమున నచ్చటచ్చట వృత్తికారమత ముదాహరింపఁబడి నిరసింపఁబడినట్లు ప్రవచన సంప్రదాయమునఁ దెలియఁజెప్పఁ బడుచునేయున్నది, వ్యాఖ్యానములందుఁగూడ నొకింతప్రదర్శింపఁబడియున్నది. కాని యావృత్తికారుఁడెవ్వఁడో నేఁటివఱకు నెరికిఁ దెలియవచ్చినట్లులేదు. ఆవృత్తియుఁ దెలియఁ బడుటలేదు. కాని విద్యాశంకర భగవత్పాదులకుఁ బూర్వమొక వృత్తిప్రచారముఁ గలిగియుండునట్లు భాష్యమువలననే యనుమేయము. ప్రత్యక్షసిద్ధము మాత్రము గాదు. ఇట్టియనుమితవృత్తిని లోకవంచనమునకై బోధాయన వృత్తి యనియు నద్దానిఁ బూర్వాచార్యులు సంక్షేపించిరనియు నట్టిపూర్వాచార్యమతము ననుసరించి తానీవ్యాఖ్యానమును జేసితిననియుఁ బ్రకటించుకొనుట కంటె వేఱు లోకవంచనములేదు. ఇతనియపూర్వవ్యాఖ్యారచనమంతయు గ్రంథచౌర్య గ్రంథప్రతారణ ములను మహాదోషములకుఁ బాల్పడియున్నది. ఏలయన శ్రీవిద్యాశంకరభగవత్పాద విరచితంబగు భాష్యరాజమునందలి పంక్తుల విషయమే సర్వవిధముల నిటునటు సేసి వ్యాఖ్యాతనని యనిపించుకొనఁదలఁచినకలికల్మషదోషదూషితాంతఃకరణుఁడే రామానుజుఁడు గానివేఱొకఁడు గాఁడని ప్రాజ్ఞులు గ్రహింపఁగలరు. ఈతనిచేఁజేయఁబడిన ప్రతారణము బ్రహ్మశబ్దార్థనిర్వచనమున నిండుపోయిన పోకడల నొకింత చూచిన సువ్యక్తమగును కావున నయ్యది యొకింత వివరింపఁబడుచున్నది.

బ్రహ్మశబ్దార్థము.

జిజ్ఞాసాధికరణమున "బ్రహ్మణో జిజ్ఞాసా బ్రహ్మజిజ్ఞాసా బ్రహ్మణ ఇతి కర్మణిషష్ఠీ బ్రహ్మశబ్దేన స్వభావతో నిరస్త నిఖిలదోషోఽనవధి కాతిశయాసంఖ్యేయ కల్యాణగుణగణః పురుషోత్తమోఽభిధీయతే, సర్వత్రబృహత్త్వ గుణయోగేనహిబ్రహ్మశబ్దః। బృహత్త్వంచస్వరూపేణ గుణైశ్చ యత్రానవధికాతిశయం సోఽస్యముఖ్యోర్థః। సచసర్వేశ్వరఏవ। అతో బ్రహ్మశబ్దస్తత్రైవ ముఖ్యవృత్తః" అనియు. 'జన్మాద్యస్యయతః" యను రెండవయధికరణము బ్రహ్మస్వరూపమును నిర్వచింపఁ బ్రవర్తించుచున్నదను "కింపునస్తద్బ్రహ్మ యజ్జిజ్ఞాస్యముచ్యత ఇత్యాహ—జన్మాద్యస్యయతః" యనినిర్వచించి యసూత్రముల [illegible] వచ్చునర్థమును వివరించి యచటబ్రహ్మమును బురుషోత్తమునిగ నిర్వచించుచున్నాఁడు. మంగళశ్లోకములో నున్నట్లో 'శ్రీనివాసునిగను నిర్వచించెను. శ్రీనివాసశబ్దముచే నెట్లు స్పష్టమగునట్లు [illegible] యనువారునెనే పురుషోత్తముండను శబ్దముచేఁగూడ సువ్యక్తమగునట్లుమును గ్రహింపనవకాశ మేమియునులేదు. లోకములో [illegible] మూర్తియైన, బురుషోత్తముండని సర్వసామాన్యముగ [illegible] యొకవింతగాదు. దానంజేసి బ్రహ్మమును బురుషోత్తమునిగ [illegible] తటి ప్రయోజనమునే సమకూర్చ ననకాశమిచ్చును గాని [illegible] నధికప్రయోజనమీఁజాలదు. జన్మాద్యధికరణోపసంహారమున "అతో నికల జగజ్జన్మాది కారణం నిరవద్యం సర్వజ్ఞం సత్యసంకల్పం [illegible] బ్రహ్మలక్షణతః ప్రతిపత్తుంశక్యత ఇతిసిద్ధమ్" అని నిర్వచించుచున్నాడు. "శాస్త్రయోనిత్వాధికరణమున — శాస్త్రైక ప్రమాణకః పరబ్రహ్మభూతః సర్వేశ్వరః పురుషోత్తమః, అనియునిర్వచింపఁబడెను. దీనిచే శాస్త్రము ప్రమాణముగాఁగలవాఁడు పురుషోత్తముఁడనియు నతఁడే పరబ్రహ్మభూతుఁడనియునిర్వచింపఁబడుచున్నది. దీనినిబట్టి శాస్త్రైకసమధిగమ్యుఁడు పురుషోత్తముండనిగదా సువ్యక్తమగుచున్నయర్థము. అట్లే

పత్రియే ప్రమాణమైనచో నీయపూర్వవ్యాఖ్యవలన శాస్త్రమునుండి బ్రహ్మము దుడిచివేయఁబడుచున్నది.

ఈక్షత్యధికరణమునందు "అత ఈదృశేక్షణ క్షమశ్చేతన విశేష స్సర్వజ్ఞః స్సర్వశక్తిః పురుషోత్తమ స్సచ్ఛబ్దాభిధేయః" యని గలదు. వీనివలన సచ్ఛబ్దాభిధేయుఁడు పురుషోత్తముండని గదా నిర్వచింపఁబడు చున్నది. అట్టి పురుషోత్తముండనువానికి "ఈక్షణక్షమః । చేతనవిశేషః సర్వజ్ఞః । సర్వశక్తిః" యను విశేషణములు ప్రయోగింపబడినవి. ఇచట బ్రహ్మశబ్దము సర్వవిధములఁదుడిచి వేయఁబడినదిగదా!

ఇక నీవాక్యానంతర మిట్లు వ్రాయఁబడి యున్నది. "ననుచ కార్యా నుగుణేనైవ కారణేన భవితవ్యమ్" సత్యం సర్వకార్యానుగుణఏవ సర్వజ్ఞః స్సర్వశక్తిస్సత్య సంకల్పః పురుషోత్తమస్సూక్ష్మ చిదచిద్వస్తు శరీరకః యనియొక యపూర్వవిశేషముతో మఱల సచ్ఛబ్దాభిధేయము వర్ణింపఁబడినది. సచ్ఛబ్దాభిధేయుఁడు పురుషోత్తముండనియుఁ జిదచిద్వ స్తు శరీరకుఁడనియుఁ నర్థము. దీనిఁబట్టి చిదచిద్వస్తు శరీరకుఁడు పురుషో త్తముఁడని యొక యపూర్వ శరీరము చిదచిద్వస్తురూపముఁ బురుషో త్తమునకుఁ బరఁగుచున్నట్లు దెలియుచున్నది. ఇయ్యది సూక్ష్మమఁట! ఈసూక్ష్మ చిదచిద్వస్తువు శరీరమఁట! అది శరీరముగాఁ గలవాఁడు పురు షోత్తముండఁట!

ఛాందోగ్యమున వినవచ్చెడి జగత్కారణమగు సత్పదార్థమే పురుషోత్తముండఁట! దీనింబట్టి శ్రూయమాణ మగు సత్పదార్థము సూక్ష్మచిదచిద్వస్తువును శరీరముగాఁ గల్గియున్నట్లు తెలియవచ్చుచున్న దిగదా! స్వస్వరూప మెయ్యదియో యద్దానిని గ్రహించుటకుమాత్ర మవకాశము గల్గునా యను సందేహము గల్గుచున్నది.

ఇఁకఁ చిదచిద్వస్తువు శరీరమని నిర్వచింపఁబడుటచే నయ్యది సత్తు నకు స్వరూపము గాదని సుస్పష్టమేగదా! అది వాస్తవమే. ఏలయన

శ్రూయమాణము సత్తు "ఏకమేవాద్వితీయమ్", ని యుపదేశింపఁబడుచున్నది. అనఁగా స్వగత, సజాతీయ, విజాతీయ, భేదరహితము. చిదచిత్తన్ననో స్వగత భేదముతో నొప్పియుండునుగదా! మఱియు నయ్యది శరీరమఁట! సూక్ష్మమఁట! 'శీర్యత ఇతిశరీర' మ్మను వ్యుత్పత్తిచే నీచిదచిద్రూపమగు శరీరమునకుఁగూడ నాశప్రసంగము గల్గుచున్నది. కావున నిత్యమగు సత్పదార్థ మీచిదచిత్స్వరూపమును శరీరముగాఁ గలదని చెప్పుటకు వీలులేదు. సత్తునకు జిదచిత్తు శరీరమైనచో నద్వైతమున కెంతమాత్రము బాధలేదు. ఏలయన విజ్ఞానానందరూపమగు బ్రహ్మమునందు మాయాశబలితరూపమగు నవ్యక్తము రజ్జుసర్పాదులట్లు గల్గుచున్నదనిగదా యద్వైతసిద్ధాంతము. ఆమాయాశబలిత రూపమే యీచిదచిత్తను శబ్దముచే నభీష్టమైతీరవలయును. లేకున్నచో నీచిదచిచ్ఛబ్దము నిరర్థకపదమగును. వాస్తవముచే నిరర్థకపదమే। ఏలయన నీచిదచిచ్ఛబ్దముగూడఁ బ్రధాన శ్రీనివాసశబ్దములట్లు సర్వవిధముల నశబ్దమే.

ఏలయన, సాంఖ్యులు కార్యలింగకానుమానముచే జగత్కారణము నచేతనమగు ప్రధానమును గల్పించినట్లే నాకార్యలింగకానుమానముచేతనేగదా యిచట రామానుజులు కారణమును జిదచిత్స్వరూపముగాఁ గల్పించినట్లు నిర్వచింపఁబడియున్నది. "ననుచ కార్యానుగుణేనైవకారణేన భవితవ్యమ్। సత్యం సర్వకార్యానుగుణఏవ సర్వజ్ఞ స్సర్వశక్త స్సత్య సంకల్పః పురుషోత్తమ సూక్ష్మద చిద్వస్తు శరీరకః ఇందు జిత్రింపఁబడిన పదములలో నెద్దియు సచ్ఛబ్దవాచ్యమును జగత్కారణముగా నుపదేశించిన షష్ఠప్రపాఠకమునందు నించుకేనియు వినరావు. కావున నీశబ్దములన్నియుఁ బ్రకృతమున నశబ్దములే. ఒకవేళ 'సర్వజ్ఞ సర్వశక్త', సత్యసంకల్ప శబ్దములు శ్రుత్యంతరములందుఁ దెలియవచ్చినను, "పురుషోత్తమ సూక్ష్మచిదచిద్వస్తుశరీరకః" యనుశబ్దములు సర్వథాయశబ్దములేయగుచున్నవి. ఈ యీక్షత్యధికరణమునకుఁ బూర్వోక్

[illegible]

[illegible]

[illegible]

[illegible]

పోనిండు, సచ్ఛబ్దాభిధేయునకుఁ జిత్రింపఁబడిన పదసందర్భము
వలన నెట్టిదేని విజ్ఞానము గల్గునాయన నయ్యదియుఁగల్ల. ఏలయన సం
క్షేపముగా నాపదముల నొకచోఁ జేర్చిన నర్థస్ఫూర్తి యెంతమాత్రము
గలుగదు. ఎట్లన - శాస్త్రయోనిత్వాధికరణమునఁ జిత్రింపఁబడిన 'శా
స్త్రైక ప్రమాణకః పరబ్రహ్మభూతః, సర్వేశ్వరః పురుషోత్తమ "యను
వాక్యముతో నీక్షత్యధికరణాంతమునఁ జిత్రింపఁబడిన నారాయణశబ్ద
మును బొందికసేసినచో, బ్రహ్మమన - నారాయణుఁడు పురుషోత్తముం
డను పరబ్రహ్మ భూతుండనిగదా యర్థముదేలును. జిజ్ఞాసాసూత్రమున
నిటవచ్చినచో బ్రహ్మశబ్దమునకు 'బ్రహ్మభూతః' యని యితర పదములు
తొలఁగించిన నర్థముచెప్పినట్లు స్పష్టము, 'బ్రహ్మ బ్రహ్మభూతము' ని
చెప్పిన స్ఫురించు విజ్ఞానమును రామానుజులే గ్రహింప నలయు.
సూత్రమున సూత్రకారులు 'బ్రహ్మజిజ్ఞాసా' యనుటకు మారుగ
'బ్రహ్మభూతజిజ్ఞాసా' యనిన బాగుండునేమో! లేక 'నారాయణజిజ్ఞాసా'
యన్న మరెంత బాగుండును. అంత దూరదృష్టి సూత్రకారులకు లేకపోం
జెను. రామానుజులు గల్గియుండెను. ఇద్దియే యీ యపూర్వ వ్యా
ఖ్యావిశేషము.

ఇంకొక విశేషము విచారించిన నీ యపూర్వ వ్యాఖ్యానపద్ధతి
సుస్పష్టమగును. అదెద్దియనఁగా మహాలఘుసిద్ధాన్త - ప్రలాపము. జిజ్ఞాసా
సూత్రమునకు భృగువరుణ సంవాద శ్రుతిసంబంధమును, 'జన్మాద్యస్య
యతః' యను సూత్రసంబంధమును నత్యంతముద్రోసి తన యిచ్ఛా
నుసారముల బ్రహ్మశబ్దమునకుఁ బురుషోత్తముండను నర్థముసెప్పి యధి
కరణనిర్వచనమునుగూడ నుపేక్షించి పూర్వోత్తర సూత్రసందర్భములను
వెనువెంటనే యితరులుగ్రహించినఁ దన చౌర్యము బయల్పడునని జిజ్ఞా
సా సూత్రమునకును జన్మాదిసూత్రమునకును నడుమ నిబిడమగు నర
ణ్యముతోఁ దుల్యమగు లఘుపూర్వపక్షసిద్ధాన్తములు మహాపూర్వ
పక్షసిద్ధాన్తములను మత్తోన్మత్తప్రలాపములఁ గావించెను. ఈ మత్తోన్మ
త్తప్రలాపమునఁ బ్రయోజనమునుగనుటదుష్కరమనితన్మతానుయాయులే

చెప్పుచుండుట యొకవింతగాదు. ఈ పూర్వపక్షసిద్ధాన్తముల సరసతను వేఱొకరు విమర్శించి వర్ణింపనవసరములేదు. రామానుజులే, తనదాని యతిశయమును వర్ణనముచే వర్ణించుకొనియున్నాడు. ఎట్లన "తదిదమౌపనిషద పరమపురుష వరణీయతా హేతుగుణ విశేష విరహిణా మనాది పాపవాసనా దూషితా శేష శేముషీకాణా మనధిగత పదవాక్యస్వరూప తదర్థ యాథాత్మ్య ప్రత్యక్షాది సకల ప్రమాణవృత్త తత్తదితి కర్తవ్యతారూపసమీచీన న్యాయమార్గాణాం, వికల్పాసహావివిధ కుతర్క కల్కకల్పితం ఇతి న్యాయానుగృహీత ప్రత్యక్షాది సకలప్రమాణ వృత్త యాథాత్మ్య విద్భిర నాదరణీయమ్మ"ని. ఈ దీర్ఘ వాక్య మత్యద్భుతముగ దేహళీదీపన్యాయమునఁ బూర్వపక్షసిద్ధాన్తములకు మధ్యయందు నిలచియున్నది. ఈ వాక్యము పూర్వపక్షమునకు సంబంధింపవచ్చును. సిద్ధాన్తమునకు సంబంధింపవచ్చును. లేదా రెండింటికిసంబంధింపవచ్చును. ఏదియైనను ప్రకృతపు పూర్వపక్షసిద్ధాన్తములు రెండు నాతనిచే రచింపఁబడుటచే నీ వాక్యవిశేషములాతనికే తప్పకవర్తించి తీరవలయును. అయ్యయో! తన్ను దానిందించుకొనునా? కాదు కాదు, మత్తోన్మత్త ప్రలాపములు స్వపరభేదజ్ఞానములేకుండ ప్రవర్తించును గాబోలు! ఔను, మత్తతచేఁ గుంభకర్ణుఁడు 'నిర్దయ'కు మాఱుగ నిదురను గోరలేదా! అట్లే యచటఁగూడ జరిగెనని ప్రాజ్ఞులు గ్రహింపఁ గల్గుదురు. పోనిండు, ఇతరుల నుద్దేశించియే రామానుజులే పదప్రయోగము చేసియుండెనను కొందము. కాని యీతనిచే నుద్దేశింపఁబడిన జనబాహుళ్యమెద్ది? ఇట్టి కర్ణకఠోర వాక్యములఁ బ్రయోగించుటకుఁగల కారణమేమి? తనవలె భుజములఁ గాల్చుకొని పంగ్రెండు పంగనామములఁ బెట్టుకొని, తులసి కట్టెలమాలలను ధరించి, విసనికఱ్ఱ చేతియందునక్షయపాత్రి తలయందునుధరియించి, దాసవేషాతిశయమున బజారులయందుఁ దిరుగలేదనియా, లేక తిరుమల శ్రీనివాసునికడ దధ్యోదనాది ప్రసాదములఁ గ్రక్కన మ్రింగలేదనియా? కానిచో నీ యపహాసవాక్యచిత్రిణమునకుఁ గారణమేమి? పూర్వపక్షములందును సిద్ధాన్తములందును

వాక్యముల నెద్దియోయొకతీరునఁ బౌర్వాపర్యవిహీనముగ శ్రుతులనుం డియుఁ బురాణములనుండియు మతోన్మత్త ప్రలాపములట్లు చిత్రించిన నయ్యవి పూర్వపక్షములు సిద్ధాన్తములు నగునా? అయ్యవి సిద్ధాన్తములు పూర్వపక్షములుగాక శ్రుతిప్రతారణములే యగునని ప్రాజ్ఞులు గ్రహింతురుగదా!

ఇఁక నీ యపూర్వ వ్యాఖ్య యందలి దోషములను బ్రదర్శింపఁ గడంగుట యనఁ గంబళియందు నన్నము దినుచు రోమములను గణించుటయే! కావున నింతటితో విమర్శమునుండి విరమించి జిజ్ఞాసువులీయపూర్వ వ్యాఖ్యయం దెద్దియో యొక విశేషమున్న దను వ్యామోహమును జెంది కాలయాపనమును చేసి కొనకుందురుగాకయని హెచ్చరించుచున్నారము.

ఎట్లనను రామానుజులు ప్రదర్శించిన యర్థసంగ్రహము చదువరుల కీచట నాతని వాక్యముల రూపముగనే ప్రదర్శింపఁబడుచున్నది. "అధీత వేదః పురుషః కర్మమీమాంసాశ్రవణాధిగత కర్మయాథాత్మ్యవిజ్ఞానః కేవల కర్మణామల్పాస్థిర ఫలత్వమగమ్య, వేదాన్త వాక్యేషుచాపాతప్రతీతానన్తస్థిరఫల బ్రహ్మస్వరూప తదుపాసన సముపజాత పరమ పురుషార్థ లక్షణమోక్షాపేక్షో ఽ వధారిత పరినిష్పన్న వస్తుబోధనశబ్ద శక్తేర్వేదాన్త వాక్యానాం పరస్మిన్ బ్రహ్మణి నిశ్చిత ప్రమాణ భావస్తదితికర్తవ్యతారూప శారీరకమీమాంసా శ్రవణమారభేతేత్యుక్తం శాస్త్రారంభ సిద్ధయే। అనంత విచిత్రస్థిరత్రి సరూపభోక్తృ భోగ్యభోగోపకరణ భోగస్థాన లక్షణ నిఖిల జగదుదయ విభవలయ మహానందైక కారణం పరం బ్రహ్మ - 'యతోవా ఇమాని భూతాని'త్యాదివాక్యం బోధయతీతి చప్రత్యపాదిజగదేకకారణం పరంబ్రహ్మ సకలేతరప్రమాణా విషయతయా శాస్త్రైక ప్రమాణకమిత్యభ్య ధామ। శాస్త్రప్రమాణకత్వంచ బ్రహ్మణః ప్రవృత్తి నివృత్త్యన్వయ విరహేఽపి స్వరూపేణైవ పరమ పురుషార్థభూతే పరస్మిన్ బ్రహ్మణి వేదాన్తవాక్యానాం సమన్వయాన్నిరుహ్యత ఇత్యబ్రూమ। నిఖిల జగదేకకారణతయా వేదాన్తవేద్యం 'బ్రహ్మ'చేక్షణాద్యన్వయా దానుమానిక ప్రధానాదర్థాన్తరభూత శ్చేతన

విశేష ఏవేత్యుపాపీషదామ। సచస్వాభావికానవధికాతిశయానంద విపశ్చిత్త్వ నిఖిలచేతనభయాభయ హేతుత్వ సత్యసంకల్పత్వ, సమస్త చేతనాచేతనాన్తరాత్మత్వాది భిర్బద్ధముక్తో భయావస్థజీవశబ్దాభిలపనీయాచ్చార్థాన్తర భూతఇతిచసమర్థామహి। సచాప్రాకృతాకర్మనిమిత్త స్వాసాధారణ తత్త్వదివ్యరూప ఇత్యుద్దైరిరామ। ఆకాశప్రాణాద్యచేతన విశేషాభిధాయిభి ర్జగత్కారణతయా ప్రసిద్ధవన్నిర్దిశ్యమానసస్సకలేతరచేతనాచేతనవిలక్షణస్సఏవేతిసమగరిష్మహిపరతత్త్వాసాధారణనిరతిశయ దీప్తియుక్తజ్యోతిశ్శబ్దాభిధేయో ద్యుసంబంధితయా ప్రత్యభిజ్ఞానాత్సఏవేత్యాతిష్ఠామహి। పరమకారణాసాధారణామృతత్వ ప్రాప్తిహేతు భూతః పరమపురుషఏవ శాస్త్రదృష్ట్యేంద్రాది శబ్దై రభిధీయత ఇత్యబ్రూమహి। తదేవ మతి పతిత సకలేతరప్రమాణ సంభావనా భూమిస్సార్వజ్ఞ్య సత్యసంకల్పత్వా ద్యపరిమితోదారగుణ సాగరతయాస్వేతరసమస్తవస్తు విలక్షణః పరంబ్రహ్మ పురుషోత్తమో నారాయణఏవ వేదాన్తవేద్య ఇత్యుక్తమ్".

మధ్వసూత్రార్థము

రామానుజుని యపూర్వ వ్యాఖ్యకుఁ బిమ్మట మఱియొక శతాబ్దమునకు బయల్వెడలినవృత్తివిశేషము మధ్వసూత్రార్థమని తెలియవచ్చెడిని. ఈ గ్రంథకర్త క్రీ. శ. 13వ శతాబ్దముననుండినట్టియు జోశకుఁడగు నట్టి మధ్వయను వానిచేఁ జిత్రింపఁబడి తన్మతానుయాయులచేఁ బ్రచారము చేయఁబడుచున్నది. గ్రంథకర్త తన వృత్తిని "సూత్రార్థమ"ని పేర్కొనినట్లు మంగళశ్లోకమునందలి "సత్వాసూత్రార్థఉచ్యతే" యను నంత్యపాదమువలనఁ దెలియవచ్చుచున్నది. గ్రంథమందలి రచనా విశేషమెట్లున్నను దన్మతానుయాయులచే నపూర్వములగు వాదములు డుగఁ బ్రచారము సేయఁబడియున్నవి. అందీ మధ్వ సూత్రా బూర్వ మిరువదియొక భాష్యములు ప్రచారమున నుండెడిని భాష్యంబులన్నిటిని శుద్ధియుక్తి పురస్సరముగ [illegible]

రెండవ భాష్యముగ మధ్వచే నీసూత్రార్థము రచింపఁబడియెనని ప్రచారము చేసియున్నారు. అయినను బందోమ్మిది భాష్యములీదేశమునఁ బ్రకృతమున నుపలబ్ధములుగావనియు రెండు మాత్రి మిచట నిపుడు సుప్రసిద్ధములుగఁ దెలయవచ్చు చున్నవనియుఁ జెప్పుచున్నారు. తమ ప్రవాదమును బలపఱచుకొనుటకై కుంభకోణపుఁ గామకోటి పీఠలాటకమువలె నిరువదియొక వేళ్ళతో నొప్పు నొకపట్టికను మాత్రము ప్రచురించియున్నారు. ఈపట్టికకుఁ బ్రచారకుల ప్రలాపమే ప్రమాణముగాని వేఱొండు ప్రమాణమెద్దియుఁగానరాదు. ఇట్టిప్రలాపమున కవకాశము గ్రంథమునం దెద్దియెనఁ గలదాయని విచారించినచో నయ్యదియుఁగల్ల. ఏలయన మధ్వ తా బెట్టుకొనిన నామమున కనుగుణముగ నెద్దియో యొకతీరున లోకమున వినబడనట్టియుఁ దెలియబడనట్టియు సూత్రసంబద్ధముకానట్టి యపూర్వ పురాణ వచనములను శ్రుత్యాభాసములను సూత్రములచెంతఁ జేర్చి సూత్రములన్నియు విష్ణువును బోధించుచున్నవని చెప్పెను. ఇట్లుబోధించుటలో భారతము పంచరాత్రకము మూలరామాయణయమును ననునవి పరమప్రమాణములనియు నిర్వచించెను. ఈ గ్రంధము నామూలాగ్రముగఁ జూచిన నిందు మధ్వయొక్క హృదయమును వ్యక్తీకరించుటకు రెండువచనములు మకుటములట్లు దెలియ వచ్చుచున్నవి. అవెవ్వియన జిజ్ఞాసాసూత్రార్థ నిర్వచనమున "బ్రహ్మశబ్దశ్చ విష్ణావేవ" యనునదియు "శాస్త్రయోనిత్వాత్"ను సూత్రార్థసందర్భమున "ఋగ్యజుస్సామాధర్వాశ్చభారతం పంచరాత్రికం మూలరామాయణం చైవ శాస్త్రమిత్యభిధీయతే। యచ్చానుకూలమేతస్యతచ్చశాస్త్రంప్రకీర్తితమ్ । అతో౽న్యోగ్రంధ విస్తారోనైవశాస్త్రం కువర్త్మతత్ "ఇతిస్కాందే"యను నదియును. ఈవచనములవలనఁ దెలియ వచ్చునదేమనఁగా మధ్వ కభిప్రేతమగు ప్రస్థానత్రయము భారతము పంచరాత్రము, మూలరామాయణమనునదియునుగాని వైదిక ధర్మానుయాయులు శిరసా వహించిన యుపనిషత్తులు, వేదాన్తమీమాంసాశాస్త్రము భగవద్గీతయు నెంతమాత్రముఁగా దని సువ్యక్తమగుచున్నది.

ఇంతియగాదు. ఈసూత్రార్థములఁ జూచినచో "ఇతిస్కాందే" యను మొదలగు వాక్యములు మెండుగ | గానవచ్చుచున్నవి. అట్లే "ఇతిపాద్మే" ఇతిచబ్రాహ్మే" "ఉక్తంచగారుడే; "బ్రహ్మాండేచ" యని పురాణముల నామములతోఁ గొన్ని యపూర్వవాక్యములును "బ్రహ్మతర్కే" యను నొక యపూర్వతర్కమును వినవచ్చుచున్నవి. ఇవియిట్లుండ నిదివఱకు నేటికి వినరాని "భాల్లవేయ, గౌపవన, కౌఠరవ్య, మాండవ్య, కాషాయణ, పౌత్రాయణ, కౌషార," శ్రుతులు వినవచ్చుచున్నవి. పై పురాణతర్క శ్రుతులతోఁ గూడిన వాక్యముల నున్మత్తప్రలాపములవలె విష్ణుశబ్దముతోఁగూర్చి సూత్రార్థములఁ గల్పించియున్నాఁడు. సూత్రస్థపదములకుఁగాని సూత్రస్థపదములకు సంబంధించిన వేదముల కర్థవిశేషములుగాని మీమాంసాన్యాయానుగృహీతమగు నధికరణరచనావిశేషముగాని పదశాస్త్ర నియమానుసార్యర్థవిశేషములనుగాని యీసూత్రార్థ రచనమునఁ గనుట దుర్లభము.

ఆనందమయ సూత్ర సందర్భమున

"ఆనందమయో బ్రహ్మాదిః ప్రకృతి ర్విష్ణుర్వా" యని శంకించి

"తథాపినత ఆనందమయ శబ్దేనోచ్యన్తే కింతువిష్ణురేవ" యనియు,

"అన్తస్తద్ధర్మోపదేశాత్"ను సూత్రార్థసందర్భమున—

"అంతశ్శ్రూయమాణో విష్ణురేవ" యనియు,

"ఆకాశస్తల్లింగాత్"ను సూత్రార్థసందర్భమున—

"నచాసౌ యుజ్యతే, కింతువిష్ణురేవ" యనియు,

జ్యోతిశ్చరణాభిధానాత్"ను సూత్రార్థ వివరణమున-

"విష్ణురేవజ్యోతిః" యనియు, "ప్రాణస్తథానుగమాత్"ను సూత్రార్థ వివరణమున— "అత్రాపిప్రాణో విష్ణురేవ" యనియు నిట్లు దన కిచ్చవచ్చినట్లవియేమో గొన్ని వాక్యముల నిర్వచించి యర్థమును జెప్పియున్నాఁడు. ఇందుదాహరింపఁబడిన వాక్యములు సూత్రములచేసూచింపఁబడిన విషయవాక్యములని సంప్రదాయాభిజ్ఞు లెవ్వరు తలఁచుట కవకా

జులు సహితము సూత్రములచే సూచితములగు విషయవాక్యములను ద్రోసివేయలేదు. అట్లే యితరవ్యాఖ్యాతలుగూడ విషయవాక్యముల సత్యస్త్వము త్యజింపలేదు. స్వాభిమతార్థప్రదర్శనమునకై శ్రుత్యంతరములఁ జేర్చిగాని వేఱొకవిధమున నర్థకల్పనముసేసి గాని తమతమవ్యాఖ్యానాభాసములఁ గల్పించినారు. మధ్వయన్ననో యిట్లుగాక, విషయవాక్యసందర్భమునుగూడఁద్రోసి స్వకపోలకల్పితములగు శ్లోకాభాస శ్రుత్యాభాసములనుజేర్చి యద్దియోయొకపేరుగ విష్ణుపదములలో సూత్రార్థముల నింపియున్నాఁడు. తదనుయాయులు ప్రచారము చేయునట్లు వ్యాఖ్యానాంతరముల ప్రసక్తిగాని యవ్వానిచేఁ బ్రదర్శింపబడిన యర్థములకు నిరసనముగాని యవ్వాని నూహింపఁదగు పూర్వపక్ష సిద్ధాన్తములుగాని యించుకేనియుఁ దెలియరావు.

ఈమీమాంసాశాస్త్రమున సర్వవిధములనగ్రగణ్యమగు "జన్మాద్యస్యయత" యను సూత్రముయొక్క యర్థసందర్భమును జూచిన నీ మధ్వకృత ప్రతారణము తేటతెల్లమగును। అందు
"బ్రహ్మణోలక్షణ మాహ — "జన్మాద్యస్యయతః" సృష్టిస్థితి సంహార నియమ సజ్ఞానాజ్ఞానబంధమోక్షాయతః। ఉత్పత్తిస్థితిసంహారా నియతిర్జ్ఞానమావృతిః। బంధమోక్షౌచ పురుషాద్యస్మాత్సహరిరేకరాట్" "ఇతి స్కాందే" యనిగలదు. మధ్వసూత్రార్థస్వారస్యము దీనితోఁ బ్రాజ్ఞులు గ్రహింపగలరని యింతటితో నిద్దానిని విరమించి మధ్వాగికోనిన గ్రంథత్రయ ప్రామాణ్యమొకింత నిర్వచించుచున్నారము.

పై గ్రంథత్రయమునను మూలరామాయణము మృగ్యమగుచున్నది. అయినను మహారాష్ట్రప్రచారముజూచిన నాంధ్రదేశమున బాలరామాయణమను ప్రసిద్ధిగాంచి "తపస్స్వాధ్యాయనిరతంతపస్వీవాగ్విదాంవరం నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్"ను శ్లోకమాదిగాఁగల్గి నూఱుశ్లోకములతో నొప్పు బాలరామాయణ ప్రథమాధ్యాయము మూలరామాయణమని తెల్లమగుచున్నది. ఇయ్యది యొకప్రమాణగ్రంథము! ఈమూలరామాయణముతోపాటు మూలభారతమొకటి యుండిన

యుండవచ్చును. ఏలయనఁగాఁ జతుర్వింశతి సహస్రశ్లోక పరిమితిగల రామాయణముచేఁబట్టలేక శతశ్లోకియగుమూలరామాయణమునుగ్రహించినమధ్వుకు శతసహస్ర శ్లోకపరిమితమగు భారతమును గ్రహించుటకొక మూలభారతముక్కఱలేదా? కావున మధ్వదృష్టియందు నయ్యదిగూడ నొకటి యుండవలయును. కాని యయ్యది మృగ్యము.

ఇఁకమూఁడవ ప్రమాణగ్రంథమగు పంచరాత్రికమునుగూర్చి రెుకింతవిచారింతము. సూత్రార్థము నామూలాగ్రముగఁజూచిన నొక పంచరాత్రవచనమైనను గానరాదు. మూలరామాయణ వచనముగూడఁ గానరాదు. మధ్వవ్యాఖ్య యందుఁగానవచ్చెడి భారతవచనములు విదితములో యవిదితములో యయ్యది మృగ్యము. ఇఁకసూత్రార్థమునందు, గించిత్తైనను బ్రస్తావనమునకవసరములేనిపాంచరాత్ర మెందులకుఁబ్రమాణము గావలసివచ్చె ననునది విచారణీయాంశము. బహుశః శృంగగిరి యందు శాస్త్రార్థమునఁ పరాభవమునొంది కడుప్రయాసమున సంపాదించుకొనిన తప్తచక్రాద్యంకనముల యతిశయమును నిర్వహించుకొనుటకుఁబంచరాత్రప్రామాణ్యమునుజేకొనవలసివచ్చినట్లూహింపవలసి యున్నది. అంతకుమించిన కారణము గనబడదు. ఆపంచరాత్రమునందుఁ గూడఁ బుష్కల ప్రామాణ్యమును మధ్వగల్గియున్నటులఁ గనబడదు. అట్లుగల్గియుండినచోఁ బండ్రెండు పంగనామముల నెందులకు విడిచియుండును? పాపమురామానుజకూటమునఁ బడుటకిష్టములేదుగాఁబోలు జ్ఞానంజేసియాతఁడు శ్రీవైష్ణవభావమునుండి తొలఁగి వీరవైష్ణవభావమునుజెందియుండును. ఇఁకవిశేషించివ్రాయవలసినపనిలేదు. ప్రదర్శింపఁబడిన విషయములచేతనే ప్రాజ్ఞులు మధ్వసూత్రార్థము నందుహేయభావములతో నొప్పెదురని యింతటితో విరమించుచున్నాము.

శ్రీకంఠభాష్యము

ఇఁకవేదాన్త మీమాంసాశాస్త్రవ్యాఖ్యాన ప్రశంసాసందర్భమునందు లెక్కింపఁబడవలసియున్నది శ్రీకంఠభాష్యము. ఈశ్రీకంఠభాష్య

మనునది శ్రీకంఠుఁడనునొక శైవాభిమానిచే రచియింపఁబడినట్లు గ్రంథాదియందు వ్రాయఁబడియున్నది. ఈ శ్రీకంఠుడనునాతండు శ్వేతాభిధానునియొక్క శిష్యుండైనట్లు తెలియవచ్చుచున్నది. ఈ శ్వేతశ్రీకంఠులయొక్క కాలము సరిగా నిర్ణయించుటకు వీలులేకపోయినను, సీభాష్యవ్యాఖ్యానము ననుసరించి యొకింత యూహించుట కవకాశము గలదు. ఈభాష్యమునకు శివార్కమణి దీపిక యనునరణ్య సదృశమగు నొకవ్యాఖ్యానముగలదు. అయ్యది వైదికాగ్రేసరుడును సుప్రసిద్ధపండిత ప్రకాండుడు నని సుప్రసిద్ధయశంబుగాంచినట్టియుఁ చోళదేశవాసియగు నప్పయదీక్షితులను నాతనిచే వ్రాయంబడియె. ఆశివార్కమణిదీపిక యందుఁ జోళదేశనృపతి దీక్షితుల రావించి సత్కరించి తనగురువువ్యాస సూత్రభాష్యమురచియించెననియు నద్దానికి విపులమగువ్యాఖ్య గావింప వలయుననియుఁ గోరఁగా నందుపై దానికి శివార్కమణిదీపిక యను వ్యాఖ్య దా వ్రాసినట్లు వ్యాఖ్యాతయగు నప్పయదీక్షితు లుదాహరించెను. దానంజేసి ఈగ్రంథకర్తయగు శ్రీకంఠుఁడుగూడ నాకాలమువాఁడే యని మనమూహింప వచ్చును. ఇంతియుగాదు. ఈ భాష్యప్రచారము గూడవ్యాఖ్యానముఁ బట్టియేగాని యంతకంటె వేఱుప్రచారమున్నట్లు దెలియరాదు. రామానుజులయందును మధ్వయందును నభిమానము వహించి కొందఱు దెలియవచ్చుచున్నట్లే శ్రీకంఠుని యందభిమానము గల్గిన శ్రీకంఠీయులెందును విపులముగఁగానరారు. ఒకవేళ శైవాభిమానులగు పూజారులు కొందఱీ గ్రంథము జేపట్టిన జేపట్టవచ్చును. ఈ గ్రంథమునకు మాత్రమంత ప్రచారములేదు. గ్రంథరచనా విశేషము వేదాంత మీమాంసాశాస్త్రమంతయు శివుని యందు తాత్పర్యముగల్గి నట్లున్నది. అయ్యది బ్రహ్మశబ్దమునకు నచ్చటచ్చటఁ బ్రతిపాదింపఁబడిన యర్థవిశేషములవలనను సమన్వయ సందర్భముల వలనను దెలియవచ్చుచున్నది. జిజ్ఞాసాసూత్ర వ్యాఖ్యానమున "తటిన్నుకల చిదచిత్ప్రపంచాకార పరశక్తి విశిష్టాద్వితీయ వైభవస్య సకల నిగమసార రసాస్య నిధానస్య భవశివ శర్వ పశుపతి, పరమేశ్వర మహాదేవ రుద్రశంభు

ప్రభృతి పర్యాయవాచక శబ్దసార ప్రకాశిత పరమ మహిమవిలాసస్య స్వాశేషభూత నిఖిల చేతన సముపాసనానుగుణ సముదిత నిజప్రసాద సమర్పిత పురుషార్థ సార్థస్య పరబ్రహ్మణః ప్రతిపాదకముపనిషచ్ఛాస్త్రం విచారణీయమ్మ”నియు

జన్మాది సూత్రవ్యాఖ్యానమున—

“యత్ సర్వజ్ఞత్వాది విశిష్టమష్టాభిధానాధికరణం శివతత్త్వం తదేవ జగత్కారణం బ్రహ్మేత్యుచ్యతే”

“సూక్ష్మచిద చిద్విశిష్టం బ్రహ్మకారణం స్థూలచిదచిద్విశిష్టం తత్కార్యం భవతి” యనియు

“శాస్త్రయోనిత్వాత్తనుసూత్రవ్యాఖ్యానమున నిరస్త సమస్తదోషకళంకస్య నిరుపప్లవ నిరతిశయజ్ఞానప్రత్యక్షానుభూయమాన త్రైకాలికవస్తువిలాసస్య స్వతః ప్రమాణస్య పరమేశ్వరస్య పరమాప్తస్యావాప్త సమస్త కామస్యశివస్య బ్రహ్మణో వచనంతు ప్రమాణమేవభవతీతి వస్మృతి” యనియు,

సమన్వయాధికరణమున—

“ప్రథమాధికరణేజిజ్ఞాస్యతయా ప్రతిపాదితస్య పరబ్రహ్మణశ్శివస్య పరిజ్ఞానే లక్షణాపేక్షాయాం ద్వితీయాధికరణేన లక్షణం జగజ్జన్మాదిరూప మభిహితమ్”

“అతశ్శివ ఏవ పరం బ్రహ్మమోక్షకామైర్ధ్యాతవ్యోజ్ఞాతవ్య” యనియు చెప్పఁబడియెను.

పై నుదహరింపబడిన వాక్యముల సరణిఁ జూడఁగా నీ సూత్ర వ్యాఖ్యాతయగు శ్రీకంఠునియొక్క శైవాభిమాన విశేషము సువ్యక్తమగుచునేయున్నది. బ్రహ్మశబ్దమునకు శివశబ్దమును పర్యాయపదముగ వాడినంతమాత్రమున దోషములేదు. ఏలయన నీ శివశబ్దము ద్వైత పర్యాయపదముగను బ్రహ్మాత్మ పర్యాయపదముగను శ్రుతులయందు

పదేశింపఁబడి పూజ్యభావమును గనుచునే యున్నది. మాండూక్యము నందు 'నాన్తఃప్రజ్ఞం నబహిష్ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం ప్రజ్ఞానఘనం న ప్రజ్ఞం నాప్రజ్ఞమ్ । అదృశ్యమవ్యవహార్యమగ్రాహ్యమలక్షణ మచింత్య మవ్యపదేశ్యమేకాత్మప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివమ ద్వైతం చతుర్థంమన్యన్తే సఆత్మా సవిజ్ఞేయః

"అమాత్రశ్చతుర్థోఽవ్యవహార్యః ప్రపంచోపశమః శివోఽద్వైత ఏవమోంకార ఆత్మైవసం విశత్యాత్మనాఽఽత్మానంయఏవం వేద యని వినవచ్చుచున్నది,

ఇట్లు శివ శబ్దము వేదాన్తములచే నుపదేశింపబడు నిర్విశేష, బ్రహ్మరూప బోధకముగ మాండూక్య శ్రుతియందుపదేశింపఁబడుటవలన శివశబ్దము శ్రీనివాస పురుషోత్తమశబ్దములట్లుశబ్దముగాదు కాని యిచ్చట శ్రీకంఠుడు శ్రీనివాస పురుషోత్తమశబ్దములను బ్రహ్మశబ్దపర్యాయము లుగా నుపయోగించిన రామానుజులవలెనే తనయొక్క ప్రణాళికయంత యుఁ జిత్రించి యున్నాఁడు. ఎట్లన— జన్మాద్యధికరణమున "సూక్ష్మ చిదచిద్విశిష్టంబ్రహ్మకారణం స్థూల చిదచిద్విశిష్టంతత్కార్యం భవతి యని స్వరూప ప్రదర్శనమును రామానుజులవలెఁ జేసియున్నాఁడు.

సర్వవ్యాఖ్యానాధికరణమున "కతిచిత్ బ్రహ్మాణం పరంబ్రహ్మే త్యాహుః, కతి చిద్విష్ణుం, కతిచిద్రుద్రం, కతిచిచ్ఛేంద్రం, కతిచిచ్ఛక్తి మేవ, కతిచిదగ్నిం, కతిచిత్సూర్యం కతిచిదన్యం, ఏవమనవస్థా, అతిఏతే షాం నబ్రహ్మబోధకత్వమ్మ"ని శంకించుకొని, "బ్రహ్మవిష్ణ్వాది తత్త చ్ఛబ్దవాచ్యం సర్వాత్మకం సర్వజ్ఞం సర్వశక్తికం సర్వాధికమనన్య సామా న్యవైభవం బృహ్మశబ్దార్థ విశ్రాంతిపదం నిఖిలవేదాన్త వాక్య సామ రస్య సమన్వయ తాత్పర్య పర్యవసాన విషయం శివముమాసహితం పరమేశ్వరం ప్రతిబోధకత్వం యుక్తమేవ" యని నిర్వచించిన సమన్వ యలక్షణ సారమునుబట్టి యీ శ్రీకంఠుని ప్రణాళికయంతయు సర్వవి ధముల రామానుజుల ప్రణాళికయొక్క ఛాయయే. ఇక శ్రీనివాస, పురుషోత్తమ, నారాయణ శబ్దములకు మారుగ నొకే శివపదము మా

త్రమిచట వాడఁబడినది. కాని యితని రచన యందొక విశేషముగలదు. రామానుజుని రచనమున నెల్లెడలఁ దెలియవచ్చెడి యాత్మస్తుతి పరనింద లీతని రచనయందు సర్వవిధముల విరమింపఁబడినవి. పురాణవాక్యములు గూడ విశేషముగ త్రోసి వేయబడినవి. కేవల శివప్రాశస్త్య బోధక శ్రుతులు సూత్రముల కభిప్రేతములగు విషయవాక్యములకు జోడించి యొకింత యర్థప్రతారణము మాత్రముగావింపఁబడియె, అందులకు నిదర్శనము అంతరధికరణ ప్రస్తావమున నాదిత్య మండలాంతర్వర్తి యగు హిరణ్మయ పురుషుఁడు

"హిరణ్మయః పురుషః పరమేశ్వరో దేవతా విశేషో వేతి సంశయః" యని విషయమనుజూపి, "సిద్ధాన్తస్తు—పరమేశ్వర ఏవ— కుతః? తద్ధర్మాణాముపదేశాత్" నియొకింతవివరించి "పుండరీకమేవమక్షిణీ ఇతి త్రిలోచనస్య పరమేశ్వరస్యలోచనద్వయ గ్రహణం పుండరీకసాదృశ్య గ్రహణార్థం, నతృతీయాలోచనా భావద్యోతనపరం, తథాహి త్రిపుత్రం బ్రాహ్మణం(సతి, ద్వావుత్రావస్యాగ్ని కల్పావిత్యుక్తే, ద్విసంఖ్యాగ్రహణం నశేషపుత్ర నిషేధపరం, కింతుపుత్ర ద్వయస్యాగ్ని సాదృశ్యపరం తద్వదత్రాపి, కముదకంరశ్మిభిః పిబతీతికపిః ఆదిత్యః, తేనాసితం వికాసితం పుండరీకం యథాస్ఫురతి తథా పరమేశ్వరస్యలోచనద్వయం, తృతీయలోచనంతు ముకుళితస్వభావం వికసితపుండరీక సదృశం నభవతి ముకుళితపుండరీక సమమిత్యభిప్రాయ" యని సిద్ధాంతీకరించెను. దీనిఁబట్టి త్రిలోచనుఁడగు శివుఁడే యీయాదిత్యమండలాంతర్వర్తియగు పురుషుఁడనిగదా శ్రీకంఠుని యభిప్రాయము! ఇఁక రామానుజుఁడన్ననో యీయాదిత్య మండలాంతర్వర్తియగు పురుషునిఁగూర్చి యీయధికరణముననే—

"దివ్యాద్భుత నిత్యనిరవద్యనిరతిశయౌజ్జ్వల్యసౌందర్యసౌగంధ్య సౌకుమార్యలావణ్యయౌవనాద్యనన్తగుణగణనిధి దివ్యరూపమపి స్వాభావికమస్తి, తదేవోపాసకానుగ్రహేణ తత్తత్ప్రతిపత్త్యనురూపసంస్థానం కరోత్యపారకారుణ్య సౌశీల్యవాత్సల్యౌదార్య జలనిధిర్నిరస్తనిఖిల

హేయగంధోఽపహతపాప్మా పరమాత్మా పరబ్రహ్మ పురుషోత్తమో నారాయణః" యని చెప్పఁబడియె. కావున నీరెండు వ్యాఖ్యానముల నాశ్రయించినయెడల నీవేదాన్తమీమాంసాశాస్త్రము శివపరమా శ్రీనివాస పురుషోత్తమ నారాయణ పరమా యను విసంవాదమునకుఁ బుష్కలమగుతావు కలుగఁ బ్రధానమగు బ్రహ్మశబ్దము దుడిచివేయఁబడి తద్విచారణమునకుఁ బ్రమాణబీజములగు వేదాన్తములు విరమింపఁబడి వైష్ణవ శైవపురాణములు పాంచరాత్ర పాశుపత తంత్రములు విచారణ స్థానములుగ పరిణమించు దురవస్థ గలుగును. వేదాన్తములంతరించును. ఇదియే యీ వ్యాఖ్యలవలనఁగల్గు ఫలము కావున వేదాన్తములకు దూరముగా బుద్ధులను బ్రవర్తింపఁజేయు నీవ్యాఖ్యానాభాసములను శ్రేయస్కాములు హేయములుగఁ దలఁచి దూరమునఁ ద్రోసివేయవలయును.

ఇఁక మధ్వరయొక్క సూత్రార్థమున విష్ణుశబ్దముమాత్రము ప్రయోగింపఁబడెను. అట్టివిష్ణువు జగత్కర్తయనిగూడ నిర్వచింపఁబడియె. కాని యావిష్ణుస్వరూపమందించుకేనియు నిర్వచింపఁబడలేదు. కావున నాతనిచే సద్దియో రొక ప్రాకృత స్వరూపము తలంపఁబడి యుండనోపు కాని యది మృగ్యము. జగత్తునకావిష్ణువుకర్తయని చెప్పఁబడుటచేత ప్రధాన కారణము వేఱొండు ప్రదర్శింపఁబడవలయును. అయ్యదియును మృగ్యము. [illegible] మధ్వసూత్రార్థమున సర్వవిషయములును సిద్ధాంతములు గాక మద్దిదారొకతీరున వాచారంభణ మాత్రములగుటచేసి వికారమాత్రములగుచు సర్వవిషయములననృతములే యని చెప్పవచ్చును.

ఇఁక నీచ్ఛల వ్యాఖ్యానాభాసమగు శ్రీకంఠభాష్యమునకు వేదప్రామాణ్యవిదుండగు నప్పయ్యదీక్షితులేల వ్రాయవలయు ననుసంశయ మొకింత గల్గును. అద్దానివిషయమొకింతఁ జర్చించి యిదివిరమింపఁబడుచున్నది. అందుఁదొలికారణము.

అప్పయ్యదీక్షితులు [illegible] దేశవాసియగుట, రెండవది [illegible] తద్దేశాచారణము మూఁడవది సర్వాపేక్ష సస్మృతిన్యాయప్రవృత్తి.

నాలుగవది అక్కాలమునందలి వైష్ణవులచే నాచరింపఁబడిన దుండగములవలని తాపము, ఐదవది ఈ గ్రంథమునఁ బ్రకటింపఁబడిన వేదప్రామాణ్యమునకై యితర శైవతంత్రనిరసనమును. ఇట్టియైదు కారణములచే నప్పయ్యదీక్షితులు శైవాభిమానులకించుకేనియు నలవికాని వ్యాఖ్యానారణ్యము నొకదానిని జోళరాజతృప్తికొరకు రచియించి యయ్యది యాతనికిచ్చి తనయభీష్టమగు సంపదనుబడసెను. తావన్మాత్రముచేనీ శ్రీకంఠభాష్యమునకుఁగాఁ దద్వ్యాఖ్యానమగు శివార్కమణిదీపికకుఁగాని గల్గుప్రయోజనము గౌరవము విశేషముగానరాదు.

వ్యాఖ్యానాంతరములు

ఎక్కాలమున వేదాన్తమీమాంసాశాస్త్రమునకు సుప్రసిద్ధముగఁ దెలియవచ్చెడి రామానుజమధ్వ శ్రీకంఠవ్యాఖ్యానాభాసములను గూర్చి యయ్యవి హేయములని యవ్వానియందలి దోషములు స్థాలీపులాకన్యాయముగఁ బ్రదర్శించితిమి. శ్రీవిద్యాశంకర భగవత్పాదప్రణీతమగు భాష్యరాజముయొక్క యతిశయవిశేషము సర్వలోక విదితము గావున దానిఁ గూర్చి ప్రత్యేకముగ నిర్వచింపవలసినపనిలేదని గూడఁ జెప్పబడియెను. ఇంతటితో వ్యాఖ్యానముల సంఖ్య ముగియుటలేదు, ముగియునని చెప్పుటకును వీలులేదు. ఏలయనఁ గొన్ని వ్యాఖ్యానములప్పుడప్పుడు బయల్వెడలుచున్నవి. ఇంకను బయల్వెడల నున్నవి. ఎన్ని బయల్వెడలినను బయల్వెడలనున్నను బయల్వెడలుచున్నను నయ్యవి శ్రీవిద్యాశంకర భగవత్పాద ప్రణీతమగు భాష్యరాజము నభిప్రాయమునే తెలుపుచున్నచో నయ్యవి జిజ్ఞాసువులకు నెద్దియేని యుచితప్రయోజనమును సమకూర్చునవిగా నొప్పునుగావున నయ్యవి జిజ్ఞాసువులకుపాదేయములుగా వచ్చును. ఇక రామానుజమధ్వ శ్రీకంఠవ్యాఖ్యానాభాసములవిశేషములననుసరించు గ్రంథములేయైనచో నయ్యవి యవ్వానివలెనే జిజ్ఞాసువులకు హేయములని తెలిసికొనవలయును. వేయేల! శ్రీవిద్యాశంకరభగవత్పాద ప్రణీతభాష్యరాజార్థముకంటె భిన్నమగునర్థమును బ్రతిపాదించు సకల

గ్రంథమును శ్రేయస్కాములకు హేయము చేయుచున్నవి. ఏలయన సయ్యవన్నియు వేదాస్త్రములకును వేదాంతార్థనిర్ణాయక వేదాన్తమీమాంసాశాస్త్రమునకును సర్వవిధముల దూరములగునని చెప్పుటకు సందియములేదు. దీనిని దెలిసికొని జిజ్ఞాసువులు ప్రయోజనము నొందుదురుగాక.

ఇతి నారాయణ స్మృతిః

[illegible]